తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

29-3-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 56 పేజీలు: 16 వెల: 6.50


అమెరికా అధ్యక్షుల్లో టాప్ బిలియనీర్ ట్రంప్

అరవింద్ కేజ్రీవాల్‌పై మరో కేసు నమోదు

5లో

# విలవిల్లాడిన మయన్మార్, థాయ్‌లాండ్



శుక్రవారం మయన్మార్‌లో పలు భవనాలు నేలమట్టమైన దృశ్యం



భూకంప బాధితులకు సహాయకార్యక్రమాలు చేస్తున్న దృశ్యం

## • పలుమార్లు భూకంపాలతో రెండు దేశాల్లో తీవ్ర నష్టం • రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రత • పలు భవనాలు, వంతెనలు, ఆలయాలు నేలమట్టం • 150 మంది పైగా మృతి, 700 మందికి పైగా గాయాలు

**బ్యాంకాక్, మార్చి 28:** లిప్తపాటు కాలంలోనే రెండుదేశాల్లో తీవ్రస్థాయిలో నెలకొన్న భూకంపాలు అనేక భవనాలను నేలమట్టంచేసాయి. శిథిలాల కింద చిక్కుకున్న ప్రజల ఆర్తనాదాలతో ఆ నగరాలు నిండిపోయాయి. వెయ్యిపడకల ఆసుపత్రికూడా నిమిషాల్లో కుప్పకూలి పోయింది. ఎంతమంది విగత జీవులయ్యారో కూడా వివరాలుఅందనిపరిస్థితి. మైన్మార్, బ్యాంకాక్‌లలో జరిగిన భూకంపాలు తీవ్రత రిక్ట ర్‌స్కేలుపై 7.7గా నమోదయింది. మైన్మార్‌లో వరుసగా రెండుసార్లు కంపించిన భూమి తీవ్రత ఎక్కువగా ఉంది. వరుసగా మొదటిసారి 6.4, రెండోసారి 7.7స్థాయితీవ్రతతో ఉన్నట్లు జియలాజికల్ సర్వే అధికారులు ప్రకటించారు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లోసంభవించిన భూకంపం తీవ్రత7.3గా నమోదయింది. భారత్ సహా ఆగ్నేయాసియా దేశాల్లోకూడా ఈ ప్రభావం కనిపించింది. భూకంపంధాటికి మైన్మార్‌లో సుమారు 150మందికిపైగా చనిపోయినట్లు సమాచారం. మైన్మార్‌లో వెయిపడకల ఆసుపత్రి క్షణాల్లో నేలకూలడంతో దట్టమైన మట్టిపొగ ఆవహించింది. దీన్నిచూసి భయకంపితులైన ప్రజలు ఆప్రాంతం నుంచి పరుగులుతీసారు. బ్యాంకాక్‌లోని అత్యంత రద్దీగా ఉన్న చౌటుచక్ >>2

# ఎఐ, డీప్ టెక్నాలజీకి కేంద్రంగా ఎపి

## ఐఐటి మద్రాస్ భాగస్వామ్యంతో ఎపిలో క్వాంటమ్ వ్యాలీ
## అమెరికా సంపన్న ప్రాంతాల్లో తెలుగు, తమిళులే అధికం
## చెన్నైలోని ఐఐటిలో జరిగిన స్కాలర్ట్ సమ్మిట్‌లో సిఎం చంద్రబాబు



చెన్నై ఐఐటి సదస్సులో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు



ఐఐటి సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

**విజయవాడ,మార్చి28.ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ రాజధాని అమరావతిలో ఐఐటీ మద్రాస్ సహకారంతో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని, 1995లో హైదరాబాద్ హైటెక్ సిటీని స్థాపించిన విధంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్ర బిందువుగా మార్చుతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భారతదేశంలో 65 శాతం మంది ఏఐ వినియోగిస్తున్నారని, ఇది ప్రపంచ సగటు 30 శాతం కన్నా అధికమన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త సాంకేతికతలో విద్యార్థులు ముందుండా >>2

# భారతీయ శక్తిమంతుల జాబితాలో ప్రధాని మోడీ-1, సిఎం చంద్రబాబు-14



ప్రధాని మోడీ (1) సిఎం చంద్రబాబు (14) అమిత్‌షా (2) రాహుల్‌గాంధీ (9) పవన్ కల్యాణ్ (72)

## ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్-2025 సర్వే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి28:** గత ఏడాది ఈ జాబితాలో చోటు దక్కించుకోని ఏపి సిఎం నారా చంద్రబాబునాయుడు ఈసారి 14వ స్థానంలో నిలిచారు. తన పరిపాలనా నైపుణ్యం ప్రభావంతమైన రాజకీయంతో తెలంగాణ ముఖ్య >>2

# రేపు పి-4 విధానం మొదలు

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సచివాలయం వెనుక ఈనెల 30వ తేది ఆదివారం మధ్యాహ్నం పి4 విధానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంచనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. పి4(ప్రభుత్వ,ప్రైవే >>2

# 2029నాటికి 20 లక్షల ఉద్యోగాలు: మంత్రి లోకేష్



ఉద్యోగాల కల్పనపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో లోకేష్

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 2029నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. 20లక్షల ఉద్యోగాల కల్పనపై ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం రెండో సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇప్పటి వరకు వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనతో పాటు ఎంవోయూల స్థితిగతులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు మంత్రులకు వివరించారు. మైనింగ్ రంగంలోనూ విస్తృతఅవకాశాలు ఉన్నాయని, ఈరంగంపైనా దృష్టిసారించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. **8లక్షల73వేల 220 కోట్ల పెట్టుబడులు:** ఇప్పటి వరకు >>2




29-3pg2exHMNWJQE.qxd:29-3pg2exHMNWJQE.qxd 1/1/02 8:55 AM Page 1







శుక్రవారం మయన్మార్, థాయిలాండ్‌లో సంభవించిన భూకంపాలకు ధ్వంసమైన పలు భవనాలు



క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్న దృశ్యం

# మయన్మార్, థాయిలాండ్

మార్కెట్‌లో ఈ భవనం కూలిందని, తమ బృందాలు తక్షణమే అక్కడకు చేరుకుని రక్షణ చర్యలు ప్రారంభించినట్లు ఉన్నతాధికారి చెప్పారు. రిక్టర్ స్కేలుపై 6.4తీవ్రతతో రావడంతో ప్రజలను నివాసాలనుంచి ఖాళీచేయించారు. థాయిలాండ్ భూకంపంలో నలుగురు మృతిచెందారని, 700 మందికిపైగా గాయపడినట్లు ప్రభుత్వం ప్రకటించింది. చైనాలోకూడా ఈ భూప్రకంపనలు సంభవించాయి. మైన్మార్‌లో భూకంపం 10 కిలోమీటర్ల లోతున సంభవించిందని అమెరికా జియలాజికల్‌సర్వే, జర్మనీ జిఎఫ్‌జడ్ కేంద్రాలు వెల్లడించాయి. దేశంలోని రెండో అతిపెద్ద నగరం మందాలై ఈభూకంప ప్రాంతానికి సమీపంలో ఉంది. మాజీ రాయల్‌పేలస్ భవనాలు ధ్వంసం అయ్యాయి.భూకంపాలు తరచూ వస్తుండటంతో ఎక్కువశాతం భవనాలు తక్కువ అంతస్తుల్లోనే నిర్మించుకుంటుంటారు. 90 ఏళ్ల నాటి వంతెన కూడా కూలిపోయింది. మైన్మార్ అతిపెద్దనగరం యాంగాన్‌లో కూడా అధికశాతం భవనాలు బీటలు వారాయి. కొన్ని దెబ్బతిని కూలిపోయాయి. మైన్మార్ రాజధాని నాయ్‌పైతాలో కూడా మతపరమైన భవనాలకు భూకంపప్రభావం ఒత్తిడి ఆకాశహర్మ్యాలు అధికంగా ఉన్న బ్యాంకాక్‌లో నివాసితులు ఎత్తయిన ప్రాంతంలో ఉండటానికి ఇష్టపడుతుంటారు. థాయిలాండ్ ప్రధానమంత్రి పేతోంగ్‌తార్న్ షినవత్రా అత్యవసర సమావేశం నిర్వహించి భూకంప ప్రభావంపై తక్షణ చర్యలుచేపట్టాలని ఆదేశాలు జారీచేసారు. రెండుదేశాల్లోనూ ఈభూకంప ప్రకంపనల ధాటికి పలు భవంతులు నేలమట్టం అయ్యాయి. ఒక భారీ భవంతిపై అంతస్తులో ఉన్న స్విమ్మింగ్‌పూల్‌లోని నీరు కిందకుపడిపోయిన దృశ్యాలు వైరల్ అయ్యాయి నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కూలిపోయింది. మొత్తం 43 మంది కార్మికులు ఈభవనం శిథిలాలకింద చిక్కుకున్నట్లు అంచనా. బ్యాంకాక్ భూకంప ప్రభావంతో థాయిలాండ్ ప్రధాని బ్యాంకాక్‌లో అత్యవసరపరిస్థితిని ప్రకటించారు. నగరంలో మెట్రోరైలు సేవలు నిలిపివేసారు. అనేకభవనాలకు పగుళ్లు ఏర్పడటంతో ఉద్యోగులు, ప్రజలు వాటిలోకి వెళ్లేందుకు భయపడుతున్నారు. ఇప్పటికీ ప్రజలు వీధుల్లోనే ఉన్నారు. బ్యాంకాక్‌లో కూలిపోయిన భారీభవనం కింద సుమారు 320 మందివరకూ పనివారున్నట్లు అంచనా. ఇక మైన్మార్‌లో అయితే రాజధాని నాయ్‌పైథాలో ప్రధాన రహదారులు ప్రకంపనలకు చీలిపోయాయి. మాండలేప్రాంతంలో ప్రాణనష్టం అధికంగా ఉంటుందనిఅధికారులు చెపుతున్నారు. రెండేళ్లక్రితం మైన్మార్‌లో వచ్చిన భూకంపం కారణంగా 53 వేలమందిప్రాణాలు కోల్పోయారు. ఈసారి కూడా అదే తీవ్రతతో రావడంతో ప్రాణనష్టం భారీగా ఉంటుందని అంచనా. రాజధానిలో కూలిన వెయ్యిపడకల ఆసుపత్రితోపాటు మాండలే నగరంలోని ఐకానిక్ వందేళ్లబ్రిడ్జి, ఎత్తయిన ఆలయాలు, గోపురాలు భూకంప తీవ్రతకు కుప్పకూలాయి. బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఎత్తయిన వంతెన కూలి 100మందికిపైగా గల్లంతయ్యారని థాయిలాండ్ రక్షణ మంత్రి వెల్లడించారు. ఇక మైన్మార్‌లోని మాండలే నగరంలో అనేకభవనాలు కూలిపోయాయి. 13 మందిమృతిచెందితే 300 మందికిపైగా గాయపడినట్లు అధికారులు చెప్పారు.

ప్రపంచంలో భూకంపాలు అత్యధికంగా సంభవించే దేశాల్లో మైన్మార్‌కూడా ఉంది. ఇండియన్ టెక్టానిక్ ప్లేట్, బర్మా మైక్రోప్లేట్‌మధ్య సుమారు 1200 కిలోమీటర్లప్రదేశం ఉంది. ఇక్కడ అనేకపర్యాయాలు భూకంపాలు సంభవించాయి. గత వందేళ్లలో మైన్మార్‌లో ఆరు తీవ్రకంటే ఎక్కువగా 14 భూకంపాలు వచ్చినట్లు బ్రిటిష్ జియలాజికల్ సర్వే కేంద్రం శాస్త్రవేత్త బ్రియాన్ బాప్టె వెల్లడించారు. శుక్రవారం ఒక్కరోజే ఆరుభూకంపాలు నమోదయిందని నేషనల్‌సెంటర్‌ఫర్ సిస్మాలజీ ప్రటించింది. 7.7 తీవ్రత ఎక్కువ ఉందని, అతి తక్కువగా 4.3 తీవ్రతతో నమోదయినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. రెండేళ్లక్రితం తుర్కియే, సిరియాల్లో సంభవించిన భూకంపం ఇదే తీవ్రత అంటే 7.8 తీవ్రతతోనే నమోదయింది. అయితే వాటిలో 53వేలమందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

**స్పందించిన భారత్, తోడుగా ఉంటాం: ప్రధానిమోడీ**

మైన్మార్, థాయిలాండ్ దేశాలను వరుసభూకంపాలు వణికించిన భూప్రళయంపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో రెండు దేశాలకు భారత్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. భూకంప ప్రభావంపై ఎంతో ఆందోళనగా ఉందని, అక్కడి ప్రజలంతా సురక్షితంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు మోడీ తెలిపారు. వారికి అవసరమైన సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని, సహాయక చర్యలపై ఆదేశ ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరపాలని కేంద్ర విదేశాంగశాఖను కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను కూడా ప్రారంభించినట్లు విదేశాంగ శాఖ ప్రకటించింది.

## 2029నాటికి 20 లక్షల ఉద్యోగాలు మంత్రి లోకేష్

>> కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా 8 లక్షల 73 వేల 220 కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని, తద్వారా 5లక్షల 27 వేల 824 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించారు.ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ పోర్టల్‌ను సమర్థంగా తీర్చిదిద్దాలని అధికారులను లోకేశ్ ఆదేశించారు. భూ కేటాయింపులు, అనుమతులకు సంబంధించిన అన్ని వివరాలు ట్రాకర్‌లో ఉంచాలన్నారు. దేశంలో ఉన్న అన్ని పెద్ద కంపెనీలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించాలన్నారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన కంపెనీలు మరింత విస్తరించేలా వారిలో నమ్మకం కల్పించాలని ఈ సందర్భంగా లోకేశ్ తెలియజేశారు.ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపిస్తున్నారని, వారికి అవసరమైన భూకేటాయింపులతో పాటు అనుమతులు, రాయితీలు త్వరితగతిన మంజూరు చేయాలని సూచించారు. ఎంఎస్‌ఎంఈలను పెద్దఎత్తున ప్రోత్సహించాలని ఐటీఐ, పాలిటెక్నిక్‌ల ద్వారా పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను అందించాలని దిశానిర్దేశం చేశారు. పర్యాటక రంగంలో పెట్టుబడుల ఆకర్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని లోకేశ్ అధికారులను ఆదేశించారు. మైనింగ్ రంగంపైనా విస్తృత అవకాశాలు ఉన్నాయని ఈ రంగంపైనా దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ, ఎంఎస్‌ఎమ్ఈ, సెర్ప్‌శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఉన్నతాధికారులు అజైయ్‌జైన్, ఎన్.యువరాజ్, కాటమనేని భాస్కర్, ప్రవీణ్ కుమార్, సాయికాంత్ వర్మ, ఎమ్.అభిషిక్త్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ శక్తిమంతుల జాబితాలో ప్రధాని మోడీ-1, సిఎం చంద్రబాబు-14

>> మంత్రి రేవంత్ రెడ్డి అత్యంత శక్తిమంతమైన నాయకునిగా నిలిచారు. ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2025 సంవత్సరానికి సంబంధించి దేశంలోని వివిధ రంగాల్లో అత్యధిక శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28వ స్థానం దక్కించుకున్నారు. 2024 సంవత్సరపు జాబితాలో 39 స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే ఏకంగా 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోవడం విశేషం.

దేశంలో రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఈ జాబితాలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనలో తీసుకువచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలు, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పోషిస్తున్న ప్రముఖమైన పాత్రతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. ఇప్పుడు జాతీయ విధానాల రూపకల్పనలో మరింత ప్రభావం చూపుతున్నారనడానికి ఇదే నిదర్శమని వారు పేర్కొన్నారు.

**మరోసారి అగ్రస్థానంలో నిలిచిన ప్రధాని మోడీ, ర్యాంకింగ్‌లో చంద్రబాబు,పవన్‌లకు కూడా చోటు** మోస్ట్ పవర్‌ఫుల్ ఇండియన్స్ జాబితాలో ప్రధాని నరేంద్రమోడీ మరోసారి టాప్‌లో నిలిచారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రూపొందించిన 2025 టాప్ 100 ఇండియన్ ప్రభావశీలుర జాబితాలో ప్రధాని ఫస్ట్ ప్లేస్‌లో నిలిచారు.జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత చరిత్రాత్మకంగా మూడోసారి కేంద్రంలో ప్రధానిగా పగ్గాలు చేపట్టడం ఆయన పట్ల ప్రజాధారణ తగ్గకుండా చేసిందని ఈ నివేదిక పేర్కొన్నది. రెండో స్థానంలో అమిత్‌షా,మూడో స్థానంలో కేంద్ర మంత్రి జైశంకర్,నాలుగో స్థానంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ నిలవగా లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ 9వ స్థానంలో నిలిచారు. తెలుగు రాష్ట్రాల నుంచి తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి,ఏపి సిఎం చంద్రబాబునాయుడు,ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసి,టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ మినహా మిగతా తెలుగువారి ఎవరికీ చోటు దక్కలేదు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించటానికి కూటమి అవసరమని గ్రహించిన చంద్రబాబు 2024 అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికల్లో జనసేన,బిజెపితో పొత్తు పెట్టుకుని విజయం సాధించారు. మళ్లీ జాతీయ రాజకీయాల్లో కీలక మిత్రపక్షంగా నిలిచారు. స్వర్ణాంధ్ర-2047ను అమలు చేయడం. సూపర్ 6 హామీలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఈ నిదేవిక పేర్కొన్నది.

ఏపీ డీప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ గత ఏడాది ఈ జాబితాలో చోటు లేకపోయినా ఈసారి 73వ స్థానంలో నిలిచారు. ఈ జాబితాలో తెలంగాణ,ఏపీ తాజా మాజీ సిఎంలు కెసిఆర్,జగన్‌కు చోటు దక్కలేదు. అలాగే కెటిఆర్,లోకేశ్‌కు సైతం స్థానం దక్కలేదు. బిహార్‌లో అధికారంలో లేకపోయినా ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ 86,యుపి మాజీ సిఎం అఖిలేశ్ యాదవ్‌కు 87వ స్థానాలు దక్కాయి.

ఇటీవల ఢిల్లీ సిఎంగా బాధ్యతలు చేపట్టిన రేఖా గుప్తా ఈ జాబితాలో 65వ ర్యాంక్‌లో నిలిచారు. టాలీవుడ్ యాక్టర్ అల్లు అర్జున్ జాబితాలో 92వ స్థానంలో నిలిచారు. టాలీవుడ్ నుంచి మిగతావారెవరికి స్థానం దక్కలేదు. క్రికెటర్లలో రోహిత్‌శర్మ 48,విరాట్ కోహ్లికి 72,బూమ్రా 83 స్థానం దక్కించుకున్నారు. అలియా బట్ 100వ స్థానంలో ఆఖరులో నిలిచారు.వీరితో పాటు 10,11వ స్థానాల్లో ముకేశ్ అంబానీ,గౌతం ఆదానీలు నిలిచారు. చెస్ విశ్వనాధ్,సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాతో పాటు తదితరులు జాబితాలో చోటు దక్కించుకున్నారు.

## రేపు పి-4 విధానం మొదలు

>> ట్,ప్రజల,భాగస్వామ్యం)తో సమాజంలోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఈకార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది.ముఖ్యంగా సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుండి పైకి తీసుకురావాలనే ఆశయంతో పి4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఇప్పటికే ఈ పీ4 విధానంపై ప్రభుత్వం ప్రజల నుంచి సూచనలు,సలహాలు స్వీకరించడం జరుగుతోంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పి4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉగాది పర్వదినం నాడు అమరావతి వేదికగా నిలవనుంది.30వ తేదీ సాయంత్రం 5గం.ల నుండి రాత్రి 7గం.ల వరకూ ఈకార్యక్రమం జరగనుంది. ఈకార్యక్రమానికి వచ్చే వారందరినీ ఆదివారం మధ్యాహ్నం 3గం.ల లోపు వేదిక వద్దకు తీసుకు వచ్చేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుండి స్వయం సహాయక సంఘాలు, విద్యార్థులు,రైతులు,ఉపాధి కూలీలను ఆహ్వానించి ప్రత్యేక బస్సులు ద్వారా తీసుకు రానున్నారు.సుమారు 13వేల మందిని ఈ కార్యక్రమానికి తరలించనుండగా సమీప జిల్లాలైన ఏలూరు,కృష్ణా,ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల నుండి సుమారు 7వేల మందిని,



పి4 విధానం ప్రారంభానికి అమరావతిలో ఏర్పాటు చేస్తున్న వేదిక

పల్నాడు,తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల నుండి కనీసం 500 మంది వంతున మిగతా జిల్లాల నుండి 300 మంది వంతున,దూర ప్రాంత జిల్లాలైన మన్యం,అల్లూరి సీతారామ రాజు, చిత్తూరు,అన్నమయ్య, కర్నూల్,అనంతపురం,శ్రీ సత్యసాయ జిల్లాల తీసుకురాన్నున్నారు. ఇందుకు అవసరమైన ఆర్టీసీ బస్సులను ఆయా జిల్లాల నుండి అందుబాటులో ఉంచారు. బస్సులు ద్వారా సురక్షితంగా కార్యక్రమానికి తీసుకువచ్చి తిరిగి గమ్య స్థానాలకు చేర్చేందుకు వీలుగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది.ప్రజలను తరలించే ప్రక్రియను రాష్ట్ర స్థాయి నుండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయిలో స్టాంప్స్ అండి రిజిస్ట్రేషన్ శాఖ ఐజి హరినారాయణను మరో ముగ్గురు ఉన్నతాధికారులను ప్రభుత్వం ప్రత్యే కంగా నియమించింది.అలాగే ప్రతి జిల్లాకు ఒక నోడలు అధికారిని,ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారిని నియమించారు. అమరావతికి సమీప జిల్లాల నుండి తరలించే వారిని అదే రోజు ఉదయం బయలు దేరే విధంగా చూసుకుని వారికి అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజన ఏర్పాట్లు, దూర ప్రాంత జిల్లాలకు చెందిన వారు ఒక రోజు ముందే బయలుదేరాల్సి ఉన్నందున రెండు రోజులకు తగిన వసతి ఏర్పాట్లు చేయనున్నారు. కాగా సభా వేదిక వద్ద ఇప్పటికే ఏర్పాట్లన్నీ శరవేగంగా జరుగుతు న్నాయి ముఖ్యంగా సభా ప్రాంగణంలో వాటర్ ప్రూఫ్ జెర్మన్ టెంట్లుఏర్పాటు,గ్రౌండ్ చదును చేసే ప్రక్రియ జరుగుతోంది.అలాగే సభా వేదిక వద్ద పనులు, విఐపిలు,ఇతర వాహనాల పార్కిం గ్ తదితర ప్రాంతాలను జెసిబిలతో చదును చేసే పనులను యుద్ధప్రాదిపతికన నిర్వహిస్తున్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2% డిఎ పెంపు



**న్యూఢిల్లీ, మార్చి 28:** కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు రెండుశాతం కరవు భత్యంపెంచుతున్నట్లు కేంద్రంప్రకటించింది. మూలవేతనానికి ఈ డిఎను 53శాతంవరకూ పెంచింది. ఇపుడు తాజా పెంపుతోమూల వేతనంలో 55శాతంకు డిఎ పెరిగినట్లయింది. 8వ పేకమిషన్ ఏర్పాటు కొత్తజీతాల వచ్చే సందర్భంలో అంతకుముందే కేంద్ర కేబినెట్ రెండుశాతం డిఎ పెంపును ఆమోదించింది. ఈ పెంపుతో డిఎ ఇపుడు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 55శాతంగా నిలుస్తుంది. ధరలపెరుగుదలకు అనుగుణంగా ద్రవ్యోల్బణం పరిగణనలోనికి తీసుకుని ఈ డిఎను కేంద్రం పెంచుతూ వస్తుంది. గత ఏడాది అక్టోబరులోనే 3శాతం పెంచింది. దీనితో గత ఏడాది 53శాతానికి డిఎపెరిగింది. ఇపుడు రెండుశాతంతో మొత్తం మూలవేతనంతోపాటు అదనంగా బేసిక్‌పేకు 55శాతం మేర డిఎ పెంచుతున్నట్లు తేలింది. ఈ ఏడాదిజనవరిలోనే కేంద్రం 8వ పేకమిషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈకమిటీకి ఛైర్మన్; కనీసం ఇద్దరుసభ్యులను నియమించాల్సి ఉంది. డిఎ, డిఆర్‌లు ద్వైవార్షికపద్ధతిలో సవరణ జరుగుతుంది. పేకమిషన్ చర్చలు సంప్రదింపులకు ముందుగానే ఈ డిఎ, డిఆర్‌ల చేర్పు ఉంటుంది. ఉద్యోగ సంఘాలు ఈ రెండు విభాగాలను బేసిక్ వేతనంతో కలపాలని 8వ పేకమిషన్ నివేదికకు ముందుగానే జరగాలని కోరుతున్నాయి. ఐదో పే కమిషన్ కింద బేసిక్‌పేతో డిఎను కలపాలన్న సిఫారసు ఉంది. డిఎ 50శాతం దాటితో వేతనంలో కలపాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వ సమీకృత డిఎతో బేసిక్‌పే 2004లో వచ్చింది. ఆ తర్వాత ఈ విధానాన్ని నిలిపివేసారు. ఆరు,ఏడు పేకమిషన్లు నివేదికలు వచ్చాక మళ్లీ అమలుకు రాలేదు. ప్రస్తుత డిఎ పెంపువల్ల 53 లక్షలమంది ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మందికిపైగా ఉన్న పింఛన్ దార్లకు మేలు జరుగుతుందని అంచనా.

## ఎఐ, డీప్ టెక్నాలజీకి కేంద్రంగా ఎపి

>> లని సూచించారు. చెన్నైలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ 2025కు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సీఎం సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించారు. యువత ఉత్సాహం భవిష్యత్తు ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. నూతన ఆవిష్కరణల సృష్టికర్తలు నేటి యువతరమే అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఐఐటీలో 30 శాతం విద్యార్థులు తెలుగువారు ఉండటం గర్వకారణమని తెలిపారు. విద్యాభ్యాసం పూర్తయ్యాక ఎంత సంపాదిస్తాం అని సగటు విద్యార్థుల ఆలోచనలకు భిన్నంగా ఐఐటీ విద్యార్థులు ఉంటారని వెల్లడించారు.

విద్యాభ్యాసం తర్వాత నూతన స్టార్టప్ లతో వ్యాపారస్థులుగా స్థిరపడాలనే ఆలోచనలు ఐఐటీ విద్యార్థులవని పేర్కొన్నారు. రాజకీయ సంస్కరణలు ఆర్థిక సంస్కరణల్లో జరిగిన విప్లవాత్మక మార్పులకు రష్యా,చైనాలే ఉదాహరణలని స్పష్టం చేశారు. రాజకీయ సంస్కరణల వైపు వెళ్లిన రష్యా చిన్న చిన్న దేశాలుగా విడిపోయిందని గుర్తు చేశారు. ఆర్థిక సంస్కరణల వైపు వెళ్లిన చైనా మాత్రం ప్రపంచంలో 2వ స్థానంలో నిలిచిందన్నారు. దేశంలో ఆర్థిక సంస్కరణల్లో భాగంగా టెలికమ్యూనికేషన్స్, ఐటీని పెద్ద ఎత్తున ప్రోత్సహించామని తెలిపారు. హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు కోసం బిల్‌గేట్స్‌ని ఒప్పించిన అనుభవాలను విద్యార్థులతో సీఎం పంచుకున్నారు.

నూతన ఆవిష్కరణల సృష్టికర్తలు నేటి యువతరమే అని స్పష్టం చేశారు. ఐఐటీ మద్రాస్‌లో 30శాతం విద్యార్థులు తెలుగువారు ఉండటం గర్వకారణమని తెలిపారు. నేటి యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. అమరావతిలో ఏర్పాటు చేసే క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ గేమ్ ఛేంజర్ కానుందని చంద్రబాబు తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతిలో ఏర్పాటు కానుందన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసే క్వాంటమ్ కంప్యూటింగ్ టవర్ దేశానికే తలమానికం కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు వివిధ దిగ్గజ కార్పోరేట్ సంస్థలు ఇందులో భాగస్వామ్యం అవుతాయన్నారు. ఇప్పటికే చేసుకున్న ఒప్పందంతో త్వరలోనే ఏపీకి గూగుల్ రానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

ఇప్పుడు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాల్లో నంబర్ వన్‌గా ఉందన్నారు. ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోందని పేర్కొన్నారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుందని గుర్తుచేశారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతమవుతున్నాయన్నారు. ఈ ఐఐటీలో సుమారు 3540 శాతం తెలుగు విద్యార్థులే ఉన్నారన్నారు. ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగని కీర్తించారు. ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు.

అభివృద్ధి సాధించాలంటే సుస్థిర పాలన అవసరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఐటీ విధానం దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. ఏఐ వినియోగాన్ని మరింత ప్రోత్సహిస్తాం. భారతదేశం డేటా సేకరణలో ముందుంది. నేను చేతి వేలుకు పెట్టుకున్న రింగ్ నా ఆరోగ్యం ఎలా ఉందో కూడా ట్రాక్ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్‌కు కేంద్రంగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రూఫ్‌ఆఫ్ కాన్సెప్ట్ అవకాశాలను కల్పిస్తాం. భారతదేశ ఆధునిక టెక్నాలజీ, సరైన నాయకత్వంతో అభివృద్ధి చెందుతుంది, అని సీఎం అన్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.కామకోటి మాట్లాడుతూ సైబరాబాద్ అభివృద్ధికి మార్గదర్శకుడు చంద్రబాబు నాయుడు అని ప్రశంసల వర్షం కురిపించారు.

**బిల్‌గేట్స్‌తో 45 నిమిషాలు మాట్లాడా:** బిల్‌గేట్స్‌ను మొదట తాను కలుస్తానని అడిగినప్పుడు రాజకీయనేతలతో తనకు సంబంధం లేదని ఆయన అన్నారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నానని, 45 నిమిషాలు మాట్లాడానని అన్నారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థను నెలకొల్పాలని కోరినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు అదే మైక్రోసాఫ్ట్ సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారని చంద్రబాబు వెల్లడించారు.

**ప్రపంచమంతా ఇండియా వైపు చూస్తోంది:** ఇప్పుడు ప్రపంచమంతా ఇండియా వైపు చూస్తోందని, ఇకపై భవిష్యత్ అంతా భారతీయులదే అని చంద్రబాబు అన్నారు. ఐఐటీ మద్రాస్ అనేక విషయాల్లో దేశంలో నెంబర్ వన్‌గా ఉందన్న చంద్రబాబు, ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోందని తెలిపారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుందని పేర్కొన్నారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతం అవుతున్నాయని, ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప అడుగు అని అభిప్రాయపడ్డారు. భారతదేశానికి జనాభా గొప్పవరం లాంటింది. మన దేశానికి ఇంకో 40 ఏళ్ల దాకా జనాభా సమస్య ఉండదు. దక్షణ భారతదేశంలో కూడా జనాభాను పెంచాల్సి ఉంది. అమెరికా దేశంలో అత్యధిక తలసరి ఆదాయం మన దేశీయులదే. అక్కడి ధనిక ప్రాంతాల్లోకి వెళ్లి చూస్తే తెలుగు, తమిళం వారే ఎక్కువ మంది ఉంటారు. భారతీయులు సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుంటారు. సిలికాన్ వ్యాలీ, నాసా, వాల్ స్ట్రీట్‌లలో భారతీయుల ఆధిపత్యాన్ని సాధిస్తున్నారు.

**క్యాంటమ్ వ్యాలీగా అమరావతి:** భారత్‌కు ఉన్న గొప్ప వరం జనాభా అని చంద్రబాబు అన్నారు. చాలా దేశాలు జనాభా తగ్గదల సమస్య ఎదుర్కొంటున్నాయని, భారత్‌కు మరో 40 ఏళ్ల వరకూ జనాభా సమస్య లేదని పేర్కొన్నారు. అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం అమెరికన్ ఇండియన్లదే అని తెలిపారు. అమెరికాలోని ఖరీదైన ప్రాంతాల్లోకి వెళ్లి తెలుగు, తమిళంలో పిలిస్తే చాలామంది పోగవుతారన్నారు. భారతీయులు ప్రపంచంలో ఏ ప్రాంతంలో అయినా సర్దుకుపోగలుగుతారని, 2047 నాటికి భారతీయులు ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతారని అభిప్రాయపడ్డారు. భారతీయులు సాంకేతికతను త్వరగా అందిపుచ్చుకుంటారని, రానున్న రోజుల్లో అమరావతిని క్యాంటమ్ వ్యాలీగా నిలబెడతామని స్పష్టం చేశారు. నైపుణ్యం కలిగిన యువశక్తి మన సొంతమన్నారు.

**నా నివేదిక సత్ఫలితాలు ఇచ్చింది**

అంతా కలిసికట్టుగా పని చేస్తే 2047నాటికి దేశాన్ని నెంబర్1 స్థానంలో నిలబెట్టగలమని ముఖ్య మంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. భారతదేశం నెంబర్1 స్థానంలో ఉంటే అందులో తెలుగువారే ఎక్కువ ఉంటారన్నారు. నేర్చుకోవడం అనేది ప్రతి ఒక్కరికీ నిరంతర ప్రక్రియ కావాలని చెప్పారు. నేటి యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. నేర్చుకోవటానికి రిటైర్మెంట్ అంటూ ఉండకూడదని స్పష్టం చేశారు. దేశంలో డిజిటల్ కరెన్సీకి మోదీ ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహించిందని, డిజిటల్ కరెన్సీ వినియోగంపై తాను కేంద్రానికి ఇచ్చిన నివేదిక సత్ఫలితాలు ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుతం 6 లక్షల మంది ఇంటి నుంచే పని చేస్తున్నారని, వర్క్ ఫ్రమ్ హోం విధానాన్ని రానున్న రోజుల్లో 3040 లక్షలకు తీసుకెళ్లవచ్చని వ్యాఖ్యానించారు.

2047లో దేశాన్ని నెంబర్1 స్థానంలో నిలబెట్టడం మీ చేతుల్లోనే ఉందని విద్యార్థులతో చెప్పారు. చంద్రబాబు పరిచయ కార్యక్రమంలో విద్యార్థుల కేరింతలు, చప్పట్లతో ప్రాంగణమంతా మార్మోగింది. చెన్నైలో ముఖ్యమంత్రి చంద్రబాబు కు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. చంద్రబాబు పేరు ప్రస్తావనకు వచ్చినప్పుడల్లా ఐఐటీ విద్యార్థులు కేరింతలు కొట్టారు. 1991లో తీసుకొచ్చిన సంస్కరణలు ఎంపిక కాదని తప్పనిసరని తెలిపారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిం దన్నారు. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని, ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆ దేశం ఎదిగిందని వివరించారు. భారత్ కూడా సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టిందని, బ్రిటిష్‌వారు మన దేశం నుంచి అంతా తీసుకెళ్లారని ఒక్క ఇంగ్లీష్‌ను మనకు వదిలేశారన్నారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యం ఉండేదని ఆర్థిక సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని కొనియాడారు.

## వారం - వర్జ్యం

**తేది : 29-03-2025, శనివారం**
**శ్రీ క్రోధి నామ సంవత్సరం,**
**ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,**
**శిశిర ఋతువు, కృష్ణపక్షం,**
అమావాస్య సా.4.28
ఉత్తరాభాద్ర రా.7.26
వర్జ్యం ఉ.6.40-8.05,
2) తె.6.00-7.25
దు.ఉ.6.13-7.50
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. బంధువు లను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**మిథునం:** రుణబాధలు ఎదురైన నిదానంగా తీరుస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ప్రయాణాలు.

**కర్కాటకం:** బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**కన్య :** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు.

**తుల :** చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఇంటా బయటా అనుకూలంగా వుంటుంది. వాహనాలు కొనుగోలు.

**వృశ్చికం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. వస్తువుల కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:** చర్చాగోష్ఠులలో పాల్గొంటారు. నూతన ఉద్యోగావకాశాలు పొందుతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. నూతన పరిచయాలు పెరుగుతాయి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అటవీశాఖ బోటుషికారుపై స్పందించని టిటిడి

## - నిబంధనలు అతిక్రమించినా కేసుల్లేవు!

**తిరుమల,మార్చి 28(ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలకొండపై పాపవినాశనంలో రెండురోజుల క్రిందట ఏకంగా అటవీశాఖ వన్యప్రాణి విభాగం బోట్లపై షికారుచేయడం ఇప్పటికే వివాదం సద్దుమణగలేదు. టిటిడి ఆధీనంలో ఉన్న పాపవినాశనమ్ జలాశయంలో ఏకంగా బోట్లను దింపి షికారుచేయడాన్ని



భక్తులు తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఇప్పటివరకు జలాశయంలో బోటింగ్ యవ్వారంపై అటు టిటిడి అధికారులుగానీ ఇటు విజిలెన్స్, వాటర్‌వర్క్సు విభాగాలు నోరుమెదపకపోవడం వెనుక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పుణ్యక్షేత్రంలో విహారయాత్రచేయడం ఎంతవరకు న్యాయమనే చర్చ తీవ్రస్థాయిలో రగడ జరుగుతోంది. ఏడుకొండలు స్వామివారివే అన్నపుడు కొండపై టిటిడి అనుమతి లేకుండా ఎవరూ కూడా ఎలాంటి చిన్నకట్టడాన్ని కూడా తీసుకుపోలేరు. అలాంటిది తాగునీటి జలాశయంలో మూడు బోట్లను దింపి విహారించడం వెనుక పెద్ద దుమారం రేపుతోంది. గతంలో తిరుమలలో ఇంజనీరింగ్ పనులు పూర్తయిన తరువాత తుప్పుపట్టిన పాతవస్తువులు (స్క్రాప్) ను తీసుకెళ్లిన కూలీలను విజిలెన్స్ పట్టుకుని కేసులు నమోదు చేయించింది. అలాంటిది పాపవినాశనం డ్యామ్‌లో చట్టవ్యతిరేక కార్యకలాపాలంటూ అటవీశాఖ అధికారులు బోట్లతో నానా హంగామా చేయడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటనేది టిటిడికి అంతుబట్టని విషయంగా మారింది. గడచిన 48గంటలుగా కనీసం బోటింగ్‌పై టిటిడి అధికారులు నోరుతెరచి ఏమి జరిగిందనేది చెప్పకపోవడం వెనుక పెద్ద కుట్రేనని భక్తులు అపోహపడుతున్నారు. తిరుమలలో ఎలాంటి తప్పులు చేయకూడదని, పవిత్రతను కాపాడుతామని వారంరోజుల క్రిందట సిఎం చంద్రబాబునాయుడు ప్రకటన చేసినా మంగళవారం ఏకంగా పాపవినాశనమ్ డ్యామ్‌లో బోట్లు రావడం దేనికి సూచన అని రాజకీయపార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. తాగునీటి జలాశయమైన పాపవినాశనమ్‌డ్యామ్‌లో విహారయాత్రగా మార్చడం వెనుక అసలు ఏం జరుగుతుందనేది తిరుమల,తిరుపతివాసుల్లోనూ భక్తుల్లోనూ అనుమానాలు వీడటం లేదు. టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ అధికారులకుగానీ సమాచారం లేకపోవడం భద్రత డొల్లతనం తేటతెల్లం చేసింది. జలాశయం లోతు పూర్తిస్థాయి 697మీటర్లు నీటిమట్టంలో బోట్లు దింపి షికారు చేయడం వెనుక ప్రభుత్వ అటవీశాఖ వన్యప్రాణి విభాగం అధికారి తప్పిదమేననేది భక్తుల్లో వినిపిస్తున్న వాదనలు. మరి ఇంత జరిగినా టిటిడి ఇప్పటికీ నోరుమెదపకపోవడం మాత్రం అనుమానాలకు తావిస్తోంది. పుణ్యక్షేత్రం పవిత్రత కాపాడటానికి టిటిడి తొలినుండి అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. ఈ డ్యామ్‌లో బోటింగ్ కు ఎవరు అనుమతినిచ్చారు? అనేది బయటకు వెల్లడవ్వాల్సిన విషయం. అంతేగాక ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడూ చోటుచేసుకోలేదు.



మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలుపుతున్న లేపాక్షి ఉద్యోగులు

# లాభాల బాటలో లేపాక్షి హ్యాండీ క్రాఫ్ట్స్ షోరూమ్‌లు

## - చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** లేపాక్షి ఉద్యోగులకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తీపి కబురు తెలిపారు. గత ప్రభుత్వం నిలిపేసిన ఇన్సెంటీవ్ లను పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో ఉద్యోగులకు ఇన్సెంటీవ్ లు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీచేశారు. లేపాక్షి షోరూమ్ ల ద్వారా హ్యాండీ క్రాఫ్ట్స్ ఉత్పత్తుల విక్రయాలు పెంచేలా ఉద్యోగులకు ఇన్సెంటీవ్ లు ఇస్తుండడం ఆనవాయితీగా వస్తోంది. కరోనా పేరుతో గత జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఇన్సెంటీవ్ లను అయిదేళ్ల నుంచి నిలిపేసింది. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడంతో, లేపాక్షి ఉద్యోగులకు ఇన్సెంటీవ్ లను పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో 97 లేపాక్షి షోరూమ్ లున్నాయి. ఆయా షోరూమ్ ల ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నెల వరకూ హ్యాండీ క్రాఫ్ట్స్ అమ్మకాల ద్వారా రూ.5.50 కోట్ల మేర లాభాలు ఆర్జించినట్లు మంత్రి సవిత శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. రూ.32.42 లక్షల మేర ఇన్సెంటీవ్ లులేపాక్షి ద్వారా హ్యాండీ క్రాఫ్ట్స్ అమ్మకాలు మరింత పెరిగేలా, ఉద్యోగులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసేలా ఇన్సెంటీవ్ లు అందజేయాలని నిర్ణయించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉద్యోగులకు రూ.32.42 లక్షల మేర ఇన్సెంటీవ్ లు అందజేస్తున్నామన్నారు. శాశ్వత ఉద్యోగులకు మూల వేతనంలో 2/3 మేర ఇన్సెంటీవ్ మంజూరు చేశామన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.05/2024-25 తేది: 25.03.2025
కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, పార్వతీపురం పరిధిలో 01 పని నిమిత్తం రూ.13.50 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు పిలువబడుచున్నవి. టెండర్లు తేది: 07.04.2025 తదుపరి ఇ-మార్కెట్ ప్లేస్ https://tender.apeprocurement.gov.in నందు లభ్యమగును. ఫోన్ నెం. 9492930740.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, పార్వతీపురం.
DIPR.NO. 15706/CL/ADVT/1/1/2022-23 తేది: 28.03.2025




మనక్ మంథన్‌లో ప్రమాణాలనిర్దేశంపై వివరిస్తున్న బిఐఎస్ సైంటిస్ట్‌డైరెక్టర్ వివేక్‌వర్ధన్ రెడ్డి

# విజయవాడ నేతృత్వంలో విజయవంతంగా మనక్ మంథన్

**విజయవాడ, మార్చి 28, ప్రభాతవార్త :** విజయవాడ బిఐఎస్ శాఖ ఆధ్వర్యంలో మనక్‌మందన్ విజయ వంతంగా నిర్వహించారు. విజయవాడ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఐఎస్ 11652-2017 టెక్స్‌టైల్స్ హై డెన్సిటి పాలిథిలిన్/ పాలీ ప్రొపైలిన్ నేసిన సంచులకోసం తాజా సవరణల గురించి బిఐఎస్ విజయవాడ బిఐఎస్ సైంటిస్ట్ సి అండ్ డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్ధన్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో తయారీదారులు, కొనుగోలు దారులు, ప్రయోగ శాల ప్రతినిథులు సహా 30 పలు చర్చలు చేసి తమ సందేహాలను బిఐఎస్ సైంటిస్ట్ వివేక్ వర్ధన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

# నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి

## పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారధి

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరిత గతిన పూర్తి చేయడానికి కృషి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార,పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు.పార్థసారధి గృహ నిర్మాణ శాఖ ఉద్యోగులకు విజ్ఞప్తి చేసేరు.గృహనిర్మాణ శాఖ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రూపొందించిన 2025 వ సంవత్సరం డైరీని శుక్రవారం విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి పార్థ సారధి ఆవిష్కరించారు. ఈ



గృహనిర్మాణ శాఖ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రూపొందించిన డైరీ ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొలుసు

సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇళ్లను వచ్చే సంవత్సరం మార్చిలోగా పూర్తి చేయాల్సి ఉన్నందున లబ్ధిదారులలో అవగాహన కల్పించి నిర్మాణల పూర్తికి కృషి చేయాలని సూచించారు.కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ఉద్యోగులు కూడా ప్రభుత్వ ప్రాధాన్యతలను సకాలంలో అమలు చేయడానికి కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేసేరు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజబాబు,ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ఓ.భాస్కరరావు,ప్రధాన కార్యదర్శి దాశరధిశర్మ,గృహ నిర్మాణ సంస్థ చీఫ్ ఇంజనీర్ పద్మనాభం,సూపరేండెంట్ ఇంజనీర్లు జయరామాచారి, కృష్ణయ్య,జేఏసీ నాయుకులు మల్లిఖార్జున రావు,వివిధ జిల్లాలకు చెందిన యూనియన్ నాయుకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# సీమ మీదుగా ముంబై-చెన్నై మధ్య వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మార్చి 28,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా ముంబై-చెన్నై-ముంబై మధ్య వేసవి ప్రత్యేక రైలు సర్వీసులు నడుపు తున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. ముంబై వీటి నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లే నెంబర్ 01015ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ 9,16,23,30వ తేదీల్లో ప్రతి బుధవారం అర్థరాత్రి 12-20గంటలకు ముంబై వీటి నుంచి బయలుదేరి అదేరోజు రాత్రి 11-30గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చెన్నై సెంట్రల్ నుంచి ముంబై వీటి వెళ్లే నెంబర్ 01016ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ 10,17,24,మే 1వ తేదీల్లో ప్రతి గురువారం తెల్లవారుజామున 4గంటలకు చెన్నై సెంట్రల్ నుంచి బయలుదేరి శుక్రవారం తెల్లవారు జామున 4-15గంటలకు ముంబై వీటీ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యలో దాదర్, థానే,కళ్యాణ్, లోనవాలా,పూణే,దౌన్డు,ఖుర్దువాడి,షోలాపూర్, కలబురిగి(గుల్బర్గా), వాడి,క్రిష్ణా, రాయచూరు,మంత్రాలయం,ఆదోని,గుంతకల్లు,గుత్తి, తాడిపత్రి,ఎర్రగుంట్ల, కడప,రాజంపేట,రేణిగుంట,అర్కోణం, ఎరంబూర్ స్టేషన్లలో నిలుస్తాయి.



# రెడ్ హ్యాండెడ్‌గా ఎసిబికి చిక్కిన రిజిస్ట్రార్..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 28 ప్రభాతవార్త:** రూ.లక్ష లంచం తీసుకుంటూ కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావు, అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి ఏసీబీ అధికారులకు చిక్కారు. రిజిస్ట్రేషన్ చేసేందుకు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. స్పష్టమైన సమాచారంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు నిర్వహించి.. నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తునికి చెందిన ఆర్. రమేశ్‌బాబు తన భార్య పేరిట ఉన్న సమత గ్యాస్ ఏజెన్సీని కొన్ని కారణాల వల్ల తన పేరు మీదకు మార్చాలని జిల్లా రిజిస్ట్రార్‌ను ఆశ్రయించారు. అందుకు ఆయన రూ.లక్ష డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆనందరావు నుంచి రూ. లక్ష, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి నుంచి రూ.25వేలు, అనధికారికంగా ఉన్న మరో రూ.80వేల నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మధ్యవర్తిగా వ్యవహరించిన డాక్యుమెంట్ రైటర్ వెలుగుల జగదీశ్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు.

# సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులకు సులభంగా దర్శన టిక్కెట్లు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** 65ఏళ్ళు నిండిన...ఆపైబడిన వయస్సున్న వయోవృద్ధులు(సీనియర్ సిటిజన్స్),దివ్యాంగులు,పలు రకాల వ్యాధిగ్రస్తులు ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని సులభంగా,సాఫీగా...ఎక్కడా ఎలాంటి తోపులాట లేకుండా దర్శించుకునే అవకాశం ఉంది. ఈ దర్శన టిక్కెట్లను టిటిడి గత మూడేళ్ళనుండి పలు కారణాలతో ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఉచితంగా జారీచేస్తున్న ఈ దర్శన టిక్కెట్లను టిటిడి రానున్న రోజుల్లో గత పాతవిధానంలోనే ఆఫ్‌లైన్‌లో తిరుమలలో జారీ చేయాలని నిర్ణయించింది. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకుంటోంది. ఈ విషయంగా గత సోమవారం పాలకమండలి సమావేశంలో ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు కూడా సానుకూలంగా ఉన్నామని స్వయంగా వెల్లడించారు. ఆన్‌లైన్‌లో జారీచేస్తున్న ప్రత్యేక దర్శనాల ఉచిత టిక్కెట్లు అందుకున్న వృద్ధులు, దివ్యాంగులు ఆయా రోజుల్లో చాలామంది రాలేకపోతున్నారనేది టిటిడి వర్గాల సమాచారం. అంతేగాక ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుండటంతో గ్రామీణ ప్రాంతాలకు చెందిన వృద్ధులు టిక్కెట్లు అందుకోలేకపోతున్న పరిస్థితి ఉంది. దీంతో టిటిడికి అందుతున్న వినతుల మేరకు వయోవృద్ధులు, దివ్యాంగులు, పలురకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు జారీచేయాలని టిటిడి కూడా నిర్ణయించింది. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో టిక్కెట్లు అందుకున్న ఈ ప్రత్యేక దర్శనాల భక్తులను రోజుకు వెయ్యిమందివరకు ఆలయానికి దక్షిణమాఢవీధిలో ప్రత్యేక షెడ్డుల్లో నిరీక్షింపజేసి ,అక్కడ ఉదయం నుండి సాయంత్రం వరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. సాయంత్రం 3గంటలకు ఈ ప్రత్యేక లైన్‌ను విడిచే సమయంలో ఆలయంలోపల అన్ని దర్శనాల క్యూలైన్లను దాదాపు అర్ధగంటపైగా పూర్తిగా నిలిపివేసి ఈ ప్రత్యేక క్యూలైన్‌ను అనుమతిస్తారు. దక్షిణమాఢవీధిలోని క్యూలైన్ నుండి ఆలయంలోనికి సులభంగా చేరుకుని



ఇష్టదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రశాంతంగా తనివితీరా దర్శనం చేసుకుని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జీవితంలో ఈ వయస్సులో కలియుగవైకుంఠవాసుడిని దర్శనం చేసుకుని తమ జీవితం ధన్యం చేసుకొంటున్నామనే విశ్వాసం వెలిబుస్తున్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులు నడవలేని పరిస్థితుల్లో ఉన్న వారికి తిరుమలలోనే ఆఫ్‌లైన్‌లో దర్శన టిక్కెట్లు జారీచేయడం వల్ల తెలుగురాష్ట్రాల్లోనుండేగాక ఇతర రాష్ట్రాల నుండి 65ఏళ్ళు పైబడిన వాళ్ళు కొండకు వచ్చి సులభంగా టిక్కెట్లు అందుకునే వీలుకలుగుతుంది.

# రాష్ట్రంలో 47 ఎఎంసిలకు ఛైర్మన్లు నియామకం

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల ప్రకటన మొదలైంది, 47 మార్కెట్ కమిటీలకు సంబంధించి తెలుగు దేశం పార్టీ శుక్రవారం ఛైర్మన్లను ప్రకటించింది. 47 మార్కెట్ కమిటీలకు గానూ.. సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేయనుంది. ఇక, అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ సైతం చేయనుంది. ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మెన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. టీడీపీ త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మెన్లను ప్రకటించనుంది.టీడీపీ గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. మహానాడు కంతా అన్ని పదవులు భర్తీ చేయాలని తెలుగు దేశం పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఈ క్రమంలో టీడీపీ నుంచి పెద్ద సంఖ్యలో ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏకంగా 60 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తొలి జాబితాలో 20 కార్పొరేషన్ల ఛైర్మన్లతోపాటు మొత్తం 99 మందికి అవకాశం కల్పించారు. రెండో జాబితాలో మొత్తం 59 మందికి అవకాశం కల్పించారు.ఎఎంసీలకు ఎన్నికయిన ఛైర్మన్లు వివరాలు ఇలా ఉన్నాయి,బొబ్బిలి నరుసుపల్లి వెంకటయ్యానాయుడు,కురుపాం శ్రీమతి కంద్రక కళావతి,నర్శిపట్టణం రుట్టుల శేషుకుమార్, పలాస మళ్ళా శ్రీనివాసరావు, రంపచోడవరం లోతా లక్ష్మణరావు,సలార్ ముఖీ సూర్యనారాయణ, కొత్తవలస చొక్కుల మల్లు నాయుడు, విశాఖపట్టణం యలమంచిలి అపర్ణ, పాలకొండ బిడ్డిక సంధ్యారాణి, యలమంచిలి తట్టా లోవకుమారి, దెందులూరు గారపాటి రామసీత, ఏలూరు మామిళ్ళపల్లి పార్ధసారధి, జగ్గంపేట అడపా భారత్‌బాబు, మండపేట చింతపల్లి రామకృష్ణ, తణుకు కొండేటి శివ,పిఠాపురం వాకపల్లి దేవి, కరప ముద్రగడ రమేష్,నగరం పెనుమాళ్ళ లక్ష్మి, తాడేపల్లిగూడెం చాపల మంగాబాయి,ఉంగుటూరు కారేటి జ్యోతి, అద్దంకి వరగాని పద్మావతి,బాపట్ల కావూరి శ్రీనివాసరెడ్డి,గుడ్లవల్లేరు పొట్లూరి రవికుమార్, మంగళగిరి జవ్వాది కిరణ్‌చంద్, నరసరావుపేట పునాటి శ్రీనివాసరావు, పెనమలూరు అన్నే ధన రామకోటేశ్వరరావు, సత్తెనపల్లి కోటమనేని భవాని,ఘంటశాలల్లో తోట కనకదుర్గ, మువ్వ దోనేపూడి శివ రామయ్య, మార్కాపురం మల్లేపాటి వెంకటరెడ్డి, నగరి డి,రాజమ్మకలికిరి మాలతి,గిద్దలూరు బైలాదగ్గు బాలయ్య, పిలేరు పి.రామమూర్తి, వాల్మీకిపురం కె,చంద్రమౌళి, సర్వేపల్లి గాలి రామకృష్ణరెడ్డి, జీడీ నెల్లూరు ఎస్ఆర్‌పుకంలో జి,జయంతి, గుంతకల్లు సుగాలి లక్ష్మీదేవి, హిందుపురంలో యు,అశ్వర్ధ నారాయణరెడ్డి, కల్యాణ్‌దుర్గకు బి.లక్ష్మాదేవి, మడకశిరకు బిఎస్ గురుమూర్తి,మైదకూరుకు అందె పాపయ్యగారి వెంకటరవీంద్ర, నంద్యాల గుంటుపల్లి హరి బాబు, పాణ్యంకు అంగజాల గీత,పట్టికొండ ఎస్,నబిసాహబ్. యమ్మిగను ూరుకు కురువ మల్లయ్య, ధర్మవరం జగ్గా నాగరత్నం నియమితులయ్యారు.

# మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లింపులకు ప్రత్యేక ఏర్పాట్లు

## 30,31 తేదీల్లో పన్నుల చెల్లింపు కౌంటర్లు పనిచేసేలా ఏర్పాట్లు

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆస్తిపనుల బకాయిలు చెల్లింపుకు సంబంధించి ప్రభుత్వం పలు సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ఆస్తి పన్ను బకాయిలు చెల్లించేందుకు వీలుగా నిర్ణయం తీసుకున్న మున్సిపల్ శాఖ ఆస్తి పన్ను బకాయిల వడ్డీపై 50 శాతం రాయితీ ప్రకటించిన ప్రభుత్వంమార్చి 31 వరకే గడువు ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లుఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ పనిచేయనున్న కౌంటర్లుపండుగలు కావడంతో తగిన సిబ్బంది ఉండేలా చూడాలని కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసిన మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్‌ఆన్ లైన్ లోనూ పన్నులు చెల్లించే అవకాశం,అయితే ఏ మున్సిపాలిటి పరిధిలో సర్వర్లు పనిచేయక పోవడంతో గత నాలుగు రోజు పెద్ద సంఖ్యలో పన్ను చెల్లింపు దారులు తిరిగి వెళ్తున్న పరిస్థితి. దాంతో ప్రభుత్వ చోరవ తీసుకుని పన్ను చెల్లింపు గడువు నిబంధనలు సవరించారు.


BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-04-25) అమలాపురం - మెయిన్ రోడ్; PGC2SGL10613992, 0616848, 0708930, 0743340, 0802374, 0854443, 0853707, 0851589, 0873429, 0907051. అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL10608714, 0718942, 0856584, 0902894. అనంతపుర్ - సుభాష్ రోడ్; PGA7SGL10589519, 0585628, 0692715, 0719633, 0730075, 0784397, 0829890, 0885913, 0909977, 0910305, 0920634, 0920353. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL10773791. చీరాల - సంత బజార్; PEJ9SGL10610165, 0610508, 0644529, 0702186, 0717491, 0717911, 0719397, 0749068, 0814922, 0827803, 0847937, 0869645, 0900509. ఏలూరు - వసంత మహల్ స్ట్రీట్; PEG8SGL10616370, 0743097, 0743241, 0769350, 0783980, 0850165. గుడివాడ - బిజిఎల్; P563SGL6282590, 0792907, 0870089. గూడూర్; P5N7GOL5498224, 0115490, 0749305, 0801855. (14-04-25): గుంటూర్ - అరుండేల్‌పేట్; PEK1SGL8930548. గుంటూర్ - కొత్తపేట; P73FSGL10628286, 0926394. హిందూపురం - ధన లక్ష్మి రోడ్; PEG4SGL10567353, 0674861, 0759480. జంగారెడ్డిగూడెం - ఏలూరు మెయిన్ రోడ్; PGH1SGL10641127, 0647129, 0642884. కదిరి - ఎన్‌టీఆర్ సర్కిల్; PIW8SGL10625304, 0661043, 0733435, 0730373, 0836454. కాకినాడ - జగన్నాయకపూర్; PBW1SGL10645236, 0664391, 0743273, 0753085, 0765448, 0765067, 0783127, 0923142. కాశీబుగ్గ - కేటీ రోడ్; PEG5SGL9810499, 0708038, 0853871. (15-04-25) మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; PEG6SGL10594877, 0595489, 0623759, 0669268, 0687195, 0713812, 0782898, 0892585, 0910000, 0917923. మర్కాపుర్; PW03SGL10853131. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PEO1SGL10609301, 0749238, 0917562. నరసరావుపేట్ - అరుండేల్‌పేట్; PEO2SGL10584387, 0587951, 0741963, 0767125, 0780202, 0812006, 0856818, 0872141. నెల్లూర్ - కనకమహల్ సెంటర్; P19ISGL10821087. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL10584624, 0629527, 0629725, 0644566, 0644767, 0643975, 0733500, 0785607, 0837073, 0871602, 0905865. నెల్లూర్ - వేదయపాలెం; PXB5SGL10574282, 0622789, 0649390, 0648270, 0673013, 0742833, 0811865, 0902102. ఒంగోలే అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; PEJ8SGL10584663, 0886752. (16-04-25) పిలేరు - కడప రోడ్; PEG3SGL10614022, 0818781. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL10610162, 0608693, 0621908, 0648759, 0640525, 0668181, 0714895, 0810642, 0809605, 0867256, 0898114. రాజమండ్రి - దేవి చౌక్; PBW3SGL10830261, 0847911, 0907530. రాయచోటి - బంగ్లా రోడ్; PBW4SGL10566508, 0596760, 0628661, 0623449, 0665904, 0666056, 0665701, 0679527, 0704774, 0749664, 0743777, 0760706, 0763515, 0760974, 0782661, 0852756, 0853386, 0846204, 0868483, 0890202, 0890407. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL10794463, 0889710, 0916555. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL10661650, 0661197, 0680485, 0868491, 0867673. శృంగవరపు - కోట; PBW6SGL10612982, 0611710, 0611972, 0648243, 0703138, 0703611, 0784418, 0869713, 0871721. సూళ్ళూరుపేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL10673361, 0674454, 0690507, 0767108, 0802488, 0802368, 0891514, 0911285, 0910819, 0911403. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL10566099, 0595551, 0623640, 0626959, 0642374, 0659249, 0701474, 0701739, 0706419, 0714796, 0730179, 0727594, 0821283, 0812967, 0850794, 0852565, 0906992. (17-04-25) తణుకు - వేల్పూరు రోడ్; P6I4SGL10616909, 0926340. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL10808968. తిరుపతి - బీజీఎల్; P442SGL10585836, 0627374, 0645486, 0645653, 0819813, 0857334, 0894401. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL10691670, 0706243, 0706390, 0736118. తిరుపతి - ఆర్‌సి రోడ్; PNB2SGL9059677, 9119534, 0659016, 0868292. తుని - సినిమా రోడ్; PBW9SGL10742666, 0764320. విజయవాడ - అజిత్ సింగ్ నగర్; PLB9SGL10690129, 0733651, 0749145, 0846738. విజయవాడ - భవానిపురం; PMB1SGL8867798, 0649883, 0727899, 0782490. (18-04-25) విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL10570395, 0584891, 0642675, 0767466, 0849254. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL10867213. విజయవాడ - గురునానక్ కాలనీ; PGH4SGL10611363, 0747374, 0748010. విజయవాడ - ఇబ్రహింపట్నం; PMB6SGL10601477, 0677122, 0762604, 0776789, 0818874, 0868989, 0908590. విజయవాడ - ముగల్‌రాజ్‌పురం; PGA8SGL10585281, 0693640, 0814059, 0865189. విజయవాడ - సత్యనారయణపురం; PMB4SGL10584951, 0587619. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90GOL3795046, 0603556, 0601926, 0649203, 0709513, 0729289, 0776132, 0847380, 0854171, 0852606. వైజాగ్ - బీజీఎల్; P408SGL10568224, 0597941, 0612882, 0645779, 0664330, 0675011, 0745128, 0774813. (21-04-25) వైజాగ్ - దాబాగార్డెన్స్; PI55SGL10602782, 0659035, 0658848. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL10689454, 0734614, 0870739. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL10588075, 0582680, 0602572, 0626026, 0702634, 0758730, 0890383, 0887302, 0890686, 0900456. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL7249864, 0602551, 0630804, 0743133, 0776443, 0785893, 0776784. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL10585077, 0582710, 0588105, 0665654, 0705768, 0875752. వైజాగ్ - మద్రిపాలెం; PI94SGL10688334. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL10571698, 0573303, 0695257, 0703784, 0719002, 0733917, 0743263, 0776334, 0890865, 0888557. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL10681390, 0734088, 0767502, 0906672. (22-04-25) బొబ్బిలి - పెద్ద బజార్ మైన్ రోడ్; PKI4SGL10858883, 0902641, 0908452. తగరపువలస - భీమిలి రోడ్; PIW6SGL10909336. వైజాగ్ - రామవరపాడు; PMB5SGL10780918. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL10610088, 0622340, 0810436, 0835724, 0834077, 0871067. వైజాగ్ - పెందుర్తి; PI92SGL10565168, 0570263, 0583106, 0583194, 0583290, 0600534, 0664207, 0676238, 0676410, 0674813, 0710153, 0706701, 0709656, 0717412, 0750253, 0749783, 0777898, 0783518, 0800597, 0793323, 0793146, 0821157, 0837463, 0848610, 0867506, 0873419, 0893098. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL10734529, 0829216, 0850897, 0927223, 0925523. విజయనగరం - ఫోర్ట్ ఏ జ రోడ్; PBX1SGL10565253, 0588798, 0585025, 0661026, 0691591, 0709133, 0703128, 0709372, 0746059, 0761546, 0761816, 0784688, 0800425, 0872468. విజయనగరం - ఎంజి రోడ్; PCZ4SGL10615878, 0660936, 0661946, 0676333, 0695039, 0781181, 0814541, 0810439, 0883407.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

29-3Pg6exHMNWJQE.qxd:29-3Pg6exHMNWJQE.qxd 1/1/02 9:09 AM Page 1



## పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిపై దర్యాప్తు ముమ్మరం, పుకార్లపై హెచ్చరిక

**రాజమహేంద్రవరం:28,ప్రభాతవార్త** జిల్లాలో పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ అనుమానాస్పద మృతి కేసును పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసును ఛేదించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, విచారణను ముమ్మరం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ కేంద్ర కార్యాలయంఇద్దరు సభ్యులు గల ఫోరెన్సిక్ నిపుణుల బృందం సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. కేసు దర్యాప్తు కోసం ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు హైదరాబాద్ నుండి విజయవాడ వరకు, విజయవాడ నుండి రాజమహేంద్రవరం వరకు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నాయి. అలాగే, కేసుతో సంబంధం ఉన్న వ్యక్తుల సమాచారాన్ని సేకరించి, వారిని విచారిస్తున్నాయి ఒక దర్యాప్తు బృందం హైదరాబాద్‌లో పాస్టర్ ప్రవీణ్ కుమార్ కుటుంబ సభ్యులను విచారించి, వారి వాంగ్మూలాన్ని నమోదు చేసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేసు దర్యాప్తు పురోగతిని పోలీసు ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షి స్తున్నారు. కేసు దర్యాప్తుకు సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లు, తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని పోలీసులు ప్రజలను హెచ్చరించారు. పుకార్లు వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుల, మత, రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా, మతపరమైన తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సహాయం కోసం కేసు గురించి ఎవరి వద్దైనా సమాచారం ఉంటే, కొవ్వూరు డీఎస్పీ శ్రీ దేవ కుమార్ ఫోన్ నంబర్: 9440796620)కు తెలియజేయాలని పోలీసులు కోరారు. ఈ కేసు దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉంటామని అన్నారు. ఈ కేసుకు సంబంధించి మరింత సమాచారం అందుబాటులోకి వస్తే, దానిని కూడా తెలియజేస్తాము.

## వంశీకి రిమాండ్ పొడిగింపు విజయవాడ జైలుకు తరలించిన పోలీసులు..

**విజయవాడ మార్చి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి న్యాయస్థానం ఏప్రిల్ 9 వరకు పొడిగించింది. గన్నవరం తెదేపా కార్యాలయంపై దాడి కేసులో వంశీ సీఐడీ కోర్టుకు హాజరైయ్యారు. ఈ రోజుతో రిమాండ్ ముగియనుండటంతో సీఐడీ అధికారులు వంశీని కోర్టులో హాజరుపరిచారు. విజయవాడ జిల్లా కారాగారం నుంచి విజయవాడ కోర్టుకు తరలించారు. రిమాండ్ పొడిగించటంతో వంశీని తిరిగి జైలుకు తరలించారు. ప్రస్తుతం ఆయన విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.
ఒక రోజు పోలీస్ కస్టడీకి వల్లభనేని వంశీ....
మాజీ వల్లభనేని వంశీని గన్నవరం కోర్టు ఒక రోజు పోలీస్ కస్టడీకి అనుమతించింది. ఆత్కూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ భూ వివాదానికి సంబంధించి శ్రీధర్‌రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదుతో ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో వంశీపై కేసు నమోదైంది. దీనిపై విచారించేందుకు కస్టడీకి అనుమతించాలని కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం ఒక రోజు కస్టడీకి అనుమతిచ్చింది.



ఇఫ్తార్ విందులో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి

# మైనారిటీలకు అండ: వారి ఆస్తులకు భద్రత

### ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,మార్చి 28 ప్రభాతవార్త**
మైనారిటీలకు అండ గా ఉంటూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని అలాగే మైనారిటీల ఆస్తులకు భద్రత కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం నాయకులు నారాచంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంఎల్‌ఏ శ్రీకాళహస్తిలోని మైనారిటీ ముస్లింలకు రంజాన్ పండగ సందర్భంగా ఉపవాస దీక్షలు ఆచరించే వారికి 'ఇఫ్తార్' విందును ఏర్పాటు చేసారు. పట్టణంలోని ఈదుల గుంట ఈద్‌గాహ్ నందు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పట్టణంలోని మైనారిటీ ముస్లింలు సాయంత్రం నమాజులను ఇక్కడే ఆచరించారు. అలాగే దువా చేసారు. ముస్లింలను శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి స్వాగతం పలికారు. శ్రీకాళహస్తిలో సుమారు 18వేల మంది మైనారిటీ ముస్లింలు ఉన్నారని అయితే వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు. ఓ వైపు సామాజికాభివృద్ధితో పాటు వారి వ్యక్తిగత అభివృద్ధికి కూడా పెద్ద పీట వేస్తామన్నారు. గతంలో తన తండ్రి ముస్లిం అభివృద్ధికి కృషి చేస్తూ సంతమైదానంలోనూ, ఈదులగుంట, పాపానాయుడుపేట, రేణిగుంటల్లో షాదీమహల్స్ ను ఏర్పాటు చేసారు. అలాగే ఈద్‌గాహ్‌లకు ఎకరాల స్థలం కేటాయించా మన్నారు. అయితే తరువాత అభివృద్ధికి నోచుకో లేదన్నారు. తాను మొదటగా నియోజకవర్గానికి సంబంధించిన ఈదుల గుంట ఈద్‌గాహ్‌లోని షాదీమహల్‌ను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దాము. అలాగే ఈ షాదీమహల్‌కు సొబగులు దిద్దటమే కాకుండా ఇక్కడకు వచ్చే వారి కోసం 40కొళాయిలు ఏర్పాటు చేసామన్నారు. ఇక ఏడాదిలో రెండు సార్లు రంజాన్ బక్రీద్ సందర్భంగా నమాజులు ఆచరించే వారు మట్టిలో చిరుసాపలు వేసుకొని ప్రార్థనలు చేసుకునే వారని అలా కాకుండా ఫ్లోరింగ్ వేయించామని సుధీర్‌రెడ్డి వివరించారు. తాను తన నియోజకవర్గంలో సామాజిక కార్యక్రమాలను నిర్వహింటమే కాకుండా శాసనసభలో కూడా మైనారిటీ ముస్లిం మసీదులు, ఈద్‌గాహ్‌లు, శ్మశానాల లనిర్వహణకు ప్రత్యేక నిధులు కోరామని వివరించారు. మైనారిటీ ముస్లింలలో ఇటీవల వక్ఫ్‌బిల్లు భయం పట్టుకుందని అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టమైన భరోసా ఇచ్చారని సుధీర్‌రెడ్డి వివరించారు. మసీదులు, షాదీమహల్స్, వక్ఫ్ అస్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారన్నారు. కాబట్టి అభద్రతా భావాన్ని విడమాడాలన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవటం తెలుగుదేశానికి ఆస్తి అన్నారు.

# తిరుమల సమాచారం


**తిరుమల,మార్చి 28ప్రభాత వార్తప్రతి నిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణగ్రంథాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఏప్రిల్ 6వతేదీ వెంకన్న ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 7న శ్రీరామపట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహించనున్నారు. 6వతేదీ సోమవారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరిపిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6.30గంటల నుంచి 8వరకు హనుమంతవాహనసేవ తిరుమలలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత 7వతేదీ రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారువాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది. 7వతేదీ మంగళవారం రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు.



## దిక్కులు చూస్తున్న కాంట్రాక్టర్లు.. విడుదల కాని ఉపాధి హామీ పథకం నిధులు..

**అంబాజీపేట,మార్చి 28, ప్రభాతవార్త..** అభివృద్ధిని అటకెక్కించి, పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి, గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణాలను నిరక్ష్యం చేసి ప్రజలకు ప్రత్యక్ష నరకం చూపించారని గత వైసిపి పాలకులపై ఎన్డీఏ కూటమి నాయకులు ఎప్పటికప్పుడు దుమ్మెత్తిపోసారు. చేసిన పనికి డబ్బులు ఇవ్వకుండా కాంట్రాక్టర్లకు చుక్కలు చూపించారని, తాము (ఎన్డీఏ కూటమి ప్రభుత్వం) అలా చేయమని, చేసిన పనికి (రహదారుల నిర్మాణం) వారం వారం బిల్లులు చెల్లిస్తామని నమ్మించి కాంట్రాక్టర్లను నిట్ట నిలువునా ముంచారు. గత ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం నిధులను దారి మళ్లించడంతో రహదారులు ఛిద్రం అయ్యాయని, రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రహదారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బంగారు బాటలు వేస్తామనే హామీని నిలబెట్టుకున్నా, కాంట్రాక్టర్లకు మాత్రం ఏ రేవుకి వెళ్ళినా ముళ్లపరిగే.. అన్నట్లు అయ్యింది. రహదారుల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత వైసిపి ప్రభుత్వం లాగా కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టమని వారం.. వారం.. బిల్లులు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో అప్పటికే అప్పులు పాలైపోయిన కాంట్రాక్టర్లు ఎగబడి పరిగెత్తుకుంటూ వచ్చి 90 శాతం పనులు పూర్తి చేసి మళ్ళీ గోతిలో పడ్డారు. పనులు చేయండి.. బిల్లులు తీసుకోండి.. అంటూ ఊదరగొట్టిన ఎన్డీఏ కూటమి ప్రజా ప్రతినిధులు నేడు మౌనం వహిస్తున్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో రహదారుల నిర్మాణాలు చేపడుతున్నామని, నిధులు కొరత లేదని వాగ్దానాలు చేయడంతో ముందుకొచ్చిన కాంట్రాక్టర్లు నేడు లబోదిబోమంటున్నారు. గత ఏడాది డిసెంబర్లో పి.గన్నవరం నియోజకవర్గానికి రూ.11.20 కోట్లు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరయ్యాయి. వీటిలో అంబాజీపేట మండలంలో 49 రహదారుల నిర్మాణానికి సుమారు రూ.3 కోట్లు నిధులు మంజూరయ్యాయి. 90 శాతం రహదారుల నిర్మాణ పనులు పూర్తయినా బిల్లులు చెల్లించే వచ్చేసరికి నిధుల కొరత ఏర్పడింది. గత ఏడాది డిసెంబర్లో వారం వారం అంటూ రెండు బిల్లులు మంజూరు చేశారని, మూడు నెలల గడిచినా మరో బిల్లు ఇప్పటి వరకు పడలేదని కాంట్రాక్టర్లు వాపోయారు. మా డబ్బులతో రహదారుల నిర్మాణాలు చేపట్టించి, సీసీ రోడ్లను తామే అభివృద్ధి పరిచామని ప్రజాప్రతినిధులు సమావేశాల్లో చెప్పడం విడ్డూరంగా ఉందని, మా డబ్బులు మాకు ఇప్పించి వారు గొప్పలు చెప్పుకుంటే బాగుంటుందన్నారు. కాంట్రాక్టు వ్యవస్థ పై విసుగు చెంది, ఆశ సన్నగిల్లిన తమకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఊతమిస్తోందని భావించిన తమను మరోసారి ఊబిలో దింపిం దన్నారు. ఎవరి స్థాయిలో వారు (కాంట్రాక్టర్లు) ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి ఉన్నామన్నారు.

## తెలంగాణ సిఫార్సులేఖలపై ప్రజలకు శ్రీవారి దర్శనం అభినందనీయం



**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తపతినిధి:** తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను అనుమతించి, మా రాష్ట్రప్రజలకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చక్కటి దర్శనం చేయిస్తుండటం ఆనందంగా ఉందని తెలంగాణ ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. వేసవిసెలవుల్లో తమ లేఖలతో తిరుమలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడా లని ఆయన కోరారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అధికారులు తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలపై దర్శనాలు కల్పించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు ఆనందంగా ఉండాలని, రెండు రాష్ట్రాలు అభివృద్ధిచెందాలని ఆయన ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన ప్రోటోకాల్ బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## హెచ్ఐవి, టిబి నియంత్రణలో మంచి ఫలితాలు

### - రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ సిరి

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** హెచ్ఐవీ ,టీబీ నియంత్రణలో ఏపీ మంచి ఫలితాలను సాధిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ సిరి తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఎయిడ్స్ లెప్రసీ, టీబీ అధికారులతో ఒక రోజు శిక్షణ కార్యక్రమం స్థానిక ఐలాపురం హోటల్ విజయవాడ నందు 27వ తారీఖున మార్చి నెలలో జరిగినది . శిక్షణ కార్యక్రమానికి అన్ని జిల్లాల డి ఎల్.ఏ.టి.ఓ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ సిరి అవసరమైన మార్గదర్శనం చేసారు. ముఖ్యంగా మనం చేసే ప్రతి పని కూడా సరైన పద్ధతులు కచ్చితంగా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్‌కి సకాలంలో రిపోర్ట్స్ పంపించవలసిన బాధ్యత ఉందని తెలియజేసింది. డి డి ఎల్ ఏ టి ఓ లు అందరూ కూడా నెలలో కనీసం 10 రోజులకు తగ్గకుండా ఫీల్డ్ విజిట్స్ చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది. ఐ సి టి సి లోను ఏ ఆర్ టి లోను పనిచేసే సిబ్బంది పనితీరును గుర్తించి సరైన అవగాహన కల్పించి రోగులకు మంచి సేవలు అందేలాగా చేయమని ఆదేశించడం జరిగినది. ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన ఇంక్రిమెంట్లు కూడా వారి వారి పనిని బట్టి (అప్రైజర్స్) ఉపకారవేతనం. జీతభత్యాలు ఉంటాయని తెలియజేశారు. జాతీయస్థాయిలో స్కోర్ కార్డు ప్రస్తుతం రాష్ట్రంలో ఎయిడ్స్, టీబీ నియంత్రణలో ఏడవ స్థానంలో ఉన్నాము. మన రాష్ట్రం 26వ నంబర్ నుండి ఏడవ నంబరుకు రావడం సంతోషకరమైనప్పటికీ నెక్స్ట్ టైం కి ప్రథమ స్థానానికి చేరుకునే దిశలో మన పని తీరులో ఉండాలన్నారు. జిల్లాలో ఇతర విభాగాల వారితో కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్లు, డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కమిటీ మీటింగ్లో జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో జరిపించవలసినదిగా ఆదేశించడం జరిగినది. మన రాష్ట్రంలో ఏఆర్టి మందులు మొదలుపెట్టి మధ్యలోనే హాజరు కాకుండా ఉండే వారిని గుర్తించి వారందరిని తిరిగి వైద్య సేవలు అందేలాగా ప్రోత్సహించవలసినదిగా కౌన్సిలర్ కు ఆదేశించమని తెలియజేశారు.

## సిపిఎస్ ఉద్యోగులకు మ్యాచింగ్ గ్రాంటు బకాయిలు పూర్తిగా చెల్లింపు...

**విజయవాడ మార్చి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ఉద్యోగుల మ్యాచింగ్ గ్రాంటును కూటమి ప్రభుత్వం పూర్తిగా చెల్లించింది. గత నెల వరకు ఉన్న మొత్తాన్ని ప్రాన్ ఖాతాలకు జమ చేసింది. దీనిపై ఉద్యోగ సంఘాల హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత 17 ఏళ్లలో ఎప్పుడూ ఇలా పూర్తిగా చెల్లించిన పరిస్థితి లేదని ఉద్యోగులు పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు సీపీఎస్ ఉద్యోగులు, సీపీఎస్‌ఎంప్లాయీస్ అసోసియేషన్, సచివాలయం సీపీఎస్ ఉద్యోగుల సంఘం ధన్యవాదాలు తెలిపాయి. సీపీఎస్ ఉద్యోగుల జీతాల నుంచి మినహాయించిన వాటాతోపాటు ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటును కలిపి జమ చేయాల్సి ఉండగా గత ఐదేళ్లలో ఎప్పుడూ సక్రమంగా చేయలేదు. ఇప్పటి వరకు 12 నెలల బకాయిలు ఉంటూనే వచ్చాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒక్కసారిగా ఆ బకాయిల మొత్తాన్ని చెల్లించేసింది.

## శ్రీవారి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి



**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తపతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో, స్వామివారి నామం జపంతో లోకం సుభిక్షంగా ఉంటుందని ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్సీ అశోక్‌బాబు, డిఆర్‌డిఒ ఛైర్మన్ సతీష్‌రెడ్డి, ఎన్ఎస్‌జి డిజి శ్రీనివాసన్ కుటుంబంతో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్రానికి రూ.259 కోట్లు అదనపు కేంద్ర నిధులు కోరిన ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి, మార్చి 28:** ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ తో శుక్రవారంనాడు సమావేశమైన ఏపీ ఆకోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ బేటీ అయ్యారు, వైద్యఆరోగ్యరంగానికి సంబంధించిన పలు అంశాలకు నిధుల కేటాయింపుపై ఆమెకు విజ్ఞప్తి చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్, ఇతర పథకాల కింద రాష్ట్రానికి అదనంగా రూ.259 కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్నందున కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద పునఃకేటాయింపులు జరిపే తరుణంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ ప్రతిపాదనను కేంద్రం ముందుంచారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రూ.800 కోట్ల మేరకు పునఃకేటాయింపుల కింద అదనపు నిధుల్ని కోరింది. వీటిలో ఎన్‌హెచ్ ఎం కింద రాష్ట్రానికి రూ.109 కోట్లు విడుదల చేయాలని కేంద్ర వైద్య, ఆర్థిక శాఖా మంత్రుల్ని కోరారు. పర్ఫార్మెన్స్ ఇన్సెంటివ్ కింద రాష్ట్రానికి మరో రూ.150 కోట్లు విడుదల చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. కేంద్ర టూరిజం, న్యాయ, అణుశక్తి శాఖా మంత్రులతో కూడా సమావేశమైన మంత్రి సత్యకుమార్ యాదవ్ రాష్ట్రానికి చెందిన పలు విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, క్యాన్సర్ చికిత్సల విషయంలో అదనపు కేంద్ర సాయాన్ని కోరారు.



:కేంద్ర ఆర్థిక శాఖా మంత్రితో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ బేటీ దృశ్యం

## పెద్దారెడ్డి ఇల్లు కూల్చాలి, - నాలుగు సెంట్ల మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకున్నారు

### - తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నాలుగు సెంట్ల మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకుని ఇల్లు కట్టారని ఆయన ఇల్లు కూల్చేస్తామని ఇది కక్ష సాధింపు చర్యలే అనుకున్నా పర్వాలేదని టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. వైసిపి హయాంలో మేము తప్పులు చేయకపోయినా జైలుకు పంపారని చెబుతూ ఇప్పుడు టీడీపీ హయాంలో వైసిపి నేతల తప్పులను లీగల్‌గా చూపించి జైలుకు పంపుతున్నామని ఆయన వెల్లడించారు. అనంతపురంలో శుక్రవారం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా అనంతపురం జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మలు కలిసి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటికి సంబంధించి వివరాలను అందజేసి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలో ఇంటి నిర్మాణం కోసం ఆరు సెంట్లను కొనుగోలు చేసి మరో నాలుగు సెంట్ల మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకున్నాడన్నారు. ఈ విషయంపై నిబంధనల ప్రకారం ముందుకెళ్తామని అక్రమంగా కట్టించిన ఇంటిని కూల్చేస్తామని ఆయన వెల్లడించారు. ఏమన్నా అంటే ఇది కక్ష సాధింపు చర్యలు అంటారు, కక్ష సాధింపు చర్యలే అనుకోండని రికార్డుల ప్రకారం ముందుకెళ్తామని ఆయన వెల్లడించారు. ఏడెనిమిది నెలల నుంచి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటికి సంబంధించి వివరాలు అందజేశామని, అయితే అధికారులు ఇంత వరకు చర్యలు తీసుకోలేదన్నారు.

## కొండపై మద్యం బాటిళ్లు - ఇళ్ళల్లో భారీగా స్టాక్

**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలకొండపై నిషేధిత మద్యం బాటిళ్ళు పట్టుబడటం సంచలనంగా మారింది. కొండకు ఈ మద్యం బాటిళ్ళు ఎలా తీసుకువచ్చారనేది అటు పోలీసులు ఇటు ఎక్సైజ్‌శాఖ అధికారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. తిరుమలను పవిత్రంగా ఉంచాలనే లక్ష్యంతో కొన్ని దశాబ్దాల క్రిందట నుండి తిరుమలకు మద్యం, మాంస



ం, ధూమపానం, పేలుడుపదార్థాలు, గుట్కా, పాన్‌పరాగ్‌లు వంటివి నిషేధం, వీటిని తీసుకురాకుండా నిరంతరం తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రంలో, కాలినడక మార్గాల్లో నిఘా పటిష్టంగా ఉండి తనిఖీలు చేస్తుంటారు. అయినా భద్రత సిబ్బంది కళ్ళుగప్పి కొందరు యధేచ్ఛగా మద్యం, మాంసం తిరుమలకు చేరవేస్తున్నారు. అంతేగాక మద్యంసేవించి ఇటీవల కాలంలో ఆలయ మాఢవీధుల్లో హల్‌చల్ చేసి నానా బీభత్సం సృష్టించడం జరిగింది. ఈ నేపథ్యంలో తిరుమలను ప్రశాంతంగా, పవిత్రంగా ఉంచాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఎవరూ కూడా మద్యం సేవించి మత్తులో కొండకు రాకుండా చూడటం, అలిపిరిలో నిశిత తనిఖీలు మరింత పకడ్బందీగా చేసేలా చూస్తున్నారు. తిరుమల పోలీసులకు గట్టిగా ఆదేశాలిచ్చారు. ఇప్పటికే అనధికార వ్యక్తులను తిరుమల నుండి తరిమివేశారు. తాజాగా శుక్రవారం తిరుమలలో స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్‌లోని కొన్ని ఇళ్ళలో ఆకస్మిక దాడుల్లో మద్యం బాటిళ్ళు పట్టుబడటంతో మాఫియా ఎవరనేది తేల్చే పనిలో ఉన్నారు. మరీ మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకున్న తిరుమల పోలీసులు, ఎక్సైజ్ అధికారులు తదుపరి చర్యలు ఎలా ఉండబోతాయనేది కూడా చర్చనీయాంశంగా మారింది. పట్టుబడిన మద్యం బాటిళ్ళు ఎక్కడ విక్రయించారు.

## ప్రజలందరి సంక్షేమం కూటమి ప్రభుత్వం లక్ష్యం

### - సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

**కుప్పం, మార్చి 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు వారికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా శుక్రవారం శాంతిపురం, రామకుప్పం మండలాల్లో ఆమె పర్యటించారు. శివపురం వద్ద సొంతింటి నిర్మాణ పనులను నారా భువనేశ్వరి పరిశీలించారు. కుప్పంలో శుక్రవారం సాయంత్రం ముస్లిం మహిళల ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. శాంతిపురం మండలం నక్కనపల్లి, రామకుప్పం మండలం రాజుపేట, కొంగనపల్లి గ్రామాల్లో రైతులు, మహిళలతో ముఖాముఖి కార్యక్రమాల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. పేదరికం లేని సమాజం కోసం సిఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. పేదలకు సొంతిళ్లు, ఇంటింటికీ కొళాయిల ద్వారా తాగునీరు అందించేలా చర్యలు చేపట్టారన్నారు. గత వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రం అ ంధకారంగా మారిందన్నారు. ప్రజలకు పథకాలు అందించక మోసం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో భవిష్యత్తు తరాల కోసం సిఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తూ వారికి దిశానిర్దేశం అవుతున్నారన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు మంచి పథకాలు అమలు చేస్తారన్నారు. సిఎం చంద్రబాబు రాజమండ్రిలో ఉన్నపుడు తాను నిజ ం గెలవాలి యాత్ర చేపట్టిన సమయంలో బయటకు వచ్చానన్నారు. రాష్ట్ర ప్రజలు, మహిళలు, తెదేపా కార్యకర్తలు తమ ఇంటి ఆడపడుచుగా తనను ఆదరించారని పేర్కొన్నారు. వారిని తమ కుటుంబం ఎన్నటికీ మరువదని పేర్కొన్నారు.



శాంతిపురం మండలం నక్కనపల్లిలో మల్బరీ సాగు చేస్తున్న మహిళా రైతుతో మాట్లాడుతున్న నారా భువనేశ్వరి

## కేంద్ర వార్షిక బడ్జెట్, పన్నులు, ఆడిటింగ్‌పై... శ్రీసిటీలో అవగాహన సమావేశం

**సత్యవేడు, మార్చి 28 ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన కేంద్ర, పరోక్ష పన్నుల, సుంకాల మండలి(సీబీఐసీ), భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ), శ్రీసిటీ సంయుక్త ఆధ్వర్యంలో, కేంద్ర వార్షిక బడ్జెట్, పన్నులు, ఆడిటింగ్‌పై అవగాహన సమావేశం శ్రీసిటీలో శుక్రవారం జరిగింది. పి.ఆనంద్ కుమార్, ఐఆర్ఎస్, కమిషనర్, గుంటూరు ఆడిట్ కమిషనరేట్, కేంద్రపు పన్నులు, కేంద్ర ఎక్సైజ్, కస్టమ్స్, విశాఖపట్టణం జోన్ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పరిశ్రమలకు తాజా పన్నుల విధానం, అనుగుణ్యత మార్గదర్శకాలు, కేంద్ర బడ్జెట్ ప్రభావం వంటి అంశాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.

## నీతి ఆయోగ్ సహకారంతో రాష్ట్రంలో ఇంధన రంగంలో తీసుకురానున్న వ్యూహాత్మక రోడ్‌మ్యాప్

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇంధన రంగంలో తీసుకురానున్న వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌పై నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో భేటీ అయింది. విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈసమావేశంలో ముఖ్యంగా ఖర్చు, సమర్ధవంతమైన ఇంధన పరివర్తన కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ రూప కల్పనకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో నికర సున్నా లక్ష్యాలనుసాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి వివరించారు. ముఖ్యంగా 2024 ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 160 గిగావాట్ల కు మించి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని నెలకొల్పేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు తీసుకుంటోందని దానిలో భాగంగా సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తి మరియు గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించి పలు ప్రాజెక్టులు నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్టు సిఎస్ వివరించారు. ఇటీవల విశాఖపట్నం సమీపంలో ఎన్టిపిసి మరియు ఎన్ఆర్ఇడిసిఏపి జెవిలచే ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి వారి చేతుల మీదగా శంఖుస్థాపన చేసుకోవడం జరిగిందని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి వివరించారు. అలాగే కాకినాడలో గ్రీన్కో గ్రూప్ చే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ఎలక్ట్రోలైజర్ తయారీ, ఎపి జెన్కో సొంతంగా మరియు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ విబిశిది తో రిజు ద్వారా 6,000 లీజూ సామర్థ్యానికి మించి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు, ఇతర పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధిలో ఉన్నాయని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి తెలిపారు. ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ అందిస్తున్న సేవలు మరియు ఆరాష్ట్రం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సీఎస్ కు వివరించింది. ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వం ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రణాళిక కింద నికర సున్నా లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సిఎస్ కు వివరించింది.

29-3Pg5.qxd:29-3Pg5.qxd 1/1/02 7:13 AM Page 1



# అమెరికా అధ్యక్షుల్లో టాప్ బిలియనీర్‌గా ట్రంప్

## అధికారంలోకి రాగానే మూడురెట్లు పెరిగిన సంపద



**వాషింగ్టన్, మార్చి 28:** హురూన్ బిలియనీర్‌ల జాబితాలో అమెరికా అధ్యక్షుడు అత్యంత సంపన్నుడుగా నిలిచారు. ఇప్పటివరకూ పనిచేసిన అమెరికా అధ్యక్షులను లెక్కిస్తే ట్రంప్ మొదటి స్థానంలో నిలిచారు. 78 ఏళ్ల అమెరికా అధ్యక్షుడు టాప్ 500 బిలియనీర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ట్రూట్ సోషల్ మీడియాలో 53శాతం వాటాతో ఆయన సంపద ఒక్కసారిగా 7.2 బిలియన్ డాలర్లకు పెరిగింది. ట్రంప్ సంపద దాదాపుగా మూడురెట్లుపెరిగింది. ఆయనకున్న ఫ్యాన్‌బేస్, ఆయన స్థాపించిన ప్లాట్ ఫామ్‌పవర్‌తో ఆయనకు సంపద అనుకోకుండాపెరుగుతూ వస్తోంది. ట్రంప్ ఆయన బిలియనీర్ భాగస్వామి ఎలాన్‌మస్క్, పీటర్ థీల్‌లు కూడా ఎన్నికలనంతరం ఎంతో లాభపడినట్లు తెలుస్తోంది. ఆయన అత్యంత సన్నిహితులు ఎలాన్ మెస్క్ టెక్ ఇన్వెస్టర్ పీటర్ థీల్‌ల సంపద సుమారు 82శాతం పెరిగి 420 బిలియన్ డాలర్లకు పెరిగింది. పీటర్‌థీల్ సంపద 67శాతం పెరిగి 14 బిలియన్ డాలర్లకు చేరింది. అమెరికా అధ్యక్షుడుకాగానే ట్రంప్ సంపద సుమారుగా మూడురెట్లు పెరిగి 7.2 బిలియన్ డాలర్లకు చేరినట్లు హురూన్ నివేదిక ప్రకటించింది. ఎలాన్ మస్క్ మరోసారి ప్రపంచంలోనే అత్యంత బిలియనీర్‌గా నిలిచారు. ఈసందర్భంగా ఎన్నికల తర్వాత డొనాల్డ్‌ట్రంప్ సంపద కొత్తశిఖరాలకు చేరింది. ఫోర్బ్స్ అంచనాలప్రకారంచూస్తే ఆయన సంపద 6.7 బిలియన్ డాలర్లకు చేరింది. రిలయ్‌ఎస్టేట్‌నుంచే ఎక్కువగా సమకూరుతున్నట్లు తేలింది. ట్రంప్ ఆర్గనైజేషన్‌లో లగ్జరీ గోల్ఫ్ రిసార్టులు, ఐకానిక్ మారాలాగో ఎస్టేట్‌లు నుంచి ఆయనకు లాభాల పంటపండింది. ట్రంప్ మెమెకాయిన్‌నుంచి కూడా భారీ ఎత్తున వచ్చింది. ఆకాశమే హద్దుగా మెమెకాయిన్ విలువలుపెరిగాయి. ఇపుడు మెమెకాయిన్ ఆయన సంపదలో 89శాతం వాటాతో ఉంది. 47వ యుఎస్ అధ్యక్షుడుగా రెండోసారి పగ్గాలుచేపట్టిన ట్రంప్ ఆర్థిక సామ్రాజ్యం రానురాను పెరుగుతూ పోతోంది. సాంప్రదాయ ఆస్తులతోపాటు డిజిటల్ వెంచర్లు కూడా కొత్తగా వస్తున్నాయి. అమెరికాలో 2024 నాటికి 870మంది బిలియనీర్లు ఉన్నారు. వీరిలో 96 మంది కొత్తగా వచ్చిచేరారు. ఫ్రాన్స్ బెర్నార్డ్ ఆర్నాల్ట్ మాత్రం టాప్ టెన్‌లో నిలిచారు. ఎల్వీఎంహెచ్ లగ్జరీ సంస్థ సుమారు 18 బిలియన్ డాలర్లు నష్టపోయింది. దీనితో ఆయన 157 బిలియన్ డాలర్లతో ఏడోస్థానానికి వచ్చేసారు. హురూన్ టాప్ 100లో 45 మంది అమెరికన్ బిలియనీర్లు ఉన్నారు. అమెరికాలోని టాప్ మూడు పరిశ్రమలు సాఫ్ట్‌వేర్,సర్వీసస్ 106మంది బిలియనీర్లుఉన్నారు. మీడియా ఎంటర్‌టైన్‌మెంట్‌లో 111 మంది, ఆర్థికసేవల్లో 170 మంది బిలియనీర్లున్నారు. ఇక మహిళల్లో చూస్తే 130 మంది బిలియనీర్లున్నారు. చైనాతో 823మంది ఉంటే రెండోస్థానాలో అమెరికా ఉంది. వీరిలో 129 మంది న్యూయార్క్‌లోనే ఉన్నారు. మూడోస్థానంలో భారత్‌నిలిచింది. 284 మంది బిలియనీర్లున్నట్లు అంచనా.

# అరవింద్ కేజ్రీవాల్‌పై మరో కేసు నమోదు



## ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించిన ఆరోపణలు

**న్యూఢిల్లీ, మార్చి 28:** ఆప్ అధినేత మాజీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్‌పై ఢిల్లీపోలీసులు మరోకేసు నమోదు చేసారు. రాజధాని నగరంలోని ద్వారక ప్రాంతంలో ప్రభుత్వ ఆస్తుల సుందరీకరణను పాడుచేసారన్న అభియోగంపై ఆయనపై ఎఫ్‌ఐ ఆర్ నమోదు చేసారు. మార్చి 11వ తేదీ కోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ఆధారంగా ఈ కేసును నమోదుచేసారు. ముందు కేసు నమోదు చేసి కోర్టుకు నివేదిక ఇవ్వాలని కోరారు. కోర్టు ఆదేశాలకు అనుగుణంగానే ఢిల్లీపోలీసులు తమ నివేదికను అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ నేహా మిట్టల్‌కు అందచేసారు. రౌస్ అవెన్యు కోర్టుపరిధిలో ఈ కేసు నమోదయింది. ప్రస్తుతం విచారణ కొనసాగుతోందని, పాతకాలం తేదీలున్నందున కొంత విచారణకు అదనపు సమయం పడుతోందని, సమగ్ర దర్యాప్తు అనంతరమే నివేదిక ఇస్తామని కోర్టుకు తెలిపారు. ఏప్రిల్ 18వ తేదీకి కోర్టు తదుపరి విచారణ వాయి దా వేసింది. కేజ్రీవాల్, గులాబ్‌సింగ్; తదితర నేతల భారీ చిత్రాలతో ఉన్న భారీ హోర్డింగ్‌లు ఏర్పాటుచేసి చట్టవ్యతిరేకంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటుచేసారని ద్వారకకు చెందిన శివకుమార్ సక్సేనా ఫిర్యాదులు చేసారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగంచేస్తూ ఈభారీ బ్యానర్లు ఏర్పాటు చేసారని ఢిల్లీ ప్రభుత్వ ఆస్తుల వికృతీకరణ నిరోధక చట్టం 2007 ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రాథమికంగా 2022లో ద్వారక సౌత్‌పోలీసులు ప్రగతినివేదిక దాఖలుచేసారు. ఫిర్యాదులో చెప్పిన ప్రాంతాల్లో ఎలాంటి హోర్డింగ్‌లు లేవని వెల్లడించారు. అందుకు అనుగుణంగానే చీఫ్‌మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఈకేసును 2022 సెప్టెంబరు 15న డిస్మిస్‌చేసారు.

అయితే రౌస్ అవెన్యూకోర్టులో సక్సేనా రివిజన్ పిటిషన్ దాఖలుచేసారు. దీనితో కేసు పునర్విచారణకు వచ్చింది. సిఆర్ పిసి 156(3) కింద ఈకేసును పరిగణనలోనికి తీసుకని శిక్షార్హమైన నేరంగాపరిగణించాలా వద్దా అనేందుకు పోలీసు నివేదిక రావాల్సి ఉందని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.

# 19 నుంచి రాహుల్ అమెరికా పర్యటన



**న్యూఢిల్లీ, మార్చి 28:** లోక్‌సభలో ప్రతి పక్షనేత రాహుల్‌గాంధీ అమెరికా పర్యటనకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు కథనాలు వస్తున్నాయి. ఆ కథనాల ప్రకారం ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్సిటీని సందర్శించారు. బోస్టన్‌లోని ప్రవాసభారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశంఉంది. అయితే ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనలేదు. ఇక గతేడాది సెప్టెంబర్‌లో మూడ్రోజులు రాహుల్ యూఎస్‌లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్‌లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారంరేపాయి. ప్రస్తుతం భారత్‌లో అదివాసీలు, దళితులు , ఒబిసిలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంటుందని, దేశంలో అన్ని వర్గాల వారికి పాదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఇక, సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. బిజెపి ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది. సిక్కులను ఉద్దే శిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బిజెపి మద్దతున్న ఒకగ్రూప్ ఢిల్లీలోని సోని యాగాంధీ నివాసంవెలుపల నిరసనలు తెలియజేసింది.

# రంజాన్ చివరి శుక్రవారం ప్రార్థనల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన

## వక్ఫ్ సవరణ బిల్లుపై అఖిలభారత ముస్లిం పర్సనల్ లాబోర్డు పిలుపు

**న్యూఢిల్లీ, మార్చి 28:** వక్ఫ్‌సవరణ బిల్లుపై తమ నిరసనలకు అఖిలభారత ముస్లిం పర్సనల్ లాబోర్డు పిలుపునిచ్చింది. రంజాన్ మాసంలోని చివరి శుక్రవారం ప్రార్థనలకుగాను కుడిచేతికి నల్ల బాడ్జీని ధరించి ప్రార్థనలకు వెళ్లాలని పిలుపు నిచ్చింది. ముస్లిం లాబోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా మహ్మద్ ఫజ్లురహీమ్ ముజాద్దీదీ ఈసందర్భంగా విడియో సందేశం ఇచ్చారు. ఈ సందేశాన్ని బోర్డు ఎక్స్ హ్యాండిల్‌లో విడుదలచేసారు. వక్ఫ్‌సవరణ బిల్లుకు ముస్లిం లాబోర్డు తన నిరసనలను కొనసాగించాలని జుమా తుల్ విదా రోజున కూడా మన నిరసనలు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. ముస్లింలు తాము ధరించిన నల్లబాడ్జీతో విడియోలు తీసుకుని వాటిని ఆన్‌లైన్‌లో ముస్లిం పర్సనల్ లాబోర్డుకు పంపించాలని సూచించారు. అంతకుముందు దేశవ్యాప్తంగా వక్ఫ్



సవరణ బిల్లుకు నిరసనలు ఆందోలనలు కొనసాగించాలని పిలుపనిచ్చింది. రాష్ట్ర అసెంబ్లీల ముందు భారీ ఎత్తున ముస్లింలతో నిరసనలు చేయాలని సూచించింది. పాట్నా, విజయవాడల్లో 29వ తేదీ నిర్వహించాలని మొదటిదశ నిరసనల్లో ఈ బైఠాయింపులు నిర్వహించాలని సూచించింది. వక్ఫ్‌సవరణ బిల్లులపై నిరసనలు బీహార్‌ను వణికించాయి. రాజకీయ పార్టీలు కూడా ఎఐఎంపిఎల్‌బికి నిరసనగా మహాధర్నాలో పాల్గొన్నాయి. విధానసభ ప్రాంతంనుంచి కిలోమీటరు దూరంవరకూ ముస్లిం ప్రజానీకం నిరసనల్లో పాల్గొన్నారు. వెంటనే ఈ బిల్లును పస31 మంది పర్సనల్‌లాబోర్డు సభ్యుల యాక్షన్ కమిటీ రాజ్యాంగబద్ధమైన న్యాయమైన ప్రజాస్వామ్యయుత నిరసనలన్నింటినీ చేపట్టి బిల్లును వ్యతిరేకించాలని కోరారు. అలాగే హైదరాబాద్, ముంబయి, కోల్‌కత్తా, బెంగళూరు, మలేర్‌కోట్ల, రాంచిల్లో కూడా నిరసనలు చేయాలని పిలుపునిచ్చింది. ఈ సవరణబిల్లుపై 31 మంది ఉనన ప్యానెల్ అనేకసార్లు సమావేశం నిర్వహించి విచారణలుచేసింది. లెక్కకుమించిన సవరణలు తీసుకురవాలని సూచించింది. 655 పేజీల నివేదికను లోక్‌సభ స్పీకర్‌ఓంబిర్లాకు గత జనవరి 30నే అందచేసింది.ఆతర్వాత ప్యానెల్ కమిటీ ఈ నివేదికను కొన్ని సవరణలుచేసింది. 15-11 మెజార్టీ ఓటుతో ఇందుకు ఆమోదం లభించింది. ఆతర్వాత మళ్లీ జెపిసికి నివేదించారు.

# అమెరికాతో పాత సంబంధాలకు తెర

## కెనడా ప్రధాని మార్క్ కార్నీ

**ఒట్టావా, మార్చి 28:** అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సుంకాల పేరుతో పొరుగుదేశం కెనడాతో అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ కయ్యానికి కాలు దువ్వుతున్నారు. ఇప్పటికే ఆ దేశ ఉత్పత్తులపై భారీగా టారిఫ్ లు విధించగా. తాజాగా వాహన దిగుమతులపైనా 25 శాతం సుంకాన్ని ప్రకటించారు. దీనిపై కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా స్పందించారు. ఈ నిర్ణయంతో ఇరు దేశాల మధ్య ఉన్న పాత బంధం ముగిసిపోయిందన్నారు. ట్రంప్ టారిఫ్ ప్రకటనతో తన ఎన్నికల ప్రచారాన్ని అర్ధంతరంగా ముగించుకొని మార్క్ కార్నీ.. ఒట్టావాకు తిరిగొచ్చి కేబినెట్ సభ్యులతో హుటాహుటిన సమావేశమయ్యారు. అమెరికాతో వాణిజ్య యుద్ధంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపారు. 'ట్రంప్ సుంకాలు అన్యాయమైనవి. ఈ చర్యలతో ఇరుదేశాల మధ్య ఇప్పటివరకు



ఉన్న స్నేహబంధాన్ని ట్రంప్ శాశ్వతంగా మార్చేస్తున్నారు. ఆర్థికవ్యవస్థ బలోపేతం, భద్రత, సైనిక సహకారం విషయంలో అమెరికా-కెనడా మధ్య ఉన్న పాత బంధం నేటితో ముగిసిపోయింది. అమెరికా విధిస్తున్న ఈ సుంకాలను మేం ప్రతీకార వాణిజ్య చర్యలతోనే ఎదుర్కొంటాం. ఆ నిర్ణయాలు అగ్రరాజ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. మా దేశాన్ని రక్షించుకోవడం కోసమే ఈ టారిఫ్‌లకు మేం ప్రతీకార చర్యలు తీసుకుంటున్నాం' అని కెనడా ప్రధాని వెల్లడించారు. ఏప్రిల్ 3 నుంచి అమెరికా దిగుమతి చేసుకునే వాహనాలపై 25 శాతం సుంకాలు అమలులోకి వస్తాయని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయం కెనడా ఆటో పరిశ్రమకు పెద్ద ఎదురుదెబ్బేనని విశ్లేషకులు భావిస్తున్నారు. దాదాపు 5 లక్షల ఉద్యోగాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉందన్నారు. దీంతో కెనడా సర్కారు తీవ్రంగా స్పందించింది. ఇది తమ కార్మికులపై ప్రత్యక్ష దాడి అని అభివర్ణించిన మార్క్ కార్నీ.. అగ్రరాజ్యంపై త్వరలో ప్రతీకార సుంకాలను ప్రకటిస్తామని పేర్కొన్నారు. దేశీయ తయారీని వేగవంతం చేసేందుకు ఈ సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. అయితే విడిభాగాలు, తయారీ అంతర్జాతీయ సరఫరాఐ ఆధారపడిన అమెరికా వాహన కంపెనీలకు తాజా పరిణామం ఆర్థిక భారం అవుతుందన్నదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

# నేను రాయల్‌బెంగాల్ టైగర్‌ని, నిరసనలతో భయపెట్టలేరు..

## లండన్‌లో ఎదురైన నిరసనలకు మమతా బెనర్జీ దీటుగా కౌంటర్

**కోల్‌కత్తా, మార్చి 28:** బ్రిటన్ పర్యటనలో ఉన్న పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రికి ఎదురయిన నిరసనలపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో సామాజిక అభివృద్ధి మహిళా సాధికారత అంశంపై మమతా బెనర్జీ ప్రసంగించారు. ఆమె ప్రసంగాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. బెంగాల్ రాష్ట్రంలో చెలరేగిన హింస, ఆర్జీకర్ వైద్యురాలి హత్యాచారఘటనపై నిరసనవ్యక్తం చేసారు.ఈ సంఘటనపై సమాధానం చెప్పాలంటూ నినా దాలు చేసారు. అయితే విద్యార్థులకు నిరసనకు ఏమాత్రం చలించని దీదీ వారికి ధీటుగా జవాబిచ్చారు. ఇలాంటి నిరసనలతో తనను భయపెట్టలేరని తాను రాయల్‌బెంగాల్ టైగర్‌ని అని అన్నారు. మీరు చెప్పేది వినపడట్లేదని గట్టిగా చెప్పండి అంటూ విద్యార్థులకు సూచించాచు. మీరు చెప్పేదంతా వింటాను కాస్త ప్రశాంతంగా మాట్లాడండి అని చెప్పారు. విద్యార్థులు లేవనెతినతన అంశాలు పూర్తిగా విన్న దీదీ



ఇక్కడ రాజ కీయాలు చేయొద్దని చెప్పారు. రాజకీయాలకు ఇది వేకదికాదని తాను దేశం తరపున ప్రతినిధిగా ఇక్కడకు వచ్చానన్నారు. ఇలాచేస్తే మీరు మన దేశాన్ని అవమానించినట్లే అంటూ విద్యార్థులకు బదులిచ్చారు. అయినప్పటికీ నిరసన కారులు వెనక్కి తగ్గకపోవడంతో మమతా బెనర్జీ 1990 నాటి ఒక ఫోటోను ప్రదర్శించారు. తీవ్ర గాయా లతో తలకు కట్టుతో ఉన్న తనఫోటోను ఆమె చూపించారు. ముందు ఈచిత్రాన్ని చూసి తనను చంపేందుకు ఎలాంటి కుట్రలు జరిగాయో తెలుసుకోండి అంటూ చేసిన వ్యాఖ్యలతో సభలో ఒక్కసారిగా మౌనం ఆవహించింది.


# పేరుకే వసుదైక కుటుంబకం..సొంతవారితోనే విభేదం!



## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, మార్చి 28:** కుటుంబసభ్యులమధ్య అనుబంధాలు ఆప్యాయతలు తగ్గిపోతుండటంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. ప్రపంచమంతా కలిసి ఉండాలనే వసుదైవ కుటుంబకం సూత్రాన్ని భారతీయులు గాఢంగా విశ్వసిస్తారని కానీ రక్తసంబందీకులందరూసఖ్యతతోఐక్యంగా ఉండడంలోమాత్రం విఫలం అవుతున్నారని జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ఎస్‌విఎన్‌భట్ ధర్మాసనం పేర్కొంది. తన ఇంటినుంచి పెద్దకుమారుడిని ఖాళీ చేయించాలని కోరుతూ ఓ తల్లి దాఖలుచేసిన పిటిషన్‌పై తీర్పు వెలువరిస్తూ ధర్మాసనం ఈ వ్యాఖ్యలుచేసింది. కల్లుమాల్, సమతోలదేవి దంపతులకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కుమారులతో తల్లి తండ్రులకు సత్సంబంధాల్లేవు. అనారోగ్యం ఆసరాగా చేసుకుని తాను నిర్వహించే దుకాణం పెదకుమారుడు స్వాధీనం చేసుకున్నాడని, స్వారితమైన ఇంటిని విక్రయించాలని ఒత్తిడిచేస్తున్నాడని కల్లుమాల్ ఆరోపించారు. భరణం కూడా చెల్లించడంలేదని కనుక దుకాణం ఖాళీచేయాలని పెద్దకుమారుడిని ఆదేశించాలని ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ కేసు కుటుంబ, అప్పిలేట్‌ట్రిబ్యునల్‌ను దాటి అలహాబాద్ హైకోర్టుకు చివరిగా సర్వోన్నత న్యాయస్థానానికి చేరింది. కుమారుడికి కూడా ఆస్తిలో భాగం ఉంటుందని, దుకాణాన్ని ఆతడు ఖాళీచేయాల్సిన అవసరం లేదన్న హైకోర్టు తీర్పును తల్లితండ్రులు సుప్రీంకోర్టులో సవాల్ చేసారు. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టుపై వ్యాఖ్యలు చేసింది.

# యుఎస్-గ్రీన్‌ల్యాండ్ వ్యవహారంతో మాకు సంబంధం లేదు: పుతిన్



**మాస్కో, మార్చి 28:** గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికాలో విలీనం చేసుకోవాలన్న ట్రంప్ ప్రణాళికలతో తమకు ఏ సంబంధం లేదని రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ఆయన ఆర్కిటిక్ పోర్టు నగరం మురుమాన్స్క్‌లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'సంక్షిప్తంగా చెప్పాలంటే గ్రీన్‌ల్యాండ్ విషయంలో అమెరికావి చాలా సీరియస్ ప్రణాళికలు. వీటికి లోతైన చారిత్రక మూలాలున్నాయి. అమెరికా ప్రణాళిక ప్రకారం.. దాని భౌగోళిక-వ్యూహాత్మక, సైనిక-రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రయత్నాలు చేస్తుంది. గ్రీన్‌ల్యాండ్ అంశం రెండు దేశాలకు సంబంధించింది. రష్యాతో దానికి ఎలాంటి సంబంధం లేదు' అని పుతిన్ పేర్కొన్నారు. రష్యా సహా ప్రపంచ దేశాల్లో ఆర్కిటిక్ ప్రాధాన్యం పెరుగుతోందని పుతిన్ అభిప్రా యపడ్డారు. కానీ, దురదృష్టవశాత్తూ భౌగోళిక రాజకీయ పోటీ, ఈ ప్రాంతంలో పొజిషన్ కోసం ప్రయత్నాలు తీవ్రమయ్యాయి. ఇక గ్రీన్‌ల్యాండ్ యాజమాన్యం విషయం నేరుగా ఎక్కడా జోక్యం చేసుకోకపోయినా ఘర్షణలకు ఉత్తర ప్రాంతం వేదికగా మారుతుందన్న ఆందోళన మాస్కోలో ఉందన్నారు. ఓ రకంగా ఇవి ట్రంప్ ప్రణాళికలపై తమకే అభ్యంతరం లేదని పరోక్షంగా చెప్పినట్టయిందని నిపుణులు చెబుతున్నారు.

**వాన్స్ పర్యటనకు ముందు వ్యాఖ్యలు:** గ్రీన్ ల్యాండ్‌పై పుతిన్ వ్యాఖ్యలు చాలా వ్యూహాత్మక సమయంలో వెలువడ్డాయి. శుక్రవారం అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, ఆయన సతీమణి ఉషా వాన్స్ గ్రీన్‌లాండ్‌లోని అమెరికా సైనిక స్థావరాన్ని సందర్శించనున్నారు. ఈ పర్యటనపై ఇప్పటికే గ్రీన్‌ల్యాండ్, డెన్మార్క్ గుర్రుగా ఉన్నాయి. తొలుత ఉషా ఒక్కరే అక్కడికి వెళ్లాల్సి ఉంది. కానీ, తన సతీమణిపై వస్తున్న విమర్శలు గమనించి జెడి వాన్స్ కూడా టూర్‌కు సిద్ధమయ్యారు. మరోవైపు ఈ పర్యటనలో డెన్మార్క్ ప్రభుత్వాన్ని ఆయన విమర్శించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.



# జస్టిస్ వర్మ బదలీని నోటిఫైచేసిన కేంద్రం

**న్యూఢిల్లీ, మార్చి 28:** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీచేయడాన్ని కేంద్ర న్యాయశాఖ నోటిఫై చేసింది. అలహాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ సుప్రీంకోర్టు కొల్లిజియం చేసిన సిఫారసులు ఆమోదించాల్సిందేనన్న భావనతో కేంద్రం జస్టిస్‌వర్మ బదలీని ఆమోదించింది. దీనితో ఆయన్ను అలహాబాద్ హైకోర్టుకు బదలీచేసినప్పటికీ న్యాయపరమైన కీలక విధులేవీ అప్పగించరు. అలహాబాద్ హైకోర్టునుంచే వచ్చినందున ఆయన్ను రీపాట్రియేషన్‌ను కేంద్రం ఆమోదిస్తున్నట్లు ప్రకటించింది. ఆయన ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని బాయ్‌కాట్‌చేస్తామని మాన నిరసనను కొనసాగిస్తామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ తివారి అన్నారు. ప్రభుత్వంపై ఏవిధమైన ఒత్తిడి వచ్చిందనేది అంతుబట్టకుండా ఉందని, ఆయన బదలీ ఉత్తర్వులను నోటిఫైచేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఆయన్ను హడావిడిగా బదలీచేయడం సహేతుకం కాదని అన్నారు. ఇప్పటికే కొల్లిజియం ఆయన ఇంట్లో నోట్లకట్టల వ్యవహారంపై ముగ్గురు సభ్యుల కమిటీని నియమించింది. ఈ బృందం జస్టిస్ వర్మ నివాసం సందర్శించి నోట్లకట్టలు వెలుగుచూసిన ప్రాంతాన్ని కూడా పరిశీలించారు.

# జిన్‌పింగ్‌తో యూనస్ భేటీ

**బీజింగ్, మార్చి 28:** బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం గద్దెదిగిన తర్వాతనుంచి భారత్ బంగ్లాదేశ్‌స ంబంధాలు ఒత్తిడికి గురవుతున్న సంగతి తెలిసిందే.చిరకాల మిత్రదేశంగా ఉన్న భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం పాకిస్థాన్, చైనాలకు దగ్గరవుతూ వస్తోంది. ఈ క్రమంలోనే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో బంగ్లా తాత్కాలిక సారథి మహ్మద్ యూనస్ భేటీ అయ్యారు. శుక్రవారం ఉదయం వీరిద్దరూసమావేశంనిర్వహించినట్లు చైనా మీడియా కోడైకూసింది. నాలుగురోజుల పర్యటనలో భాగంగా యూనస్ ప్రస్తుతంచైనాలో పర్యటిస్తున్నారు. హైనాన్ ప్రావిన్స్‌లో బోవో ఫోరమ్‌ఫర్ ఆసియా వార్షిక సదస్సులో యూనస్ పాల్గొన్నారు. అనంతరం చైనా రాజధాని బీజింగ్‌చేరుకుని చైనా అగ్ర నాఆయకత్వంతో భేటీ అయ్యారు. చైనా ఇస్తున్న రుణాలకు వడ్డీలను తగ్గించాలని ఆదేశ నిధులు అందుతున్న ప్రాజెక్టులకు కమిట్‌మెంట్‌ఫీజును మాఫీ



చేయాలని కోరారు. అలాగే పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలన్నారు. జపాన్, ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు తర్వాత చైనా దగ్గరినుంచే బంగ్లా ఎక్కువ రుణాలు తీసుకుంటున్నది. 1975నుంచి ఇప్పటివరకూ బంగ్లాదేశ్ అప్పులు 7.5 బిలియన్ తడాలర్లవరకూ తీసుకున్నట్లు అంచనా.

# వైట్‌హౌస్‌లో ట్రంప్ ఇఫ్తార్ విందు

**వాషింగ్టన్, మార్చి 28:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లోముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముస్లింలతో కలిసి ట్రంప్ విందు ఆరగడించారు. ఇటీవల జరిగిన అమెరికా ఎన్నికల్లో రికార్డుస్థాయిలో ఓట్లువేసినందుకు ముస్లింలకు ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. 2024లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ట్రంప్ భారీ విజయం సాధించారు. ఇఫ్తార్ విందు సందర్భంగా ట్రంప్ ఈ విషయాలను గుర్తుచేసారు. లక్షలాదిమంది ముస్లింలు ఈ ఎన్నికల్లో పాల్గొని తనకు మద్దతుగా నిలిచారని ట్రంప్ అన్నారు. ముస్లిం సమాజం అంతా తనకు అండగా నిలిచిందని, అధ్యక్షుడిగా ఉన్నంతకాలం ముస్లింలకు అండగా ఉంటానని ట్రంప్ హామీ ఇచ్చారు.



# త్రిభాషా సూత్రం, డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తమిళగ వెట్రి కజగం పార్టీ తీర్మానం



**చెన్నై, మార్చి 28:** జాతీయ విద్యావిధానంలోని త్రిభాషా సూత్రం, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై కేంద్రం, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదం జరుగుతున్న సంగతిత తెలిసిందే. ఈ క్రమంలోనే వీటిని వ్యతిరేకిస్తూ తమిళగ వెట్రి కళగం పార్టీ తీర్మానాలను ఆమోదించింది. శుక్రవారం తిరువన్మయూర్‌లో తొలి జనరల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో వక్ఫ్ సవరణ బిల్లుతో సహా మొత్తం 17 తీర్మానాలను ఆ పార్టీ ఆమోదించింది.

ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు విజయ్ పాల్గొన్నారు. సమావేశంలో వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరాలని పార్టీ నిర్ణయించింది. తాము ద్విభాషా విధానానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపింది. విద్యావిధానంలో మూడు భాషల విధానం అమలు ప్రతిపాదన ఫెడరలిజానికి విరుద్ధమని, దీన్ని ఎప్పటికీ తాము అంగీకరించమని స్పష్టం చేసింది. డీలిమిటేషన్‌కారణంగా దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గుతాయని తీర్మానంలో పేర్కొంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని, దీన్ని నియంత్రించడంలో అధికారి డిఎంకె ప్రభుత్వం విఫలమైందని ఆరోపించింది. ఉద్యోగులకు పాత పెన్షన్ పథకంపై ఆ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేస్తోందని పేర్కొంది.

శ్రీలంకలో అరెస్టయిన భారతీయ మత్స్యకారుల సమస్యను తమిళగ వెట్రి కళగం పార్టీ లేవనెత్తింది. మత్స్యకారులకు అండగా ఉంటామని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసింది.

# కేన్సర్ చికిత్స దుష్ఫలితాలతో ఆసుపత్రిలో చేరిన కింగ్ ఛార్లెస్



**లండన్, మార్చి 28:** యునైటెడ్‌కింగ్‌డమ్ రాజు ఛార్లెస్ (76) ఆసుపత్రిలోచేరారు. కేన్సర్ చికిత్సలోభాగంగా వచ్చిన స్వల్ప మార్పులకు అస్వస్థతకు లోనయిన కింగ్ ఛార్లెస్ ఆసుపత్రిలో చేరినట్లు బకింగ్‌హామ్‌ప్యాలెస్ ప్రకటించింది. కేన్సర్ చికిత్సలో ఎదురయిన దుష్పరిణామాల నేపథ్యంలో ఆసుపత్రిలో చేరినట్లు పేర్కొంది. ప్రస్తుతం లండన్ ఆసుపత్రిలో వైద్యులు ఛార్లెస్‌కు వైద్యం అందిస్తున్నారు. చార్లెస్‌ను వైద్య పర్యవేక్షణలో ఉంచినట్లుగా డాక్టర్లు తెలి పారు. ఇదిలా ఉంటే కింగ్ చార్లెస్ ఆసు పత్రిలో చేరడంతో అదికారిక కార్యక్రమాల న్నింటినీ వాయిదావేసారు. 2024 ఫిబ్రవరిలో కింగ్ ఛార్లెస్‌కు కేన్సర్ నిర్ధారణ అయింది. అప్పటి నుంచి ఆయన చికిత్స తీసుకుంటున్నారు. బెంగళూరుకు సైతం వచ్చి చికిత్సతీసుకున్నట్లు ప్రచారం జరిగింది. ఛార్లెస్ త్వరగా కోలుకుని ప్రజావిధుల్లోపాల్గొనాలని బకింగ్‌హామ్ ప్యాలెస్ పేర్కొంది. ఛార్లెస్ ఏవిధమైన కేన్సర్‌తో బాధ పడుతున్నారన్నది మాత్రం ప్యాలెస్ వివరించలేదు.

## రైతులకు సకాలంలో విత్తనాలు అందించండి

(7వ పేజీ నుంచి తరువాయి)

చేయడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు ఏడీఏ శ్రీదేవి, ఎంఏఓ అప్పారావు, సమగ్ర శిక్ష అధికారులు డీఈఓ సుబ్బలక్ష్మి, ఈ.నరసింహారావు, ఏఈఓ రమణాజీ పాల్గొన్నారు.

## ద - డెక్ ని పరిశీలించిన వీఎంఆర్డీఏ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్, కమీషనర్ శ్రీ కె ఎస్ విశ్వనాథన్లు

(7వ పేజీ నుంచి తరువాయి)

ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చూడాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ద–డెక్ నిర్మాణ పనులు వేగవంతం చేయటం జరిగిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ భవనాన్ని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కి కేటాయించటం అభినందించదగ్గ విషయం అని అన్నారు. దీంతో నగర మధ్యలోని నిర్మాణం ప్రాంతమంతా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో జాయింట్ కమీషనర్ కె రమేష్, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు మధుసూదన రావు, రామరాజు, ధర్మ ప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అధికారులు, ఉత్సవ కమిటీ సమన్వయంతో మోదకొండమ్మ జాతర ఘనంగా నిర్వహించాలి

(7వ పేజీ నుంచి తరువాయి)



ఏ కార్యక్రమాలు నిర్వహించేది ఉత్సవాల కార్యక్రమాల షెడ్యూల్ ను ప్రకటించి ప్రచారం చేయడం ద్వారా ప్రజలు సమస్యలు లేకుండా ఆయా ఇష్టమైన కార్యక్రమంలో పాల్గొనుటకు అవకాశం ఉంటుందన్నారు. త్రాగు నీటి కమిటీ ముందుగానే ఎంత మంది సందర్శకులు వస్తారు, ఎక్కడెక్కడ మంది నీటి అవసరం ఉండుంది అనేది గుర్తించి ఆయా ప్రాంతాలలో తాగు నీటి శిబిరాలు ఏర్పాటు చేయాలని, నీటిని అవసరమైన మేర సిద్ధం చేసుకోవాలన్నారు. శానిటేషన్ కమిటీ 24 గంటలు షిఫ్ట్ పద్దతిలో ఆ మూడు రోజులు పని చేసేలా చర్యలు తీసుకోవాలని, ఎప్పటి చెత్త అప్పుడే తరలించాలని, రహదారులు, దేవాలయ పరిసరాలలో చెత్తను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. హెల్త్ కమిటీ సభ్యులు మెడికల్ క్యాంపులు అవసరమైన ప్రాంతాలను గుర్తించి ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా అత్యవసర సమయాలలో అంబులెన్స్ మూవింగ్ ఏర్పాట్లు చూడాలని ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్ కమిటీ అవసరమైన ప్రత్యేక అదనపు బస్సులను గుర్తించి సిద్ధం చేసుకోవాలని, ఆయా బస్సుల రూట్లను, సమయాలను ముందుగానే ప్రచారం చేయాలని ఆదేశించారు. కల్చరల్ కమిటీ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా కార్యక్రమాలు రూపొందించాలని, చుట్టుపక్కల ఐటిడిఎ ల కార్యక్రమాలు కూడా నిర్వహించేలా ఏర్పాటు చేయాలన్నారు. ప్రోటోకాల్ కమిటీ విఐపిల రాకను ముందుగానే తెలుసుకుని వారికి అవసరమైన ప్రోటోకాల్ చూడాలని, వారు రావలసిన సమయాన్ని తెలియజేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఫుడ్ కమిటి, పబ్లిసిటీ కమిటీ, పవర్ సప్లయ్ కమిటీ, బందోబస్త్ కమిటీ, వెన్యు మేనేజ్మెంట్ కమిటీ, సెంట్రల్ కమాండ్ కంట్రోల్ కమిటీ తదితర కమిటీలను ప్రకటించారు. ఆయా కమిటీలు తీసుకున్న చర్యలపై తదుపరి సమావేశంలో సమీక్షించి తగు సూచనలు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఎస్పీ అమిత్ బర్ధర్ మాట్లాడుతూ, క్రౌడ్ మేనేజ్మెంట్ లో సాంకేతికతను వినియోగించడం జరుగుతుందని, డ్రోన్లు, సిసి టివి కెమరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, స్మార్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక శాసన సభ్యులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూఎక్కడా అశ్లీలతకు తావు లేకుండా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా దర్శనం లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాలలో భాగంగా పట్టణమంతా విద్యుత్ దీపాలంకరణను ప్రభుత్వం తరుపున జిల్లా యంత్రాంగం చేపట్టాలని కోరారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు రాత్రి 11.00 గంటలకు ప్రారంభం అవుతాయని, వాటిని తెల్లవారు ఝూము 04.00 గంటల వరకు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. మే రెండవ తేదీన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని సుమారు 65 టీములు పాల్గొంటాయని అందుకు సహకరించాలని కోరారు.మాజీ శాసన సభ్యులు ఈశ్వరి మాట్లాడుతూ 2014 నుండి శ్రీ మోదకొండమ్మ ఉత్సవాలను రాష్ట్ర పండగగా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేస్తుందని, ఈ ఏడాది కూడా కోటి రూపాయలు మంజూరుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. పాడేరు పట్టణంలో వసతి సౌకర్యాలు లేవని, ఐనప్పటికీ ప్రతి ఇంటి నిండా భంధువులు ఉంటారని, వారికి ఇబ్బంది లేకు0డా సాంస్కృతిక కార్యక్రమాలు తెల్లవారు ఝూము 04.00 గంటల వరకు నిర్వహించేలా అనుమతి ఇస్తే వసతి లేని ఇబ్బందిని అధిగమించ వచ్చని తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, ఎఎస్పి ధీరజ్, డిఆర్ఓ కె. పద్మలత, స్థానిక సర్పంచ్ కె.ఉషారాణి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు పి. కృష్ణా రావు, కోశాధికారి ఎస్. రామకృష్ణ, సభ్యులు బి. వేంకట రమణ, కెజియా రాణి, కె. సురేష్ కుమార్, కె. ప్రశాంత్, వి. త్రినాద్, టి. మత్స్య కొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక మైలురాయిని అధిగమించిన విశాఖపట్నం పోర్టు

(7వ పేజీ నుంచి తరువాయి)

ఐఏఎస్, అభినందించారు. పోర్టు సరుకు రవాణా సామర్థ్యాన్ని పెంచుకుని, దేశంలో అగ్రగామి పోర్టుగా దిశగా దూసుకుపోతోందని ఆయన అన్నారు. పోర్టు లో అవలంబించిన ఆధునికీకరణ, యాంత్రీకరణ , సమర్థవంతమైన కార్యకలాపాలు, వ్యూహాత్మక ప్రణాళికలు, పోర్ట్ ఈ మైలురాయిని ముందుగానే చేరుకోవడంలో కీలక పాత్ర పోషించాయి. ఈ ఘనత విశాఖపట్నం పోర్టును సముద్ర వాణిజ్యంలో కీలక కేంద్రంగా%ొ%.దేశీయ, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను విస్తరించే దిశగా దోహదం చేస్తుంది.

## గీతం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వనసంరక్షణ

(7వ పేజీ నుంచి తరువాయి)

యువత సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మానవ సంబంధాల ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలన్నారు. ఏ రంగంలో ఉన్నా సమాజం పట్ల బాధ్యతను మరవకూడదన్నారు. గీతం విద్యార్థులు వివిధ గ్రామాలను దత్తతకు స్వీకరించి నిరంతర సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలలో స్ఫూర్తి నింపుతున్నారని కొనియాడారు. గీతం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 100 మందికి పైగా పాల్గొని హెచ్పి నగర్ పరిధిలో మొక్కలను నాటారు. ప్రజలకు ఆరోగ్య పరమైన సూచినలు చేశారు. కార్యక్రమంలో గీతం విద్యార్థి విభాగం డీన్ ప్రొఫెసర్ బాలాకుమార్, కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి డా.జి.లక్ష్మీశ్వరి, గీతం ఎన్ఎస్ఎస్ కో%-%ఆర్డినేటర్ ఎస్.వి.జి.రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.జి.శ్రీనివాసరావు, డా.ఎస్.కనకరాజు, డా.ఎం.వెంకటరమణ, డా.కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు..

నిర్వహించడం జరుగుతుందని ఎవరికి ఎటువంటి అన్యాయం జరిగిన సంప్రదించవచ్చని 9440446170, 9440446173,9440446174నెంబర్ కు సంప్రదించవచ్చని ఆమె చెప్పారు. ఆమెతోపాటు సిఐలు కే. కిరణ్ కుమార్ ,సిహెచ్. లక్ష్మణరావు, పి. శ్రీనివాసరావు, బి. సుప్రియ ,పలు ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

## పరిశ్రమలు నెలకొల్పేందుకు పక్కా ప్రణాళికలతో రండి..

(7వ పేజీ నుంచి తరువాయి)

చురుగ్గా వ్యవహరించాలన్నారు. కోర్టు కేసులు, విజిలెన్స్ కేసుల విషయంలో సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో భాగంగా ఐలా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు ఆటోనగర్, ఐటీ హిల్స్ వద్ద కావల్సిన సదుపాయాలపై, అన్ని రకాల సమావేశాలకు, సభలకు ఉపయోగపడే విధంగా పెద్ద హాలు నిర్మాణంపై కలెక్టరుకు నివేదించారు.

**రూ.23,870 కోట్లతో "పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్" (పి ఎల్ పి) విడుదల**

విశాఖపట్నం జిల్లా అవసరాలను దృష్టిలో ఉంచుకొని నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (నాబార్డ్) 2025–26 సంవత్సరానికి సంబంధించి రూపొందించిన "పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్" (పి ఎల్ పి)ను కలెక్టర్, ఇతర అధికారుల చేతుల మీదుగా డీఐపీఈసీ సమావేశం అనంతరం విడుదల చేశారు. రూ.23,870.62 కోట్లతో క్రెడిట్ ప్లాన్ రూపొందించినట్లు నాబార్డ్ డెవలప్మెంట్ మేనేజర్ బసంత్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్రణాళిక ముఖ్యంగా ఎం.ఎస్.ఎం.ఈ.లు, పునరుత్పాదక ఇంధనం, ఎగుమతి క్రెడిట్, సుస్థిర వ్యవసాయంపై దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.16,207.50 కోట్లు, ఎగుమతి ఆధారిత వ్యాపారాల కోసం రూ.612 కోట్లు, పునరుత్పాదక ఇంధన రంగానికి రూ.300.74 కోట్లు, వ్యవసాయ రంగానికి రూ.3,368.99 కోట్లు, ఇతర విభిన్న అవసరాల కోసం రూ.3,384.38 కోట్లు కేటాయించినట్లు వివరించారు. ఈ ప్రణాళిక అన్ని రంగాల అవసరాలను పరిగణనలోకి తీసుకొని సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడంలో దోహదపడుతుందని బసంత్ కుమార్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం వి. ఆదిశేషు, నాబార్డ్ డెవలప్మెంట్ మేనేజర్ బసంత్ కుమార్, పలు పరిశ్రమల నిర్వాహకులు, ఐలా ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో మరో దారుణం..!

**జై భారత్ నగర్ లో అనుమానస్పదంగా వృద్ధుడు మృతి - హత్యగా అనుమానాలు..!**



(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త ):

విశాఖలో మరో ఘోరం జరిగింది..అనుమానస్పదంగా వృద్ధుడు మృతి చెందిన సంఘటన కంచరపాలెం పరిధిలోని జై భారత్ నగర్ లో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికంగా కలకలం సృష్టిస్తున్న ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఏ ఎస్ ఎస్ ఆర్ నగర్ కి చెందిన పందిరి హనుమంతరావు( 63 ) స్థానికంగా రాడ్ వెడ్డింగ్ పనులు చేస్తూ కుటుంబానికి సహాయపడుతూ ఉంటాడు. ఇతనికి భార్య కృష్ణవేణి ( 58), కుమార్తెలు స్వర్ణలత గౌర్లి( 38), సింగరాజు అనురాధ (32) ఉన్నారు. కుమారుడు మోహన్ దాస్ ఐదేళ్ళ క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో హనుమంతరావు జై భారత్ నగర్ సమీపంలో అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని స్థానికులు గుర్తించి కుటుంబీకులకు తెలియజేశారు. అక్కడకి చేరుకున్న కుటుంబ సభ్యులు అతడిని గమనించి కొనఊపిరితో ఉండడంతో 108కి సమాచారం అందించారు. 108 సిబ్బంది అక్కడికి చేరుకునే లోపే హనుమంతరావు మృతి చెందినట్లు మృతి చెందారు. సమాచారం అందుకున్న కంచరపాలెం సీఐ చంద్రశేఖర్, ఎస్సై సమీర్ సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం సహాయంతో వివరాలు సేకరించారు. తెల్లవారుజామున మూడు గంటల సమయంలో హనుమంతరావు ఇంటి నుండి బయటకు వెళ్లినట్టు కుటుంబ సభ్యులు చెప్తున్నారు. బర్మా క్యాంపు లోని ఓ వృద్ధురాలు ఇంట్లోకి హనుమంతరావు చొరబడగా అక్కడివారు గమనించి అతడిని పట్టుకొని వివస్త్రం చేసి కరెంటు స్తంభానికి కాళ్లు చేతులు కట్టేసి కొట్టు వేయడంతో మృతి చెందినట్టు వారు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి ఒకరిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నట్టు తెలిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురికి తరలించారు. సీఐ చంద్రశేఖర్ నేతృత్వంలో కంచరపాలెం ఎస్సై సమీర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**అల్లూరి జిల్లా ఎస్పీ ఎదుట వివిధ కేడర్ లో ఉన్న**

# 10 మంది మావోయిస్టులు లొంగుబాటు

(7వ పేజీ నుంచి తరువాయి)

సత్ఫలితాలను ఇస్తుందన్నారు.ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలతో గిరిజన ప్రజలకు పోలీసులు చేరువ అవుతున్నారన్నారు. మావోయిస్టులు అందరూ జనజీవన స్రవంతిలోకి వచ్చి ప్రశాంత జీవితం కుటుంబ సభ్యులతో గడపాలని ప్రభుత్వం కల్పించే రాయితీలు అందిస్తామని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పిలుపు నిచ్చారు.

## ంమండల కేంద్రంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ప్రదర్శన





ముంచంగిపుట్టు మార్చి 28(ప్రభాతవార్త)::

పాస్టర్ ప్రవీణ్ ప గడల ఆత్మకు శాంతి చేకూరాలని మండల ఇమ్మానియేలు పాస్టర్స్ ఫెలోషిప్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో హెూలీ మైదానంలో కొవ్వొత్తుల శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ కొవ్వొత్తులు ర్యాలీలో పలువురు పాస్టర్లు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల కుజగిన సంఘటన హత్య లేక రోడ్డు ప్రమాదంలో మరణించారా అనేదాని పై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేసి క్రైస్తవులకు న్యాయం చేకూర్చలని కొ రారు. రాష్ట్రంలో క్రైస్తవుల పట్ల క్రైస్తవ సంఘాల పట్ల దాడులు జరగకుండా ప్రభుత్వాలు ప్రత్యేకమైన చట్టాలు ఏర్పాటుచేసి క్రైస్తవుల్ని కాపాడాలని వారు కోరారు. అదేవిధంగా ప్రవీణ్ పగడాల కుటుంబాన్ని ప్రభుత్వం న్యాయం చేకూర్చాలన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల కుటుంబానికి అల్లూరి సీతారామరాజు జిల్లా మారుమూల ముంచం గి పుట్టు మండల క్రైస్తవులు సానుభూతి తెలుపుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమంలో మండల పాస్టర్లు కే మోహన్ ఏం సురేష్ వై బర్నబాస్ కే అర్జున్ జి రత్నమని. జి సుభాష్ కే రాందాస్ మండి అనిల్ తోపాటు క్రైస్తవ సోదరి సోదరులు పాల్గొన్నారు.



విజయవాడలో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ,చైర్మన్ సుధీర్ల ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి సివిల్ సప్లై కార్పొరేషన్ బోర్డు సమావేశంలో పాల్గొన్న కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

## ప్రజా చైతన్య యాత్రలో వెలువడిన సమస్యలు పరిష్కారానికి తహసిల్దార్ కార్యాలయం ముట్టడి.....

**సిపిఎం మండల కార్యదర్శి త్రినాథ్ ఆధ్వర్యంలో. భారీ ర్యాలీ, నిరసన........**

ముంచంగిపుట్టు మార్చి 28(ప్రభాత వార్త):::

రాష్ట్ర సిపిఎం పార్టీ కమిటీ పిలుపుమేర ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా మండలంలోని 13 పంచాయతీలలోని 106 గ్రామాలలో పార్టీ మండల కమిటీ సభ్యులతో నిర్వహించి ప్రజా సమస్యలను వెలిక్కి తీశామన్నారు. వెలవడిన సమస్యలను పరిష్కారమైయ్యే చర్యల్లో భాగంగా శుక్రవారం మండల మెజిస్ట్రేట్ తహసిల్దార్ కార్యాలయం వద్ద పలు గ్రామాల నుండి కదలి వచ్చిన ప్రభంజనంతో జడ్పీ గెస్ట్ హౌస్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు పీఎం జన్మన్ గృహాల కు 10 లక్షలు మంజూరు చేయాలని, పి ఎం ఏ వై 2.0 పథకంలో అర్హులైన లబ్ధిదారులందరినీ 10 లక్షలు కేటాయించి గృహాలు మంజూరు చేయాలని ప్రధాన డిమాండ్ తో ర్యాలీ నిర్వహించారు. కార్యాలయ ప్రాంగణంలో సంస్కారం పరిష్కరమయ్యే విధంగా నినాదాలు నిరసన తెలిపారు. మండల తహసీల్దార్ నర్సమ్మ, ఇన్చార్జి ఎంపీడీవో సూర్యనారాయణ, హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను సమస్యల తో కూడిన వినతి పత్రాలు సమర్పించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ పీఎం జన్మన్ గృహాల బిల్లులు మంజూరుకు హౌసింగ్ శాఖ, సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు డబ్బులు వసూలు పై ఆగ్రహం వ్యక్తపరుస్తూ లంచాలను పాల్పడిన వారిని శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని ప్రతి లబ్ధిదారు బిల్లు మంజూరుకు ఐదు నుండి పదివేలు వసూలు చేస్తున్నారని , రాజకీయ నాయకులు ఆసరా తీసుకొని ప్రోత్సహిస్తున్నారన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1. శ్రీమతి జుబేదా బేగం, భర్త: మస్తాన్ వలీ, డి.నెం. 31-17-7/5, సూర్య అపార్ట్మెంట్స్, ముస్తాఫా సెంటర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046 (ఋణగ్రహీత).
2. శ్రీ మస్తాన్ వలీ షేక్, తండ్రి: షేక్ మస్తాన్, డి.నెం. 31-17-7/5, సూర్య అపార్ట్మెంట్స్, ముస్తాఫా సెంటర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046 (ఋణగ్రహీత).
3. శ్రీ సత్తి సోమి రెడ్డి, తండ్రి: సత్తి వీరా రెడ్డి, డి.నెం. 31-58-4, ఫేజ్-7, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046 (హామీదారు).

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, కూర్మన్నపాలెం బ్రాంచ్ నుండి శ్రీమతి జుబేదా బేగం మరియు శ్రీ మస్తాన్ వలీ షేక్ గార్లు పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
| --- | --- | --- | --- |
| హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 2991619000098 | రూ.12,19,000/- తేది: 26.04.2016 | రూ. 9,77,898.00 | 9.1% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 15.12.2023 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 9,77,898.00 (అక్షరాల తొమ్మిది లక్షల డబ్బై ఏడు వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధించబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

విశాఖపట్నం, గాజువాక ఎస్ఆర్ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, కూర్మన్నపాలెం రెవెన్యూ గ్రామం, డోర్ నెం: 31-17-7/5, జిరాయతీ పట్టా నెం. 2516, ఎస్.నెం. 118/2, ప్లాట్ నెం 30 సందు మొత్తం 257.27 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 1/6వ వాటా 42.87 చ॥గ॥ లేదా 35.844 చ॥మీ॥ స్థలంతో "శ్రీ సూర్య నిలయం" రెండవ అంతస్తులో 900 చ॥అ॥ ప్లింత్ ఏరియా గల ఫ్లాట్ నెం.S-1. హద్దులు: తూర్పు: షేక్ ఇమామ్ కు చెందిన ఆస్తి, దక్షిణం: కోలేటి వీరాచారికు చెందిన ఆస్తి, పడమర: 15 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం. 29. టైటిల్ హోల్డర్ : శ్రీమతి జుబేదా బేగం మరియు శ్రీ మస్తాన్ వలీ షేక్.

తేది: 27-03-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# కేన్సర్‌కు ఉచిత పరీక్షలు

## సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచన:




పాడేరు,మార్చ్28,ప్రభాతవార్త:

విశాఖపట్నం లోని హెచ్ సి జి కేన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ నాల్గవ తేదీ శుక్రవారం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం దగ్గర ఉచితంగా నిర్వహించనున్న కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు కేన్సర్ అనుమానిత ప్రజలు ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ హెచ్ సి జి కేన్సర్ సెంటర్ రూపొందించిన గోడ పత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ సి జి కేన్సర్ సెంటర్ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఆ రోజు ప్రముఖ వ్యక్తులతో కేన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహిస్తారని, ఆ సదస్సుకు హాజరై కేన్సర్ గూర్చి అవగాహన పెంచుకోవాలని, అదేవిధంగా అనుమానితులు అక్కడ నిర్వహించే రొమ్ము, గర్భాశయ కేన్సర్లకు ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ ఓ కె. పద్మలత, స్థానిక సర్పంచ్ కె. ఉషారాణి, హెచ్ సి జి కేన్సర్ సెంటర్ మార్కెటింగ్ హెడ్ ధనుంజయ రావు, ఆపరేషన్ హెడ్ స్వాతిక్, శ్రీ మోదకొండమ్మ ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష 42 వేల 470 రూపాయలు విలువచేసే 720 బాటిళ్ల అక్రమ మద్యం పట్టివేత.....

**అక్రమమద్యాన్ని సీజ్ చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్న ముంచంగిపుట్టు పోలీసులు**

**అక్రమమద్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవు.... ముంచంగిపుట్టు ఎస్సై జె. రామకృష్ణ......**



ముంచంగిపుట్టు మార్చి 28(ప్రభాతవార్త)::

మాకవరం గ్రామంలో ఓ కిరాణా షాపులో అక్రమ మద్యాన్ని ముంచంగిపుట్టు పోలీసులు పట్టుకున్నారు. అందుకు సంబంధించి ముంచంగిపుట్టు ఎస్సై జె రామకృష్ణ అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం మాకవరం పంచాయతీ కేంద్రంలో ఉన్న ఓ కిరాణా దుకాణంలో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుపుతున్నట్లు పక్కా సమాచారం రావడంతో తోటి సిబ్బందితో కిరాణా షాపును తనిఖీ చేయగా 1, లక్ష 42వేల 470 రూపాయలు విలువచేసే వివిధ రకాల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని ముంచంగి పుట్టు ఎస్సై జె రామకృష్ణ తెలిపారు. షాపును తనిఖీ చేసే సమయంలో షాపులో ఉన్న మాకవరం గ్రామానికి చెందిన పాంగి. మహేష్ బాబు ను అదుపులోకి తీసుకోవడం జరిగిందని, పట్టుబడిన మద్యం వివరాలు కింగ్ ఫిషర్ బీరు 20 బాక్సులు, షార్ట్ విస్కీ 5 బాక్సులు, సిల్వర్ స్ట్రిప్స్ 1 బాక్సు, రాయల్ స్టాగ్ 1 బాక్సు, ఏసీ బ్లాక్ 1 బాక్సు ఇలా మొత్తం 30 బాక్సుల్లో720 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దర్యాప్తులో ఇంకెవరైనా నిందితులు ఉన్నట్లు తేలితే వారి పైన కూడా కేసులు నమోదు చేస్తామని, చట్ట వ్యతిరేకంగా ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించిన అక్రమ మద్యాన్ని విక్రయించిన అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై జె రామకృష్ణ తెలిపారు.

## భార్య హత్య కేసులో భర్తకు యావజ్జీవ కారాగార శిక్ష

ఆనందపురం, మార్చి 28, ప్రభాతవార్త:

ఆనందపురం మండలంలోని మామిడిలోవ పంచాయతీ దబ్బందలో 13 ఏళ్ల క్రితం జరిగిన భార్యను హత్య చేసిన కేసులో భర్తకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ శుక్రవారం గాజువాక కోర్టు తీర్పునిచ్చింది. ఆనందపురం సిఐ వాసునాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దబ్బంద గ్రామానికి చెందిన పాపాన సోమేశ్వర తో పాపాన సోమనాయుడుకి వివాహం జరగగా వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా వరకట్నం కోసం నిత్యం భార్యను సోమ నాయుడు వేదించేవాడు. ఈ నేపథ్యంలో 2012 డిసెంబర్ 10న సోము నాయుడు తన భార్య అయిన సోమేశ్వరుని ఇంటిలో గల మంచానికి కట్టివేసి కిరోసిన్ పోసి కాల్చివేశాడు. తీవ్ర గాయాలతో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు చికిత్స కోసం కేజీహెచ్ కు తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు సోమేశ్వరి మృతి చెందింది. ఈ మేరకు ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జ్ షీట్ ను దాఖలు చేశారు. ఈ మేరకు కేసు పూర్వా పరాలను పరిశీలించిన గాజువాక 13వ ఏ డి జె కోర్టు జడ్జి జి.షణ్ముఖరావు నిందితుడు పాపాన సోమనాయుడుకు యావజ్జీవ కారాగార శిక్ష మూడు లక్షల జరిమానా విధించారు. ఆ మొత్తాన్ని బాధిత కుటుంబానికి అందజేయాలని ఆ తీర్పులో పేర్కొన్నారు. కేసులో బలంగా వాదన వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.పావని ఏఎస్ఐ కే. సత్యనారాయణ ఆనందపురం కానిస్టేబుల్ ఈశ్వరరావులను అభినందించారు. కాగా ఇదే కేసులో నిందితులగా ఉన్న మృతురాలి అత్త, మామలైన సింహాచలం, రామునాయుడు లను నిర్దోషలగా నిర్ధారించి కోర్టు విడిచిపెట్టింది.


కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1. M/s గౌతమ్ ఎంటర్ప్రైజెస్, డి.నెం. 39-17-2/4, మాధవధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
2. శ్రీ బి. రమణ మూర్తి, ఫ్లాట్ నెం. 202, లతా రెసిడెన్సీ, యంఎస్ఆర్ పార్క్ దగ్గర, మాధవధార, విశాఖపట్నం.
3. శ్రీ బి. సురేష్ కుమార్, ఫ్లాట్ నెం. 202, లతా రెసిడెన్సీ, యంఎస్ఆర్ పార్క్ దగ్గర, మాధవధార, విశాఖపట్నం
4. శ్రీ బలగ సూర్యనారాయణ, 39-17-2/27, మాధవస్వామి కళ్యాణమండపం దగ్గర, మాధవధార, విశాఖపట్నం

డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, విశాఖపట్నం మురళీనగర్ బ్రాంచ్ నుండి M/s గౌతమ్ ఎంటర్ప్రైజెస్, శ్రీ బి. రమణ మూర్తి, శ్రీ బి. సురేష్ కుమార్, శ్రీ బలగ సూర్యనారాయణ గార్లు పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ఈ తేది నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం | వడ్డీ రేటు |
| --- | --- | --- | --- |
| MSME-OD/OCC అకౌంట్ నెం. 2958261010199 | రూ. 10,00,000.00/- తేది: 07-05-2016 | రూ.10,51,326.62 | 11.25% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 17-02-2025న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 10,51,326.62 (అక్షరాల పది లక్షల యాభై ఒక్క వెయ్యి మూడు వందల ఇరవై ఆరు రూపాయలు మరియు అరవై రెండు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధించబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

అసెట్ ఐడి: 400008226856: విశాఖపట్నం జిల్లా, ద్వారకానగర్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, మాధవధార గ్రామం, యస్.నెం. 28/1A1/1C లో మొత్తం 226 చ॥గ॥ లేదా 188.965 చ॥మీ॥ల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 37.66 చ॥గ॥ లేదా 31.48 చ॥మీ॥ల స్థలం వాటాతో "లత రెసిడెన్సీ" రెండవ అంతస్తులో 925 చ॥అ॥ ప్లింత్ ఏరియా (ఉమ్మడి ఏరియా మరియు బాల్కనీలు కలుపుకొని) మరియు గ్రౌండ్ ఫ్లోర్లోని 60 చ॥అ॥ కారు పార్కింగ్ ఏరియా కలిగిన ఫ్లాట్ నెం. 202. మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు: ఆస్తికి మరియు టి. సూర్యనారాయణ ఆస్తి కి మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం: 30 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: వై. లక్ష్మి యొక్క ఇల్లు, ఉత్తరం: ససపల సీతారామయ్య యొక్క ఆస్తి. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.202 హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: మెట్లు & లిఫ్ట్ & ఉమ్మడి వరండా మరియు ఫ్లాట్ నెం. 201. టైటిల్ హోల్డర్: శ్రీ బలగ సూర్యనారాయణ & బలగ భారతి.

తేది: 24-03-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం 29 మార్చి 2025








# రైతులకు సకాలంలో విత్తనాలు అందించండి

## స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, మార్చి 28, ప్రభాతవార్త :

రైతులకు సకాలంలో అవసరమైన విత్తనాలు అందించాల్సిందిగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో అగ్రికల్చర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది తరువాత ఏరువాక ముహూర్తం ప్రారంభమయ్యే సమయానికి రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. నర్సీపట్నం ప్రాంతంలో ఆర్‌జెఎల్, సాంబ మసూరి వరి విత్తనాలను రైతులకు సరఫరా చేయాలని అగ్రికల్చర్ అధికారులను ఆదేశించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడినిచ్చే కొత్త రకాల విత్తనాలు ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో రైతులకు అవసరమైన ఆధునిక వ్యవసాయ యంత్రాలు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి వాటిపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం సమగ్ర శిక్ష అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని కేజీబీవీ జూనియర్ కళాశాలలకు నూతన భవనాల కొరకు సుమారు కోటి 20 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు తెలిపారు. మాకవరపాలెం, వేములపూడి, నాతవరం ప్రాంతాలలో ఏప్రిల్ మొదటి వారంలో భవనాలకు శంకుస్థాపన

తరువాయి 6లో..

# ద - డెక్ ని పరిశీలించిన వీఎంఆర్‌డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమీషనర్ శ్రీ కె ఎస్ విశ్వనాథన్‌లు



విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త

వి ఎం ఆర్ డి ఏ కార్యాలయానికి అభిముఖంగా త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ద-డెక్ మల్టి లెవల్ కార్ పార్కింగ్ భవనాన్ని వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమీషనర్ క్రె ఎస్ విశ్వనాథన్, IAS., లు పరిశీలించారు. గురువారం ఉదయం వారిద్దరూ కలిసి ద-డెక్ భవనం లోని అన్ని ఫ్లోర్ లు తిరిగి క్షేత్ర స్థాయిలో పనులు పరిశీలించారు. పార్కింగ్ కోసం కేటాయించిన ఫ్లోర్ లో పార్కింగ్ చేసే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవనం లోని కార్యాలయాలకు ఇచ్చే ఫ్లోర్ ల్లో కల్పించిన సదుపాయాలు పరిశీలించారు. నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేయాలనీ ఆదేశించారు.
ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు చేతుల మీదుగా దబిడెక్ భవనం

తరువాయి 6లో..

# జీఎస్టీ ఎగవేత కేసులో ప్రధాన జీఎస్టీ కన్సల్టెంట్ అరెస్టు

## రూ. 42.73 కోట్ల లావాదేవీల్లో రూ.6.51 కోట్ల జీఎస్టీ ఎగవేత




(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

జీఎస్టీ ఎగవేత కేసులో ఓ ప్రధాన జీఎస్టీ కన్సల్టెంట్ ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టి ఇంటెలిజెన్స్ (డిజిజిఐ), విశాఖ జోనల్ అధికారులు అరెస్టు చేశారు. సదరు వ్యక్తి రూ. 42.73 కోట్ల లావాదేవీల్లో ప్రభుత్వానికి రావలసిన రూ.6.51 కోట్ల జీఎస్టీ ఎగవేతకు పాల్పడినట్లు అధికారుల శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ప్రధాన జీఎస్టీ ఎగవేత కేసు దర్యాప్తులో రాష్ట్రంలోని విజయవాడకు చెందిన జీఎస్టీ కన్సల్టెంట్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా, బోగస్ ఇన్వాయిస్లను ఉత్పత్తి చేయడంలో ఉపయోగించడంలో నిందితుడు కీలకపాత్ర పోషించినట్టు అధికారులు తెలిపారు. సరుకుల అమ్మకం కొనుగోలు లావాదేవీల్లో విలువ రూ. 42.73 కోట్లు జరిగినట్టు వెల్లడించారు. వీటిలో నిందితుడు మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడుతూ పన్ను ఎగవేతకు పాల్పడినట్టు తెలిపారు. మొత్తంగా గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (జిఎస్టి) లో 6.51 కోట్లు ఎగవేసినట్టు గుర్తించి అరెస్టు చేసినట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర శిక్షణా తరగతులు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...




ఎలమంచిలి, మార్చ్ 28, ప్రభాతవార్త:

నియోజకవర్గం రాంబిల్లి మండలం లారెన్స్ కంపెనీ లో ట్రైనింగ్ స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఎలమంచిలి, రాంబిల్లి, సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర గా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించడానికి అందరూ సహకరించాలని అన్నారు. వివిధ శాఖల అధికారుల తో కలిసి పరిసరాలలో పరిశుభ్రతపై అనంతరం గ్రామంలో ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మొక్కలు పెంచడం వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ వస్తుందని అన్నారు. గ్రామాలలో కాలువలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జాహ్నవి,డిపిఓ శిరీష రాణి, ప్రభుత్వ అధికారులు ,సర్పంచులు పాల్గొన్నారు

# అధికారులు, ఉత్సవ కమిటీ సమన్వయంతో మోదకొండమ్మ జాతర ఘనంగా నిర్వహించాలి

**ఉత్సవ0 విజయవంతానికి వివిధ కోర్ కమిటీల ఏర్పాటు:**
**మే 11,12,13 తేదీలలో శ్రీ మోదకొండమ్మ ఉత్సవాలు:**
**జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:**




పాడేరు,మార్చ్28,ప్రభాతవార్త:

అధికారులు, ఉత్సవ కమిటీ పరస్పర సహాయ సహకారాలతో శ్రీ మోదకొండమ్మ గిరిజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన శ్రీ మోదకొండమ్మ ఉత్సవాలపై మొదటి దఫా సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే నెల 11,12,13 తేదీలలో నిర్వహించ నున్న శ్రీ మోదకొండమ్మ ఉత్సవాలు విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జిల్లా పేరు ప్రతిష్టలు పెంపొందించేందుకు ఉత్సవాలు వేదికగా నిలవాలని కోరారు. భక్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత, ఆధ్యాత్మిక వాతావరణ0లో ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధ0గా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేవ్పట్టాలన్నారు. శ్రీ మోదకొండమ్మ ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడానికి, గతంలో గుర్తించిన లోపాలు అధిగమించడానికి వీలుగా వివిధ కోర్ కమిటీలను ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకటించారు. కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు ముందుగానే ఏ సమయంలో

తరువాయి 6లో..

# చారిత్రక మైలురాయిని అధిగమించిన విశాఖపట్నం పోర్టు



విశాఖపట్నం, మార్చి 28 ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు 91 ఏళ్ల ప్రస్థానంలో మరో చారిత్రక మైలురాయిని అధిగమించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 361 రోజుల్లోనే ఇప్పటివరకు అత్యధిక సరుకును రవాణా చేసిన ఘనతను నమోదు చేసింది. 27 మార్చి 2025 నాటికి, పోర్టు 81.28 మిలియన్ మెట్రిక్ టన్నులు సరుకు హ్యాండ్లింగ్ చేసి, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 366 రోజుల్లో సాధించిన 81.09 ఎం ఎం టి రికార్డును అధిగమించింది. ఈ విజయం పోర్ట్ సిబ్బంది నిరంతర కృషి, పోర్టు వినియోగదారులు, వాణిజ్య భాగస్వాముల నిరంతర మద్దతు, నూతనంగా అభివృద్ధి చేసిన సాంకేతిక సదుపాయాల కారణంగా సాధ్యమైంది. ఈ విజయాన్ని సాధించినందుకు సిబ్బంది, వాటాదారులు, వాణిజ్య భాగస్వాములను పోర్ట్ చైర్‌పర్సన్ డా. ఎం. అంగముత్తు,

తరువాయి 6లో..

# గీతం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వనసంరక్షణ



విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్, మెకానికల్ విభాగం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో వన సంరక్షణ కార్యక్రమాన్ని పోతుల మల్లయ్య పాలెం లో శుక్రవారం నిర్వహించారు. ఈ ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ

తరువాయి 6లో..

# అంగరంగ వైభవంగా నూకాలమ్మ ఉత్సవం

## కుటుంబ సమేతంగా పాల్గొన్న స్పీకర్ అయ్యన్న





నర్సీపట్నం (అనకాపల్లి), మార్చి 28, ప్రభాత వార్త :

శ్రీ నూకాలమ్మ తల్లి పండుగ మహోత్సవాలు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. నర్సీపట్నం అబిద్ సెంటర్‌లో వేంచేసి ఉన్న నూకాలమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి నుండి భక్తులు, మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు కమిటీ వారు ప్రసాద వితరణ నిర్వహించారు. నూకాంబిక యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ జరిగింది. మధ్యాహ్నం 4 గంటల నుండి లచ్చపాత్రుడు ఇంటి వద్ద నుండి ప్రారంభమైన శోభాయాత్ర చాకలి వీధి, కుమ్మర వీధి, కృష్ణ బజార్, ఐదు రోడ్ల జంక్షన్, కోమట వీధి మీదుగా నూకాంబిక ఆలయం వరకు అంగరంగ వైభవంగా సాగింది. అనంతరం ఆలయంలో చింతకాయల విజయ్, చింతకాయల రాజేష్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి తో కలిసి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. సాంప్రదాయ సన్నాయి మేళం, కాంతార, గోపాల గోపాల, మూడు ట్రూపుల కోలాటం, చిడతలు, మహిళా తీన్మార్ డప్పులు డ్యాన్సులతో వేడుకలు వైభవంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల రాజేష్, టిడిపి కార్యకర్తలు, భక్తులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు..

**పట్టుబడిన ఇన్ చార్జ్ ఆర్ఐ కన్నబాబు.. కేసు నమోదు.!**




నక్కపల్లి, ప్రభాతవార్త (అనకాపల్లి జిల్లా)

అనకాపల్లి జిల్లా నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న ఎం. కన్నబాబు లంచం తీసుకుంటూ శుక్రవారం ఉదయం ఎసిబికి చిక్కారు. అందుకు సంబంధించిన వివరాలను ఎసిబి డి.ఎస్.పి ఎం రమ్య స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డీజీ అతుల్ సింగ్ ఆదేశాల మేరకు ఫిర్యాదులు వచ్చిన సందర్భాన్ని బట్టి ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా మండలానికి చెందిన ఒక రైతు వ్యవసాయ బోర్ కనెక్షన్ కోసం తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఇన్ చార్జ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా ఉన్న ఎం. కన్నబాబు అనే వ్యక్తి మూడు అప్లికేషన్లకు సంబంధించి 15 వేల రూపాయలు అడిగారని ఏసీబీ కార్యాలయాన్ని ఆ రైతు రెండు రోజుల క్రితం సంప్రదించిన మీదట దాడులు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఒక్కొక్క ఫైల్ కు 5000 అడిగిన కన్నబాబు మూడు ఫైళ్ళకు కలిసి 12000 రూపాయలు ఇచ్చేందుకు ఆ రైతు సిద్ధం అవ్వడం ఆ డబ్బులు చెల్లిస్తుండగా నిఘా పెట్టి శనివారం ఉదయం ఆ 12 వేల రూపాయలు తీసుకుంటుండగా పట్టుకోవడం జరిగిందని ఆమె చెప్పారు. పట్టుబడిన కన్నబాబును విచారణ అనంతరం శనివారం కోర్టులో ప్రవేశ పెట్టడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో ఏసీబీ దాడులు పెంచడం జరిగిందని ఎవరికి అన్యాయం జరిగిందని ఫిర్యాదు వస్తే వాటిపై నిఘా ఏర్పాటు చేసి దాడులు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఫిర్యాదు వచ్చిన మరుక్షణం స్పందించడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రచారాలు

తరువాయి 6లో..

# పరిశ్రమలు నెలకొల్పేందుకు పక్కా ప్రణాళికలతో రండి..

- డీఐఈపీసీ సమావేశంలో ఔత్సాహికులకు కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపు
- రూ.23,870 కోట్లతో నాబార్డు "పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2025-26 విడుదల



విశాఖపట్నం, మార్చి 28 ప్రభాతవార్త

చిన్నచిన్న యూనిట్ల రూపంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు పారిశ్రామిక ఔత్సాహికులు పక్కా ప్రణాళికలతో రావాలని, వారికి అన్ని విధాలుగా పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఇప్పటికే పరిశ్రమలు నిర్వహిస్తున్న వారు సాంకేతిక సహాయం, నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరకు ప్రతిపాదనలు పంపిస్తే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే వారికి అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా సూచించారు. 2025-26 వార్షిక ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని ఔత్సాహికులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, వీలైనన్ని పారిశ్రామిక యూనిట్లు నెలకొల్పాలని పేర్కొన్నారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో అధికారులు పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని చెప్పారు. వనరులను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గాజువాక, ఆటోనగర్ వద్ద గల రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్.వో.బి.), పెదగంట్యాడ, అగనంపూడి, ఆటోనగర్లలో ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, పీఎం విశ్వకర్మ యోజన పథకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణాలకు, పరిశ్రమల నిర్వహణకు అవసరమైన నీటి వనరులను సమకూర్చాలని, సౌసైటీ భవనాల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. భూ సేకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ అంశాల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సెక్టార్ల ఏర్పాటులో

# అల్లూరి జిల్లా ఎస్పీ ఎదుట వివిధ కేడర్ లో ఉన్న 10 మంది మావోయిస్టులు లొంగుబాటు:

**మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలి: జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్:**



పాడేరు,మార్చ్29,ప్రభాతవార్త:

సీపీఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు విసిగిపోయి మావోయిస్టు పార్టీకి చెందిన 10 మంది వివిధ స్థాయిలో ఉన్న సభ్యులు అలాగే 8లక్షలు రివార్డు ఉన్న మావోయిస్ట్ అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్,అడిషనల్ ఎస్పీ(ఆపరేషన్) జగదీష్ ఆడహల్లీ ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారు. ఈ సందర్భంగా పాడేరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లొంగిపోయిన మావోయిస్టుల వివరాలను ఎస్పీ అమిత్ బర్దర్ వివరించారు. మావోయిస్ట్ పార్టీ డిప్యూటీ కమాండర్ హెూదాలో ఉన్న కడితి మంగాలు(30) ఏరియా కమిటీ సభ్యురాలు కొవ్వసి సుక్కి అలియాస్ T+E(22) ప్రొటెక్షన్ టీమ్ కమాండర్ సోడీకోసా(31),డిప్యూటీ కమాండర్ సోడీ రాజు అలియాస్ రాజా(30),మడకం బొజ్జ అలియాస్ కిక్కిరిసి బొజ్జ(50), మిలీషియా సభ్యురాలు ముచ్చికి గంగ అలియాస్ పొజ్జా (26), మిలీషియా కమాండర్ బాడిస భీమయ్య అలియాస్ భీమా (30),మావోయిస్ట్ సిఎన్ ఎం సభ్యుడు కురసం నాగరాజు(23),సౌత్ బస్టర్ డివిజన్ డీ కే ఎస్ జెడ్ సి కులుముల రామ(15) సౌత్ బస్టర్ డివిజన్ డీ కే ఎస్ జెడ్ సికడీతి రామ(44) పై 8లక్షలు రీవార్డు ఉందని వీరంతా పలు సంఘటనల్లో పాల్గొని ఉన్నారన్నారని ఎస్పీ అమిత్ బర్దర్ వివరించారు. లొంగిపోయిన మావోయిస్ట్ కడీతి రామ (44) బీజాపూర్ జిల్లాలో మురికినార్ పోలీస్ క్యాంప్ పై జరిగిన దాడిలో 11 మంది పోలీసులు మరణించగా 49 ఆయుధాలను దోచుకున్న సంఘటనలో అలాగే లాహిరి గ్రామంలో ఎదురు కాల్పుల్లో 17 మంది భద్రతా సిబ్బంది మరణించిన సంఘటనలో 2011 లో అతను గ్రామంలో జరిగిన ఉదురు కాల్పుల్లో ఐదుగురు భద్రతా సిబ్బంది మరణించిన సంఘటనలో పాల్గొన్నాదని రామ పై 8 లక్షలు రీవార్డు ఉందన్నారు.లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు అందిస్తామని రీవార్డు ఉన్న వారికి రీవార్డు అందిస్తామని ఎస్పీ అన్నారు.
అల్లూరి జిల్లాలో పరివర్తన కార్యక్రమం

తరువాయి 6లో..

## 50వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

మాధవధార : మార్చి 28 ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు మురళి నగర్ స్కేటింగ్ పార్క్,బృందావనం పార్క్ లో సుమారు 53.35 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని పార్కులను సుందరంగా తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. ఉత్తర నియోజకవర్గంలో రానున్న రోజులలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మాధవధార భజన కళాకారులకు సామాజిక భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్,నార్త్ జనసేన ఇంచార్జ్ పసుపులేటి ఉషా కిరణ్ 50వ వార్డు టీడీపీ అధ్యక్షులు ...

## కరూర్ వైశ్యా బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

విశాఖపట్నం: మార్చి 28 ప్రభాతవార్త



కరూర్ వైశ్యా బ్యాంక్ (కేవీబీ) విశాఖ నగరంలో నూతన శాఖను ప్రారంభించింది. ముఖ్యఅతిథిగా ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యా దేవి పాల్గొని కేవీబీ నూతన శాఖ ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత వాసులకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, బ్యాంక్ 46 శాఖలను ఏర్పాటు చేసింది, దేశంలో ఇటీవల విభిన్న తరహా బ్యాంకింగ్ సేవలు అందించే శాఖను అందుబాటులోకి తీసుకొచ్చింది, మొత్తం బ్యాంకు శాఖ సంఖ్య 888 కి పెరిగిందని తెలిపారు. ...

## కేంద్రంలో ఓబీసీలకి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

ఓబీసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్ డిమాండ్

విశాఖపట్నం (ప్రభాతవార్త) మార్చి 28



దేశంలో 52 శాతం జనాభా కలిగి ఉన్నటువంటి ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రి ఏర్పాటు చేయాలని డీసిస్ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఓబీసీ బిల్లును ప్రవేశపెట్టాలని అఖిలభారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. ...

## సామయ్యవలసలో మంచినీటి ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ.

పద్మనాభం, మార్చి 28, ప్రభాతవార్త :



మండలంలో పొండ్రంగి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సామయ్యవలస గ్రామంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో లక్షలది రూపాయలతో నిర్మించనున్న మంచినీటి ట్యాంకు, ఇంటింటి కుళాయిలు ఏర్పాటుకు శుక్రవారం గ్రామ టీడీపీ నాయకుడు కె.రామారావు భూమిపూజ చేశారు. ...

## రాజమండ్రిలో హత్యకు గురైన పాస్టర్ ప్రవీణకు న్యాయం జరగాలి.

పద్మనాభం,మార్చి 28, ప్రభాతవార్త :



ఇటీవల రాజమండ్రిలో హత్యకు గురైన పాస్టర్ పగడాల ప్రవీణకు న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ పద్మనాభం మండల కాస్పెల్ ప్రాంగణంలో శుక్రవారం పద్మనాభం మండల పాస్టర్లు నిరసన వ్యక్తం చేశారు. ...

## చిన్నాపురం గ్రామ ప్రజలకు మంచినీటి సమస్య తీరేదెపుడు..

పద్మనాభం, మార్చి 28, ప్రభాతవార్త :





మండలంలో చిన్నాపురం గ్రామానికి మంచినీటి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు,అధికారులు,ప్రజాప్రతినిధులు విఫలమయ్యారు. ...

## ఆత్మహత్యకు పాల్పడిన ప్రేమికులు ఉరిపోసుకొని మృతి

గాజువాక,మార్చి 28,ప్రభాతవార్త:



ఇద్దరుప్రేమికులు ఆత్మహత్యకు పాల్పడ్డారు,ఫ్యాన్ హుక్ కు చీరతో ఉరిపోసుకొని మృతి చెందారు. ...

## ఏప్రిల్ 1వ తేదీన పదో తరగతి సాంఘిక శాస్త్ర పరీక్ష

అరిలోవ, మార్చి 28, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. పదో తరగతి పరీక్షలు ప్రారంభం కాకముందే జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ...

## దేశంలో మీడియా కమిషన్ ఏర్పాటుకు స్వాగతిస్తాం..

భారతీయ జర్నలిస్టు ప్రధాన మానికొండ చలపతిరావు - అంబరాన్ని తాకిన జర్నలిస్టుల ఉగాది సంబరాలు. మహిళలకు చీరలు... పిల్లలకు బహుమతులు - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు... పంచాంగ శ్రవణం

దాబాగా ర్డెన్స్.. మార్చి 28 ప్రభాతవార్త



జర్నలిస్టుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం మీడియా కమిషన్ ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకరించడం పట్ల ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. ...

జర్నలిస్టు ప్రధాత మానికొండ

భారతీయ జర్నలిజంలో మానికొండ చలపతి రావు ప్రధాతగా నిలిచారని ...

## గీతం ప్రవేశపరీక్ష "గ్యాట్"కు అనూహ్య స్పందన

విశాఖపట్నం: మార్చి 28 ప్రభాతవార్త





గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, మేనేజ్మెంట్, సైన్స్, లా, నర్సింగ్, పారామెడికల్ కోర్సులలో ప్రవేశానికి నిర్వహిస్తున్న ఉమ్మడి ప్రవేశ పరీక్ష గీతం అడ్మిషన్ టెస్ట్ (గ్యాట్-2025) కు అనూహ్య స్పందన లభించింది. తొలి విడతగా మార్చి 28,29 తేదీలలో దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలలో ఎంపిక చేసిన 42 పట్టణాలలో ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నారు. శుక్రవారం తేది: 28-03-2025 ...

## అవంతిలో ఉత్సాహంగా "అవెన్సిస్ 2K25" యువజనోత్సవాలు

ప్రతిభ ఉంటే ఏదైనా సాధించవచ్చు అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం మార్చి 28 ప్రభాతవార్త

అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ( అటానమస్ ) తగరపువలస క్యాంపస్లో "అవెన్సిస్ 2K25" రెండు రోజులు పాటు జరగనున్న జాతీయ యువజన ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ...





## కదం తొక్కిన విశాఖ ఉక్కు కాంట్రాక్టు కార్మికులు

తొలగించిన కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధులలోకి తీసుకోవాలి బైక్ ర్యాలీతో స్టీల్ ప్లాంట్ కార్మికుల ధర్నా

గాజువాక,మార్చి 28,ప్రభాతవార్త :





విశాఖ ఉక్కుకర్మాగారంలో తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ ఉక్కు కార్మిక సంఘాలు భారీ ఎత్తున ధర్నా చేపట్టాయి. ...

## జూ పార్క్ లో కొత్త సభ్యులు...

జూలో జన్మించిన 14 అడవి కుక్క పిల్లలు, ఒక అడవి దున్న దూడ

ఆరిలోవ, మార్చి 28, ప్రభాతవార్త





ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో కొత్త సభ్యులతో కళకళలాడుతుంది. జూ పార్కులో 14 అడవి కుక్క / రేసు కుక్కల (డోల్ ) పిల్లలు, మరియు ఒక అడవి దున్న దూడ జన్మించిందని జూక్యూరేటర్ జి మంగమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ...

## వేసవిలో ప్రతీఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

గాజువాక,మార్చి28,ప్రభాతవార్త:



వేసవిలో ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని లేదంటే వడదెబ్బకు ప్రాణాలే పోయే అపాయం ఉందని 88వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు తెలిపారు. ...

## ప్రేమ పేరుతో యువకుడు మోసం

కేసు నమోదు చేసిన మల్కాపురం పోలీసులు

గాజువాక,మార్చి 28,ప్రభాతవార్త:

ఒ యువతిని గత మూడేళ్ళ నుండి ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి తీరా గర్భం దాల్చగానే ముఖం చాటేస్తుండటంతో మోసపోయాని గ్రహించిన ఆ యువతి శుక్రవారం మల్కాపురం పోలీసులను ఆశ్రయించింది. ...

## ఘనంగా సమత కళాశాలలో దిశ ఎం.సి.ఎస్ మీట్

జగదాంబ మార్చి 28 ప్రభాతవార్త



సమత కళాశాలలో దిశ ఎం.సి.ఎస్ మీట్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ...

## వివేకానంద సంస్థ మృతులకు ఘన నివాళి

జగదాంబ మార్చి 28 ప్రభాతవార్త



శ్రీ స్వామి వివేకానంద సంస్థ సభ్యులు, వివేకానంద సంస్థ వారు సంతాప సభ కార్యక్రమం నిర్వహించారు. ...

## ఘనంగా ప్రముఖ రచయిత "కొసనా వర్ధంతి"

జగదాంబ మార్చి 28 ప్రభాతవార్త





నేడు స్వర రంజని సభ్యులచే కొసనా 5వ వర్ధంతి శుక్రవారం ద్వారకా పౌర గ్రంథాలయంలో జరిగింది. ...

## అమ్మవారిని దర్శించుకున్న సిఐ 'రామకృష్ణ'



(నక్కపల్లి, ప్రభాతవార్త)

చరిత్ర గలిగిన మండలంలోని వేంపాడు లోకాలమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని ఎస్. రాయవరం సీఐ లద్దు రామకృష్ణ దర్శించుకున్నారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఎంపీటీసీ కుంచె మధు, టిడిపి నాయకులు పల్లా రాంబాబు తదితరులు ఉన్నారు.

## పల్లెల్లో నూకాలమ్మ జాతరకు ఘనంగా ఏర్పాట్లు..

### ఆకట్టుకుంటున్న విద్యుత్ అలంకరణలు.!

(నక్కపల్లి, ప్రభాతవార్త )



నూకాలమ్మ జాతర సందర్భంగా నక్కపల్లి పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున జాతర నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ నూకలమ్మ జాతర చూసేందుకు కుటుంబాల సైతం దూర ప్రాంతాల నుంచి గ్రామాలకు చేరుకున్నారు. ఎక్కడ చూసినా విద్యుత్ దీపాలంకరణలతో పల్లెలు కళకళలాడుతున్నాయి. శనివారం అమావాస్య కావడంతో అన్ని గ్రామాల్లో గరగలను ఊరేగిస్తూ అమ్మవారిని భక్తులు దర్శనాల కోసం సిద్ధం చేస్తున్నారు.

## బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దు



(నక్కపల్లి, మార్చి 28, ప్రభాతవార్త)

సమాజంలో ఏ ఒక్కరు బాల్య వివాహాలను ప్రోత్స హించవద్దని, ప్రోత్సహిస్తే నేరమని, ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని ఆ నివారణ కమిటీ నిర్వా హకులు లోవరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని చిన్నదొడ్డిగళ్ళు గ్రామంలో చైల్డ్ మ్యారేజ్ ఫౌండేషన్ పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏ ఏ వయసుల్లో వివాహాలు చేయాలి అనేది పూర్తిస్థాయిలో తెలియ జేశారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఏ ఒక్కరు బాల్య వివాహాలు జరిపించిన తక్షణమే ఎవరి దృష్టికి వచ్చిన 1098, 112 నెంబర్లకు తెలియజేయాలని వివరించారు, ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ చంద్రరావు, మాజీ సర్పంచ్ వెలగ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ తోపాటు మహిళా పోలీసులు, ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్త, మహిళా సమైక్య సభ్యురాలు తదితరులు ఉన్నారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి: "కొప్పిశెట్టి"

(నక్కపల్లి, ప్రభాతవార్త)



శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని మండలం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జయప్రదం చేయాలని మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జెండా ఎగురు వేసిన అనంతరం ఈ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామని చెప్పారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఈ కార్యక్రమం జరుగుతుందని ,దాన్ని దృష్టిలో ఉంచుకొని నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు , తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కొనాలకు ఘన నివాళులు.!



(నక్కపల్లి ,ప్రభాతవార్త)

మండలం లోని చీడిక గ్రామానికి చెందిన గిరిజన నాయకులు, వైస్సార్సీపీ తరపున స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్ పి టి సి అభ్యర్థి గా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయిన కొనాల శ్రీను మృతి పట్ల రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రామకృష్ణ సంతాపం వ్యక్తం చేశారు. శ్రీను మరణ వార్త తెలుసుకున్న ఆయన అక్కడకు చేరుకొని ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీను మరణం గిరిజన ప్రాంతంలో ఉన్న గిరిజనులకు తీరని లోటు అని రామకృష్ణ అన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ గండేపల్లి ప్రకాష్ రావు ఉన్నారు.

## రోడ్లు సౌకర్యం కల్పించాలని 16 కిలోమీటర్లు పాదయాత్ర

### ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ధర్నా

వి.మాడుగుల,మార్చ్ 28, ప్రభాతవార్త :



గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని శుక్రవారం16 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. శంకరం పంచాయతీ లోని అసంపూర్తిగా నిలిచి పోయిన గ్రామాలైన తాడి వలస.గోప్పూరు.రాయిపాలెం. రాజం పేట.వెలగలపాడు. కొత్తవలస.మామిడిపాలెం. గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కొత్తవలస తాడి వలస గెడ్డలపై రెండు బ్రిడ్జిలు నిర్మించాలని ఏడు గ్రామాలకు చెందిన వందలాది మంది ఆదివాసీ గిరిజనులు మహిళలు శ్రీపులపాలెం గోప్పూరు నుండి 16 కిలోమీటర్లు దూరం ఎంతో ఎండను లెక్క చేయకుండా పాదయాత్ర నిర్వహించి మాడుగుల ఎంపిడివో కార్యాలయం ఎదుట మొక్కాళ్ళపై కూర్చుని పవన్ కళ్యాణ్ బాబు మ్రొగామాలకు రోడ్డు సౌకర్యం కల్పించండి! అంటు చేతులు ఎత్తి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టి ఎంపిడిఓ కు వినతిపత్రం సమర్పించారు,వీరికి మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి బి వెంకన్న మండల కార్యదర్శి ఇరటనర సింహమూర్తి, కె భవాని, బిటి దోర పాదయాత్రలో పాల్గొన్నారు.

## పచ్చని పల్లెలను తయారు చేయడమే మన లక్ష్యం: ఎండిఓ "దెందుకూరి"



( నక్కపల్లి, ప్రభాతవార్త)

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ ప్రధాన లక్ష్యంగా పనిచేసినప్పుడే ప్రతి గ్రామం పచ్చగా కనిపిస్తుందని అలా కనిపించినప్పుడే ఆరోగ్యవంతమైన ప్రజలను చూడగలుగుతామని అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దానికోసం ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు తెలిపారు. రాష్ట్ర ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డిపిఓ శిరీష రాణి పర్యవేక్షణలో జిల్లా కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి సారథ్యంలో క్లాప్ మిత్ర, గ్రామ కార్యదర్శులకు శుక్రవారం ఎస్. రాయవరం మండలానికి చెందిన వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నక్కపల్లి చెత్త సంపద కేంద్రం వద్ద నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు గ్రామాల్లో ఏ విధంగా తడి పొడి చెత్తను సేకరించాలి తద్వారా సంపద కేంద్రానికి తీసుకొచ్చే విధంగా గ్రామాల్లో ప్రజలను అవగాహనపరిచేటట్లు ఎటువంటి చర్యలు తీసుకోవాలని విధివిధానాలపై పలు సూచనలు చేశారు. మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పల్లె ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, నక్కపల్లి సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం రాజు, నక్కపల్లి పంచాయతీ కార్యదర్శి మూర్తి, శిక్షణకు కో-ఆర్డినేటర్ గా వ్యవహరించిన నరసింహారావు, కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## నూకాంబిక అమ్మవారి ఆలయం కొత్త అమావాస్య జాతరకు సిద్ధం..



ఎలమంచిలి , మార్చ్ 28, ప్రభాతవార్త:

నేడు కొత్త అమావాస్య సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల నూకాంబిక అమ్మవారి ఆలయం ప్రత్యేక అలంకరణతో, విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎస్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. గ్రామ దేవత అయిన నూకాంబికా అమ్మవారికి కొత్త అమావాస్య జాతరకు మున్సిపాలిటీ పరిధిలో గల ప్రజలు చుట్టుపక్క గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఈ అమ్మవారిని దర్శించుకుంటారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు. అమ్మవారికి తెల్లవారుజామున రెండు గంటల నుండే పూజలు ప్రారంభిస్తారని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక క్యూ లైన్లు మజ్జిగ ప్యాకెట్లు ప్రసాదం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులైన మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా,కొటారు రాము, గంధం శివ, నగి రెడ్డి గణేష్ , ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన జాతర



(నక్కపల్లి, ప్రభాతవార్త )

ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా నెల రోజులు పాటు సాగిన జాతర శనివారం కొత్త అమావాస్య కావడంతో ఎప్పుడు ఆనవాయితీగా వస్తున్న ప్రకారం ముందు రోజే జాతర ముగుస్తుంది. ఆ మేరకు ఈ జాతర ఘనంగా ముగిసింది. వ్యాపారస్తులు వ్యాపారాలు ముగించుకొని వారి వారి గ్రామాలకు తరలి వెళ్లారు. జాతర చివరి రోజు కావడంతో పెద్దగా అలజడి కనిపించలేదు.

## నూకాంబిక అమ్మవారి జాతర సందర్భంగా గరగలు ఊరేగింపు..





ఎలమంచిలి ,మార్చ్ 28, ప్రభాతవార్త:

పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర సందర్భంగా శుక్రవారం అమ్మవారి ఆలయం వద్ద నుండి పట్టణంలో పలు వీధుల్లో గరగలు ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులోని భారీ స్థాయిలో మహిళలు గరగలు నెత్తిమీద పెట్టుకుని అమ్మవారిని తపిస్తూ పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా ధర్మవరం పాతవీధి మీదుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని ఆలయం వద్ద వల్ల చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన ఎస్ లక్ష్మీనారాయణ అమ్మవారి గరగన నెత్తిమీద పెట్టుకుని ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా, కొఠారి రాము, గంధం శివ, నాని, నాగు,భారీగా మహిళలు పాల్గొన్నారు..

## ఉపాధిహామీలో పంచ ప్రాధాన్యతాలు



మాకవరపాలెం మార్చి 28 ప్రభాతవార్త :

జాతీయ ఉపాధి హామీ పథకం కింద 2025-26 సంవత్సరంలో పంచ ప్రాధాన్యతాలు పనులు చేపట్టడం జరుగుతుందని జిల్లా డుమా పిడి పూర్ణిమ దేవి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మాకవరపాలెం 17వ సామాజి తనిఖీ గ్రామ సభకు విచ్చేసిన ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఏప్రిల్ నుంచి ఐదు అంశాలతో కూడిన పంచ ప్రాధాన్యతాలు అనే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. 1, పశువులకు మంచినీటి అందించేందుకు నీటి తొట్టెల నిర్మాణం 2, ప్రతి పంచాయతీలో 25 ఫారం ఫాండ్లు తవ్వడం 3, నీటిపారుదల శాఖ తో కలిసి పంట కాలువలు పూడిక తీయుట 4, అమృత సరోవర్ కార్యక్రమం ద్వారా చేపల చెరువులు తవ్వడం 5, ఉపాధి కూలీలకు రోజువారి 290-300 రూపాయలు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశాలలో తాటాకులతో షెడ్లు నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ఉపాధి కూలీలు వేసవి దృష్టిలో ఉంచుకొని ఉదయం 6 గంటల నుంచి పనులు ప్రారంభించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. 2024-25 సంవత్సరానికి గాను కోటి 20 లక్షల పని దినాలు కల్పించవలసి ఉండగా లక్ష్యానికి మించి కోటి 25 లక్షల పని దినాలు కల్పించడం జరిగిందన్నారు.2025-26 సంవత్సరానికి గాను కోటి 27 లక్షల కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు పూర్ణిమాదేవి తెలిపారు. ఉపాధి పథకంలో 100 రోజులు పనితనాలు పూర్తిచేసిన కుటుంబంలోని పిల్లలకు స్కిల్ డెవలప్మెంట్ లో ప్రభుత్వమే ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం ఉపాధి కల్పించే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుంది అన్నారు.

## పనులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

మాకవరపాలెం మార్చి 28 ప్రభాతవార్త :



ఉపాధి హామీ పథకంలో జరిగే పనులలో సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని డుమా పీడీ పూర్ణిమదేవి హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమయంలో 17వ సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. మాకూరపాలెం మండలంలోని 30 పంచాయతీలలో జరిగిన 2023-24 సంవత్సరానికి గాను సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డూమా పిడి పంచాయతీల వారీగా సామాజిక తనిఖీ బృందం సభ్యులు గుర్తించిన సమస్యలను పిడి సమక్షంలో చర్చించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు సాంకేతికపరమైన కొలతలు నిర్వహించడంలో ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నారంటూ ఒక దశలో పిడి ఆగ్రహం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని 30 పంచాయతీలలో జరిగిన అభివృద్ధి పనులపై సామాజి తనిఖీ బృందం సభ్యులు వారు తనిఖీలు గుర్తించిన తప్పులను ఎత్తిచూపారు. గ్రామస్థాయిలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి కూలీల హాజరపట్టి నిర్వహణలో తప్పులు దొర్లడం పట్ల కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్ ల పై ఆగ్రహం వ్యక్తపరిచారు. గ్రామస్థాయిలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు ఇంజనీర్ విభాగము నిబంధన లోబడి పని చేయాలని లేకుంటే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో విజిలెన్స్ విభాగం అధికారి నిర్మల, ఇంచార్జ్ ఏపీ డి చిన్నారావు, ఇంచార్జ్ ఎంపీడీవో సీతామహాలక్ష్మి 30 పంచాయతీలు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..



ఎలమంచిలి ,మార్చ్ 28, ప్రభాతవార్త:



నియోజవర్గంలోని రాంబిల్లి మండలం మామిడివాడ గ్రామ దేవత అయినశ్రీ శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ . ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు అమ్మవారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బద్ది మహేష్, ఎంపీటీసీ సన్యాసిరావు, మాజీ ఎంపీపీ దిన్ బాబు, మాజీ సర్పంచ్ చదరం సూరిబాబు, ఆకుల మంగరాజు , జనసేన టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూ - భారీగా ఎగబడిన లబ్ధిదారులు

మాకవరపాలెం మార్చి 28 ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రకటించిన రాయితీతో కూడిన కార్పొరేషన్ రుణాలకు వివిధ బ్యాంకుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మేరకు శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఇన్చార్జ్ ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలానికి వర్గాల చెందిన కార్పొరేషన్ సంబంధించి 90 యూనిట్లు మంజూరైనట్లు ఎంపీడీవో తెలిపారు. 90 యూనిట్లకు గాను 220 దరఖాస్తుదారులు హాజరైనట్లు ఇంటర్వ్యూలో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. వివిధ కార్పొరేషన్ రుణాలు కోసం దరఖాస్తులు చేసిన లబ్ధిదారులతో మండల పరిషత్తు కిక్కిరిసిపోయింది. మాకవరపాలెం మండలం చెందిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ సంబంధించిన బ్యాంక్ మేనేజర్లు సిబ్బంది హాజరై దరఖాస్తులు చేసిన లబ్ధిదారులకు ఇంటర్వ్యూ నిర్వహించారు.

## పార్కు ప్రారంభోత్సవం చేసిన గాజువాక ఎమ్మెల్యే పల్లా





అగనంపూడి ప్రభాత వార్త.

జీవీఎంసీ 79 వ వార్డు పరిధి అగనంపూడి గల్లవానిపాలెం శ్రీ షిరిడి సాయి నగర్ ఏరియాలో జన చైతన్య లేఔట్ లో 50 లక్షల రూపాయలతో వాకింగ్ ట్రాక్ మరియు ఓపెన్ జిమ్, చిన్నపిల్లల పార్క్ స్థానిక కార్పొరేటర్ గారి ఆధ్వర్యంలో గౌరవ శాసనసభ్యులు శ్రీ పల్లా శ్రీనివాస్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఇంకా ఈ వార్డులో చాలా పనులు చేయాల్సి ఉంది అని త్వరలో కే ఎస్ ఎన్ రెడ్డి నగర్ మరియు జనరల్ హాస్పటల్ రోడ్డు కాలువ నుండి కాలువ వరకు . బి.టి రోడ్డు నిర్మాణం చేపడతామని, అలాగే రైతు బజార్ ఏర్పాటు చేశా లా కృషి చేస్తాను, అని ఆయన హామీ ఇచ్చారు. ఈ పార్క్ పనులను వేగవంతంగా పూర్తి చేయించినందుకు, కార్పొరేటర్ రౌతు శ్రీనివాసు ను అబి నందించారు. అలాగే కార్పొరేటర్ శ్రీ రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ మన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ గారి సారథ్యంలో పనిచేయటం చాలా ఆనందంగా ఉందని, ఇంకా ఆయన సారథ్యంలో వార్డులో మంచి మంచి పనులు చేసి, ప్రజల మన్నన లను పొందడానికి ప్రయత్నిస్తారని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం సత్యారావు , దంతులూరి సుబ్బరాజు, గాజువాక79 వ వార్డు జనసేన అధ్యక్షులు మేడిశెట్టి విజయ్, 79 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వెంకట్రావు , బిజెపి అధ్యక్షులు తాతారావు , 85వ వార్డుఅధ్యక్షులు కర్రిదసేంద్ర ఉమ్మడి పార్టీ నాయకులు జగదీష్, రుద్ర కుమార్, భరత్, నాగేశ్వరరావు, వార్డు మహిళా అధ్యక్షురాలు, కనక భవాని, హానిత, షిరిడి సాయి నగర్ ,తదితర ఉమ్మడి పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ నూకాలమ్మ తల్లి పండగ మహోత్సవానికి భారీ ఏర్పాట్లు

సబ్బవరం మార్చి 28 ప్రభాతవార్త:



సబ్బవరం: మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ శివారు పెదనాయుడుపాలెం, గుల్లేపల్లి గ్రామాలలో ఈనెల 29న శనివారం కొత్త అమావాస్య సందర్భంగా శ్రీ నూకాలమ్మ తల్లి అమ్మవారి పండగ మహోత్సవానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు సబ్బవరం మేజర్ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు తెలిపారు. శనివారం ఉదయం 5 గంటల నుండి అమ్మవారికి ధూప, దీప, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. గుల్లేపల్లి గ్రామంలో 1989 సంవత్సరము లో కీర్తిశేషులు బోకం దేముడు బాబు చే నిర్మించబడిన శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయంలో మాజీ ఎంపీటీసీ భోకం యశోద నాగరాజు ,జ్ఞానేశ్వర రావు ఆధ్వర్యంలో కొత్త అమావాస్య సందర్భంగా జాతరనిర్వహించబడును.కావున భక్తులందరూ ఈ జాతరలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరుచున్నాము.

## జాతీయ రహదారి బ్రిడ్జి కింద గ్రావెల్ అక్రమ తరలింపు..



ఎలమంచిలి ,మార్చి 28, ప్రభాతవార్త:

ఎలమంచిలి గ్రీన్ సిటీ సమీపంలో గల జాతీయ రహదారి బ్రిడ్జి కింద గ్రావలను గుర్తుతెలియని కొందరు తరలించారు. శేష గడ్డ పైనుండి జాతీయ రహదారి బ్రిడ్జి ఏర్పాటుచేసిన నేషనల్ హైవే కిందనే గ్రావెల్ను తరలించకపోవడం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ సిబ్బంది చూసి చూడనట్టు వివరించడం వల్లే అంత జరుగుతుందంటూ పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి గ్రావెల్ అక్రమ తరలింపును కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కొణతాల, మాజీ ఎమ్మెల్యే పీలా

కసింకోట, మార్చ్ 28, ప్రభాతవార్తబీ



మండల కేంద్రమైన కసింకోటలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే రహమాన్ (బాబర్) ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతబ్బాయి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, రాష్ట్ర తెలుగుదేశం కార్యనిర్వాహ కార్యదర్శి దాడి రత్నాకర్ ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును ఆరగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే బాబర్ కసింకోట, అనకాపల్లి లో సాధికానాలు, బరైల గ్రౌండ్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కొణతాలను కోరారు. అనంతరం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు అభివృద్ధికి పాటుపడతామని సందర్భంగా తెలిపారు, మదర్సాల అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో బత్తుల తాతబ్బాయి, దాడి రత్నాకర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నూరి మసీద్ కమిటీ సభ్యులు కార్యదర్శి ఎం ఎం ఆలీ, జాయింట్ సెక్రెటరీ రబ్బాని, కోశాధికారి ఎండి రజాక్, సయ్యద్ రహమతుల్లా, కూటమీ నాయకులు బుదిరెడ్డి చిన్న, కర్రి సత్యనారాయణ, ఉగ్గిన రమణమూర్తి, సిదిరెడ్డి శ్రీనివాసరావు, తాకాసి కృష్ణ, పెంటకోట రాము, దాడి నాగరాజు, వేగి వెంకటరావు, ఆడారి నర్సింగరావు, కలగ గోవిందా, సిద్ది రెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ క్రీస్తు బోధకుడు ప్రవీణ్ పగడాలను హత్య చేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలి



పాయకరావుపేట రూరల్, ప్రభాతవార్త, మార్చి 28

క్రీస్తు బోధకుడు ప్రవీణ్ పగడాలను రాజమండ్రి సమీపంలో అత్యంత కిరాతకంగా హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని గురువారం " పాయకరావుపేట మండల రూరల్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ " ఆధ్వర్యంలో మండలంలోని నామవరం జాతీయ రహదారిపై పాస్టర్లు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సంధర్భంగా అసోసియేషన్ నాయకులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... అంతర్జాతీయ దైవజనుడు ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటని తెలిపారు. ప్రవీణ్ పగడాల మృతిపై క్రైస్తవులకు అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందలేదని, మతోన్మాదులు కిరాతకంగా హత్య చేశారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని చెప్పారు. ఇటీవల కాలంలో క్రైస్తవులపై దాడులు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వం క్రైస్తవులకు రక్షణ కల్పించాలని కోరారు. ప్రవీణ్ పగడాల మృతిపై తక్షణమే విచారణ చేపట్టి క్రైస్తవ సమాజానికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. సమాజంలోని తోటి వ్యక్తుల పట్ల ప్రేమ, ఆదరణ, సేవా గుణం, మంచితనం గూర్చి తెలియజేసేదే క్రైస్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట మండల రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె ఎస్ ఆర్ థామస్, రెవ ఏసురత్నం, రెవ ఎస్ ఒబద్యా, రెవ ఎస్ జార్జి, వైస్ ప్రెసిడెంట్ శామ్యూల్, జోషి , జాషువా, సత్య కుమార్, ప్రభురాజు, మోజెస్, రత్నం, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు:

### జిల్లాలో 15 శాతం గ్రోత్ రేటు సాధించాలి: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్:

పాడేరు,మార్చి28, ప్రభాతవార్త:





ప్రజల సమస్యలు పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. వినతులపై సక్రమంగా ఎండార్స్మెంట్ వేయాలని ఆదేశించారు. శుక్రవారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో నిర్వహించిన ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డి ఆర్ ఓ కె. పద్మలతతో కలిసి 115 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పి జి ఆర్ ఎస్ పై ప్రత్యేక దృష్టి పెడుతోందన్నారు. పిజి ఆర్ గురుంచి ప్రజల నుండి ప్రతికూల ప్రతి స్పందన వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.సచివాలయం పరిధిలో పరిష్కరించాల్సిన సమస్యలు జిల్లా కేంద్రం వరకు రాకూడదన్నారు. సచివాలయం స్థాయిలోనే పరిష్కరించాలన్నారు. జిల్లాలో అభివృద్ధిలో 15 శాతం పురోగతి సాధించాలని చెప్పారు. 15 శాతం వృద్ధి సాధించడానికి ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక రంగాలలో పురోగతి సాధించాలని చెప్పారు. ఖరీఫ్, రబీలో సాగు విస్తీర్ణం పెరగాలన్నారు. వేసవిలో తాగు నీటి సమస్యలు లేకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

### ఫిర్యాదుల్లో కొన్ని వివరాలు:-

పెదబయలు మండలం పోయిపల్లి పంచాయతీ అర్లాబు గ్రామస్తులు తన భూమిలో ఉన్న నీలగిరి తోటలు సరికి విక్రయించడానికి అనుమతులు మంజూరు చేయాలని జె. మత్స్యరాజు వినతి పత్రం సమర్పించారు. ముంచంగి పుట్టు మండలం జర్రెల పంచాయతీ కర్రిముకిపుట్టు నుండి చెరుపు వీధి వరకు రోడ్డు నిర్మించాలని అందజేసారు. వి. భీమలింగం దరఖాస్తును అరకు వ్యాలీ మండలం మాడగడ పంచాయతీ హట్టగుడ గ్రామానికి చెందిన గొల్లోరి కమల ఇల్లు మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. పాడేరు మండలం మినుములూరు సర్పంచ్ ఎల్. చిట్టమ్మ సల్దీ గెడ్డ వంతెన, రోడ్డు పనులను పూర్తి చేయాలని వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ డి సి లోకేష్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ సంద్, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ. రమేష్ కుమార్ రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు కె. వేణుగోపాల్, జి. దేవిద్రాజు, ఉప సంచాలకులు ఎల్.రజని, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందరబాబు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి పి. ఎస్. కుమార్, సర్వే సహాయ సంచాలకులు దేవేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాలకు.. నిరుద్యోగ భృతి కోసం ఉద్యమిద్దాం: ఏ ఐ వై ఎఫ్:

పాడేరు,మార్చి28, ప్రభాతవార్త:




అఖిల భారత యువజన సమాఖ్య 17వ జాతీయ మహాసభల లోగో ఆవిష్కరణ జిల్లా కేంద్రం పాడేరులో కాఫీ బోర్డ్ హౌస్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ యువజన సమాఖ్య నాయకులు కామ్రేడ్ అమర్ పాల్గొని లోగో ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ 2025 మే 15 నుండి 18 వరకు తిరుపతి లో జరుగు జాతీయ మహాసభలను జయప్రదం చేయలని యువత అయన పిలుపు నిచ్చారు.మన దేశ భవిష్యత్తున తీర్చిదిద్దడంలో యువత పాత్ర అత్యంత కీలకమని,యువతరంలో ప్రగతిశీల, అభ్యుదయ భావజాలం, లౌకిక, ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను, మానవత్వాన్ని పెంపొందించడానికి అఖిల భారత యువజన సమాఖ్య, (ఎ.ఐ.వై.ఎఫ్.)నిరంతరం కృషి చేస్తున్నదన్నారు.స్వాతంత్ర్యనంతరం పాలకవర్గాలు దోపిడీని అడ్డుకునేందుకు 1959 మే 3వ తేదీన అఖిల భారత యువజన సమాఖ్య (ఎ.ఐ.వై.ఎఫ్.)గా దేశం లో ఉన్న అనేక స్థానిక యువజన సంఘాలు ను కలుపుకొని దేశవ్యాప్తంగా ఒకే యువజన సమాఖ్య గా ఆవిర్భవించిందని అమర్ అన్నారు.ఈ నేపథ్యంలో ఈ ఏడాది మే 15-18 తేదీలలో ఆంధ్ర రాష్ట్రం లో తిరుపతి నందు జరిగే అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ 17వ మహాసభలు భావితరాల యువజనో ద్యమాలకు శంఖారావంపూరించనున్నాయని అయన అన్నారు. అల్లూరి జిల్లా నుండి గిరిజన నిరుద్యోగ యువత పెద్దయెత్తున పాల్గొని జయప్రదం చెయ్యాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి ముప్పలి లక్ష్మణ్, ఏ ఐ.ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కే రాజశేఖర్. జిల్లా అధ్యక్షులు వి కృష్ణ . ఏ ఐ వై ఎఫ్ జిల్లా సమితి సభ్యులు దొన్ను తదితరులు పాల్గొన్నారు.




## ప్లాస్టిక్ నిషేధంపై పాడేరులో భారీ అవగాహన ర్యాలీ

పాడేరు,మార్చి28, ప్రభాతవార్త:

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)యూనిట్స్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ర్యాలీని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్ రసూల్ ప్రారంభించారు. పాడేరు మేజర్ పంచాయితీ జిల్లా హెడ్ క్వార్టర్ లో ఏప్రిల్ 1 వ తేదీ నుంచి ప్లాస్టిక్కు శాశ్వతంగా నిషేధించడానికి గాను ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీని నిర్వహించారు. కళాశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్లకార్డ్స్ తో ప్రజల్లో అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎన్ రసూల్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛత ఆంధ్రలో భాగంగా ప్రభుత్వా డిగ్రీ కళాశాలను ప్లాస్టిక్ రహిత కళాశాల గా తీర్చిదిద్దు ఉన్నామని తెలిపారు. అలాగే యువతి యువకులు ప్లాస్టిక్ నిషేధం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి.రమేష్ బాబు మాట్లాడుతూ పాడేరు మేజర్ పంచాయతీ పరిధిలో మా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో తరచూ ప్రజల్లో అవగాహన కల్పిస్తామని. మరియు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాలను ప్రజలకు వివరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపీడీవో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ జానకిరామ్ ,జి.గౌరీ శంకర్రావు, సిహెచ్ అచ్యుతరావు, ఐక్య సి కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు, డాక్టర్ సునీత, వి.శంకర్రావు, రాధాకుమారి, జి.గోవిందరాజు , ప్రసన్న ,లావణ్య ,హిమబిందు, జీవనజ్యోతి, ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ నాయుడు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నవోదయ పాఠశాలకు 'శ్రీ మోదమాంబ హైస్కూల్' విద్యార్థిని ఎంపిక

పాడేరు,మార్చి28, ప్రభాతవార్త:

2025-26విద్యాసంవత్సరానికి సంబంధించి 9వ, తరగతి గాను నవోదయ పరీక్షల్లో స్థానిక "శ్రీ మోదమాంబ హైస్కూల్" విద్యార్థిని బోయపల్లి ప్రవీణ శ్రీవిద్య (తల్లిదండ్రులు సింహాచలం, లలిత కుమారి) కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ మరియు పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు.పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్దే విజయానికి దోహదపడిందని పాఠశాల ప్రిన్సిపాల్ నాగమణి ఘట్టా కొనియాడారు.

## కిరిడి వలస రోడ్డుకు మోక్షం లేదా?

డుంబ్రిగుడ, రూరల్, మార్చి 25ప్రభాత వార్త :

మండలంలోని సోవ్వా పంచాయతీ కిరిడి వలస రోడ్డుకు మోక్షం లేదా అంటూ ఆ ప్రాంత గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. రూ, 40 లక్షలతో మెటల్ రోడ్డు, మంజూరైన ఇప్పటివరకు రోడ్డు నిర్మాణం చేపట్టకుండా నిధులు మంజరై నాలుగేళ్లు గడుస్తున్న పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యంతోనే రోడ్డు నిర్మాణం నిర్లక్ష్యం చేస్తున్నారని ఆ ప్రాంత గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్ట్ నిర్లక్ష్యాన్ని, ఇంజనీరింగ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతోనే రోడ్డు నిర్మాణం చేపట్టడం లేదని వారు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో అంబులెన్స్ వెళ్లేందుకు కూడా అవకాశం లేకుండా పోతుందని తక్షణమే రోడ్డు పనులు నిర్మాణం పూర్తి చేయాలని ఆ ప్రాంత గిరిజనులు కోరుతున్నారు.

## బి. ఎస్ ఎన్. ఎల్ 4 జి సేవలకు ఇలా చేయండి.. జె. టి. ఓ నరేష్ కుమార్

వార్త ప్రభావం

రాజవొమ్మంగి, మార్చి 28, ప్రభాత వార్త

"బి.ఎస్.ఎన్ ఎల్ సేవలు పని చేయక ఇబ్బందులు" అంటూ వార్తలో శుక్రవారం ప్రచురణ అయిన వార్తకు జె. టి. ఓ. నరేష్ కుమార్ స్పందించారు. చికిలింత పంచాయితీ దుర్గానగర్ లో ఉన్న బి. ఎస్. ఎన్. ఎల్ సేవలు 4 జి. స్థాయికి అప్ గ్రేడ్ చేయడం జరిగిందని అన్నారు. వాట్సాప్ కాల్స్ కాకుండా సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడానికి స్మార్ట్ ఫోన్ లో ఏసిటియుఓఎల్ టిఇ అని ఇంగ్లీష్ లో టైపు చేసి 53733 కి మెస్సేజ్ పంపాలన్నారు. అలా చేస్తే 4జి సేవలు అప్ డేట్ అయ్యి సాధారణ కాల్స్ వినియోగించుకోవచ్చునని అన్నారు. అన్ని బి.ఎస్. ఎన్.ఎల్ టవర్ల స్థాయి 4.జి గా మారిందని, వినియోగదారులుకు తెలియజేస్తున్నారు.

## కింద్ర ఫీల్డ్ అసిస్టెంట్ తొలగింపు

రాజవొమ్మంగి, మార్చి 28, ప్రభాత వార్త

కింద్ర ఫీల్డ్ అసిస్టెంట్ జి. నూకరత్నంను విధులు నుండి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ నుండి ఉత్వర్థులు అందాయని ఏ. పి. ఓ రెడ్డిబాబు శుక్రవారం తెలిపారు. 2023- 24 సం. సామాజిక తనిఖీ లో వచ్చిన అభియోగాలపై ఆమె ఇచ్చిన సంజాయిషీ మూడుసార్లు కూడా సరిగా లేని కారణంగా తొలగింపు ఆదేశాలు జారీ కాగా ఆమెకు ఇచ్చి ధ్రువీకరణ తీసుకొన్నట్లు రెడ్డిబాబు తెలిపారు.

## శాంతినగర్ వద్ద బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్ కు అర్జీ

రాజవొమ్మంగి, మార్చి 28, ప్రభాతవార్త

ప్రతీ వర్షాకాలంలో రాజవొమ్మంగి పంచాయితీలో గల నాలుగు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న శాంతినగర్ సమీ పంలో వంతెనను నూతనంగా నిర్మించి సమస్యను తీర్చాలంటూ శుక్రవారం జిల్లా స్పంధన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు అర్జీని ఇచ్చినట్లు వైస్సార్సీపీ నాయకులు కనిగిరి దుర్గాప్రసాద్ తెలిపారు. వర్షాకాలంలో వట్టిగడ్డ రిజర్వాయర్ పొంగినప్పుడు శాంతి నగర్ వద్ద కాలువ కూడా పొంగి శాంతినగర్, వయ్యాడ, ముర్లవాని పాలెం, బొరుగుపల్లి గ్రామాలకు చెందిన గిరిజన ప్రజానీకం విద్య, వైద్యం, నిత్యవసరాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అర్జీలో పేర్కొని సమస్యను వివరించినట్లు దుర్గాప్రసాద్ అన్నారు.

## నేడు రాజవొమ్మంగిలో జాబ్ మేళా

రాజవొమ్మంగి, మార్చి 28, ప్రభాత వార్త



శనివారం రాజవొమ్మంగి ఉపాధి హామీ కార్యాలయం వద్ద 11 గంటలకు ప్రారంభమవుతుందని ఏ.పి. ఓ రెడ్డిబాబు తెలిపారు. పదో తరగతి, ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులు అన్నిధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు. 100 రోజులు ఉపాధిహామీ పనులు పూర్తి చేసుకొన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.

## మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా లక్ష్మణరావు

రాజవొమ్మంగి, మార్చి 28, ప్రభాత వార్త



రాజవొమ్మంగి మండలం శరభవరం పంచాయితీ వనకరాయి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు లోతా లక్ష్మణరావును రంపచోడవరం మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా ఎంపికయ్యారు. టిడిపి పార్టీ ఆవిర్భావం నుండి వేరొక పార్టీ లోకి వెళ్లకుండా పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసినందుకు గుర్తింపు లభించిందని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు అన్నారు. తనకు ఈపదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ లకు లక్ష్మణరావు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో గుర్తించిన మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ల 47 మందిలో లక్ష్మణరావుకు ఐదో పేరు కావడం విశేషం.

## రాజేంద్రపాలెం, రేవళ్ల,కినపర్తి పీసా ఎన్నికలు నిర్వహించాలి

### జాయింట్ కలెక్టర్కు వినతినిచ్చిన గిరిజనులు

కొయ్యూరు,మార్చి28, ప్రభాతవార్త



ప్రజలకు సరైన సమాచారం లేక, దీనితో కోరం లేక నిలిచిపోయిన మండలంలోని రాజేంద్రపాలెం, రేవళ్ల, కినపర్తి పంచాయతీల వీసా ఎన్నికలను మరల నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ను ఆయా పంచాయతీల గిరిజనులు కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల వైసీపీ నూతన ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ నేతృత్వంలో ఆయా పంచాయతీల గిరిజనులు పాడేరు స్పందన కార్యక్రమంలో లిఖిత పూర్వకంగా వినతిని అందించారు. పీసా కమిటీలు లేక స్థానికంగా కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని, ఆ సమస్యల పరిష్కారానికి పీసా కమిటీలు తప్పనిసరని గిరిజనులు ప్రాధేయపడ్డారు. దీనికి జాయింట్ కలెక్టర్ స్పందించి, పిసా కమిటీలు ఎన్నికలకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు వైసిపి మండల నూతన ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ తెలిపారు.

## ఇద్దరు పాత్రికేయులకు సన్మానం



రాజవొమ్మంగి, మార్చి 28, ప్రభాత వార్త

పాడేరుజిల్లా కేంద్రంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఫెడరేషన్ సమావేశంలో రాజవొమ్మంగి మండలానికి చెందిన ఇమేజ్. న్యూస్ రిపోర్టర్ ఈకా శ్రీనుబాబుకు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా, ప్రింట్ మీడియా సహాయ కార్యదర్శిగా తూపాటి వీర్రాజు ఎంపిక కావడం తెలిసిందే. శుక్రవారం రాజవొమ్మంగి లో అల్లూరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అరిపాక సూరిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీనుబాబు, వీర్రాజులను మండల పాత్రి కేయులు శాలువాలను కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో తూపాటి వీర్రాజు మాట్లాడుతూ నేటి సమాజంలో పాత్రికేయులు పాత్ర కీలకమని, ప్రజలకు అధికారులకు పాత్రికేయులు వారధులని పేర్కొన్నారు సమాజ శ్రేయస్సు కొరకు పాత్రికేయులు కృషి చేయాలని శ్రీనుబాబు కోరారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, గొల్లపల్లి బాలరాజు, పోలిన సత్యనారాయణ, సోమిరెడ్డి రాజు, దుర్గాప్రసాద్, తాటితూరి వినీత్, ఆలీ, పాపాని బద్రి, నీలాద్రి సతీష్, కరాసు వినయ్, కరాసు శ్రీనివాస్ పాల్గొన్నారు అనంతరం సభ్యులంతా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాత్రికేయులు పుట్టా రామరాజు, ముదుసు విజయ్ కుమార్ లను వారింటికి పాత్రికేయులంతా వెళ్లి పరామర్శించారు.

## మండల వైసిపి నూతన ఉపాధ్యక్షుడిగా నర్సికృష్ణ

కొయ్యూరు మార్చి 28 ప్రభాతవార్త




మండల వైసీపీ నూతన ఉపాధ్యక్షుడిగా మండలంలోని రాజేంద్రపాలెం నకు చెందిన వైసీపీ నేత నర్సి కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు వైసిపి నూతన ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ మాట్లాడుతూ - తన పనితీరును గుర్తించి తనపై నమ్మకం ఉంచి, తనకు అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, పార్టీ బలోపేతానికి తన వంతు కృషిచేసి, రానున్న స్థానిక సంస్థల, పంచాయితీ ఎన్నికలలో పార్టీని విజయపథాన నడిపిస్తానన్నారు. తనకు ఈ పదవిని ఇచ్చిన పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజును ఆయన శుక్రవారం పాడేరులో స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు సుమర్ల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ మైనారిటీలపై దాడులు అమానుషం

హుకుంపేట, మార్చి 28, ప్రభాత వార్త:-



మండల కేంద్రంలోని స్థానిక పరిశుద్ధ స్థామస్ మందిరం ఆవరణంలో అరకు నియోజకవర్గం హుకుంపేట మండల ఫెలోషిప్ ఆధ్వర్యంలో ముఖ్యమైన దైవ సేవకులతో సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పదంతో మృతి చెందిన ఘటన పై స్పందించిన అరకు నియోజకవర్గం మరియు హుకుంపేట మండల ఫెలోషిప్ దైవ సేవకులందరూ శుక్రవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. అరకు నియోజకవర్గం ఫెలోషిప్ అధ్యక్ష , కార్యదర్శులు వి.మోజెస్,కే.జేమ్స్, మరియు హుకుంపేట మండల ఫెలోషిప్ అధ్యక్ష కార్యదర్శులు కె.ప్రేమ్ కుమార్, సుధాకర్ ఆధ్వర్యంలో దైవ జనులు పాల్గొన్నారు. ముందుగా మృతి చెందిన ప్రవీణ్ పగడాల దైవజనులు చిత్రపటాన్ని నివాళులర్పించి వారు కుటుంబానికి శాంతి కలగాలని ప్రార్థన నిర్వహించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి శాంతిని చాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవ దైవ సేవకుల పైన దాడి పాల్పడడం హేయమైన చర్యని వారు ఖండించారు. భారతదేశంలో ముస్లిం, క్రైస్తవులు, హిందువులు అందరు సమానులని అందరూ కలిసికట్టుగా ఉన్న తరుణంలో మైనారిటీలపై హత్యకు దిగడం ప్రజాస్వామ్య వ్యవస్థలు విచ్చినం చేయడమే పని వారు పేర్కొన్నారు. ఆయన మరణ వార్త వినడంతో తెలుగు రాష్ట్రాలే ఆంధ్ర తెలంగాణ కాకుండా భారతదేశమంతా ఆయన మృతి వల్ల దిగ్భ్రాంతి గురి అయ్యిందన్నారు.ఇలాంటి ఘటనలు మళ్లీ పునరుద్ధరణ కాకుండా ఉండేందుకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని వారు కోరారు. అలగే క్రైస్తవ సోదరులందరూ ప్రభుత్వానికి శాంతి ద్వారా నిరసనలు తెలియజేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దైవజనులు ఎస్.బాలకృష్ణ ప్రసాద్, యోహాను, దేవిడ్, జాన్ వింకిల్, వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్ టి సురేష్ కుమార్. తదితరులు దైవ సేవకులు పాల్గొన్నారు.

## జనసేనలోనికి నలుగురు సర్పంచులు జంప్...?

కొయ్యూరు మార్చి 28 ప్రభాతవార్త

మండలంలోని నలుగురు సర్పంచులు రేపో,మాపో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్టు అత్యంత విశ్వాసనీయంగా తెలిసింది. ఈ నలుగురు సర్పంచులలో ఒకరు ప్రముఖ టిడిపి సర్పంచ్ కాగా, మిగతా ముగ్గురు ప్రస్తుతం టిడిపి మద్దతుదారులుగా ఉన్నట్టు తెలిసింది. ఈ నాలుగు పంచాయతీలలో ఎటువంటి కార్యక్రమం జరిగినా, నియోజకవర్గ,మండల స్థాయి టిడిపి నేతలెవరూ కనీసం పట్టించుకోవడంలేదని, కన్నెత్తి చూడటం లేదని, అలాగే టిడిపి నియోజకవర్గ స్థాయి నేతల్లో ఉన్న గ్రూపు తగాదాల వల్ల తమనెవరూ గుర్తించడం లేదని ఈ పంచాయతీల సర్పంచులు వాపోతున్నట్టు తెలియ వచ్చింది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో రాష్ట్రంలో జనసేన రోజురోజుకు పుంజుకుంటున్న నేపథ్యంలో జనసేనలో చేరితే తమకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని ఈ సర్పంచులు భావిస్తున్నట్టు తెలుస్తోంది.

## గంజాయిసాగు నిర్మూలనపై వ్యవసాయ శాఖ అవగాహన

కొయ్యూరు మార్చి 28 ప్రభాతవార్త



శుక్రవారం మండలంలోని మర్రివాడ పంచాయతీ, లూసం, సాకులపాలెం గ్రామాలలో మండల వ్యవసాయశాఖ అధికారిణి ఉమాదేవి ఆధ్వర్యంలో గంజాయి సాగు నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ- గంజాయి సాగు చేయడం, రవాణా చేయడం చట్టరీత్యా పెద్ద నేరమని, గంజాయి సాగు, రవాణాకు పాల్పడితే శిక్షార్హులు అని తెలిపారు. అదేవిధంగా గంజాయి పంట వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గిరిజన రైతులు గంజాయి సాగుకు దూరంగా ఉండాలని కోరారు. దీనికిగాను వ్యవసాయశాఖ ప్రదాయ సాంప్రదాయ పంటలైనటువంటి చోడు, సామ వంటి పంటలను సాగు చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎండన్న, సతీష్ పాల్గొన్నారు. రైతులు సాగునీటిబోరు కొట్టించేందుకు అవకాశం కల్పించవలసిందిగా వ్యవసాయ అధికారిణిని ఈ సందర్భంగా కోరారు.

## పలకజీడి వారపుసంతలో మావోయిస్టు వ్యతిరేక ర్యాలీ



కొయ్యూరు,మార్చి 28, ప్రభాతవార్త

మండలంలోని యు.చీడిపాలెం పంచాయతీ పరిధిలోని మారుమూల గ్రామమైన పలకజీడి వారపుసంతలో శుక్రవారం మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ జరిగింది. వారపు సంతకు వచ్చిన పలు గ్రామాల గిరిజనులు మావోయిస్టులకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించారు. మావోయిస్టు వారోత్సవాలు వద్దు, గిరిజనుల అభివృద్ధే ముద్దు అంటూ నినాదాలు చేశారు. మావోయిస్టులారా ఎవరి కోసం ఈ వారోత్సవాలు? ఎందుకు కట్టాలి స్థూపాలు? అంటూ ర్యాలీ నిర్వహించారు.

## గంజాయి పంట నివారించి అంతర్పంటతో ఆర్థిక అభివృద్ధి సాధించండి.



హుకుంపేట, మార్చి 28, ప్రభాతవార్త:

గంజాయి పంటను ని వారించి అంతర్ పంటలతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని హుకుంపేట సీఐ సన్యాసినాయుడు కోరారు. మండలంలోని శోభకోట పంచాయితీ కాంగందువ గ్రామంలో శుక్రవారం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మరియు పాడేరు సబ్ డివిజన్ డిఎస్పి సహబాజ్ అహ్మద్ ఉత్తర్వుల మేరకు కమ్యూనిటీ పోలీసు కార్యక్రమాన్ని నిర్వహించ మని తెలిపారు. సందర్భంగా రూ.10 లక్షలతో నిర్మించిన త్రాగునీటి పథకాన్ని ఎంపీపీ కూడా రాజు బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే గ్రామంలోని మహిళలకు చీరలు పంపిణీ మరియు యువకులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ, గంజాయి పంటలు పండించవద్దని వాటి స్థానంలో అంతర్ పంటలకు పసుపు, సరుకు పిప్పళ్ళు, కాఫీ ,మిర్యాల వంటి పంటలతో ఎంతో ఆర్థిక లాభాలు సాధిస్తున్నారని, అటువంటి పంటలను పండించాలని సూచించారు. గంజాయి పంటపైపోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు మరియు గంజాయి రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అదే కాక కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు భద్ర తో నియమాలు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలందరూ కృషి చేయాలని అలాగే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించి ప్రయాణాలు సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ గోపాలకృష్ణ ఏఈ జగదీష్, మహిళా పోలీస్ కళావతి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు ఉపాధి కార్యాలయ సిబ్బంది బదిలీలు

రాజవొమ్మంగి, మార్చి 28, ప్రభాత వార్త

రాజవొమ్మంగి ఉపాధి హామీ కార్యాలయంలో కంప్యూటర్ ఆప రేటర్లగా పనిచేస్తున్న ముగ్గురు బదిలీలు కావడం జరిగిందని ఏ.పి. ఓ రెడ్డిబాబు తెలిపారు. సత్యనారాయణ గంగవరం, జి. డి. యం. ఆర్. ప్రసాద్, వీర్రెడ్డి లు కొయ్యూరు మండల కేంద్రానికి బదిలీపై వెళుతున్నారని అన్నారు. వై. రామవరం మండలం నుండి రాజవొమ్మంగికి తీగల రమణ, పల్లాల సత్యవతి రాజవొమ్మంగి కార్యాలయానికి బదిలీపై రానున్నారని రెడ్డిబాబు వెల్లడించారు.

## ఉగాది సందర్భంగా భువన విజయం



చోడవరం, మార్చి 28, ప్రభాతవార్త:
ఉగాది తెలుగు సంవత్సరాది శుభ సందర్భంగా చోడవరం సంస్కార భారతి ఆధ్వర్యంలో ప్రేమసమాజం లో భువన విజయం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి శుక్రవారం కరపత్రం విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో సంస్కార భారతి సభ్యులు ఏ ఆర్ జి శర్మ,టీవీ రమణ,కొండల రావు,గుడిమెట్ల సత్యనారాయణ,సాకేత్ ఫౌండేషన్ ప్రకాష్,గోవింద్ మాస్టారు,లక్ష్మణరావు సత్యనారాయణ మాస్టర్,ప్రాత రాజశేఖర్,నాగేశ్వర రావు,భూషణం,దేముడు మాస్టారు,మోహనరాజు, కన్నయ్యశెట్టి,విశ్వనాథ్,త్రినాథ్ రాజు, మణికంఠ,ప్రేమ సమాజం రాజు,ఆర్క్ ప్రసాద్ పాల్గొన్నారు

## మండలస్థాయి షటిల్ టోర్నమెంట్ పోటీలు.

సబ్బవరం మార్చి 28 ప్రభాతవార్త:
సబ్బవరం మేజర్ పంచాయతీ లో శుక్రవారం రాత్రి 8 గంటలకు పెదనాయుడుపాలెం గ్రామంలో చంద్రరావు మెమోరియల్ మరియు నూకాలు పండగ సందర్భంగా పెదనాయుడుపాలెం రామాలయం వద్ద మండల స్థాయి షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు, సబ్బవరం మేజర్ పంచాయితీ సర్పంచ్ డి ప్రసాద్ ,మరియు వైస్ సర్పంచ్ మండల లక్ష్మణ్ , వార్డు మెంబర్లు అలాగే సబ్బవరం పాల సొసైటీ ప్రెసిడెంట్ సబ్బవరపు బజ్జి ,గ్రామ పెద్దలు ఈ టోర్నమెంట్లను చంద్రరావు కుటుంబ సభ్యులు బహుమతులను ప్రకటించారు మొదటి బహుమతి 4000 రెండవ బహుమతి 3000 మూడో బహుమతి 2000 రూపాయలు ప్రకటించారు.

## ఎన్.టి.ఆర్. బెల్లం మార్కెట్ యార్డు అభివృద్ధికి చర్యలు
### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



అనకాపల్లి, మార్చి 28, ప్రభాత వార్త :
ఎన్.టి.ఆర్. బెల్లం మార్కెట్ యార్డు అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణతో కలిసి బెల్లం మార్కెట్ ను జిల్లా కలెక్టరు సందర్శించారు. బెల్లం మార్కెట్ యార్డు లో ప్రస్తుతం అందుబాటులో గల షెడ్లు, గోదాములు వివరాలు, ప్రస్తుతం వినియోగిస్తున్న వాటి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మార్కెట్ యార్డులో గల సమస్యలను, అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు గూర్చి జిల్లా కలెక్టరుకు వివరించారు. జిల్లా కలెక్టరు రైతులతో మాట్లాడి బెల్లం తయారీ విధానం గూర్చి రైతులను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డులో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు తెలిపారు. మార్కెట్ యార్డులో రైతు బజార్ ఏర్పాటు ద్వారా వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చేసి మార్కెట్ యార్డ్ కి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషిచేస్తామని తెలియజేసారు.

## లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలి



అనకాపల్లి, మార్చి 28, ప్రభాత వార్త :
అనకాపల్లి టూ అచ్యుతాపురం రహదారి విస్తరణ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం పలకాలని మునగపాక మండల టీడీపీ, జనసేన అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరశురాం కోరారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు మునగపాక లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈనెల 31 వ తారీకు మధ్యాహ్నం మూడు గంటలకు అచ్యుతాపురం టు అనకాపల్లి వయా పూడిమడక రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన ఖరారు అయిందని అన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నారా లోకేష్ పర్యటన దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, తద్వారా మన ప్రాంత అభివృద్ధికి శ్రమిస్తున్న నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆకాంక్షల అనుగుణంగా నాయకులు కార్యకర్తలు పాల్గొని ఘన స్వాగతం పలకాలని కోరారు. అలాగే జన సమీకరణతో పాటు నాయకులు నారా లోకేష్ గారికి స్వాగతం పలుకుతూ భారీ హోర్డింగ్ లు కటౌట్లు పెట్టి మన అభిమానం నాయకుడికి ఘనమైన స్వాగతాన్ని ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో దాడి ముసలి నాయుడు, మొల్లేటి సత్యనారాయణ, ఏవి సత్యనారాయణ, కొర్రపాటి వీరశేఖర్, మల్ల కాళేశ్వరరావు, ప్రతి గ్రామం నుండి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కార్పొరేషన్ రుణాలకు విశేష స్పందన 336 మంది హాజరు

వి.మాడుగుల, మార్చి 28, ప్రభాతవార్త:



ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలకు విశేష స్పందన లభించింది. శుక్రవారం మాడుగుల జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కె అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 54 యూనిట్లకు సంబంధించి 480 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. రుణాల అందించే బ్యాంకులు హాజరైన 336 మందికి ఇంటర్వ్యూ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకు మేనేజర్లు, మాడుగుల ఎంపిపి తాళపురెడ్డి వెంకటరాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం ఎక్సైజ్ సిఐ కు నగదు పురస్కారం



చోడవరం, మార్చి 28, ప్రభాతవార్త:
చేస్తున్న సేవలకు గాను చోడవరం ఎక్సైజ్ సిఐ కు నగదు పురస్కారం లభించింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం 2.%ఉ% కార్యక్రమంలో భాగంగా చోడవరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటు సారాయి సమూలంగా నిర్మూలనకు విశేష కృషి చేస్తున్న ఎక్సైజ్ సీఐ కె.వి.పాపునాయుడు సేవలను గుర్తించి రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ రాహుల్ దేవ్ శర్మ ఐపిఎస్, డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్, ఆంధ్ర ప్రదేశ్ వారు క్యాష్ అవార్డును అందజేసినట్టు సీఐ శుక్రవారం తెలిపారు. ఈనెల 27న అనకాపల్లి జిల్లా పాయకరావుపేట లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో ఈ పురస్కారం అందజేసి అభినందించారని తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది సీఐను అభినందించారు

## ఒకటవ తేదీన వంద శాతం పింఛన్లు పంపిణీ జరగాలి

అనకాపల్లి, మార్చి 28, ప్రభాత వార్త



జిల్లాలో "పేదల సేవలో" భాగంగా ఒకటవ తేదీ ఉదయం 7 గంటలకు పింఛన్ల పంపిణీ ప్రారంభించి, మొదటి రోజునే శత శాతం పింఛన్లు పంపిణీకి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. పింఛన్లు, ఉపాధి హామీ తదితర అంశాలపై శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరు కార్యాలయం నుండి జిల్లా అధికారులు, మండల అభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెన్షన్లు పంపిణీకి అవసరమైన డబ్బును బ్యాంకు సెలవు దృష్ట్యా ముందుగానే బ్యాంకుల నుండి ముందుగానే తీసుకోవాలని, సంబంధిత మండల పోలీసుస్టేషనులో భద్రపరచాలని తెలిపారు. ఒకటవ తేది ఉదయం 7 గంటలనుండి పెన్షన్ల పంపిణీ మొదలు పెట్టాలని, ముఖ్యమంత్రి వారి సందేశం పెన్షనుదారులకు వినిపించాలని తెలిపారు. పెన్షను డబ్బులు పూర్తిగా లబ్ధిదారునికి అందించాలని పెన్షన్ల పంపిణీలో ఎటువంటి వసూళ్లు, అవకతవకలకు పాల్పడిన తీవ్రచర్యలు ఉంటాయని తెలిపారు. ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పనులన్నింటిని పూర్తిచేయాలని, జిల్లాలో మంజూరయిన గోకులంపనులుపూర్తిచేసి ఉగాది రోజున ప్రారంభించాలని తెలిపారు. వేసవి దృష్ట్యా పశువులకు తాగు నీటి సౌకర్యం కల్పించుటకు తొట్టెలు నిర్మించడం జరుగుతుందని వాటిని అత్యంత ఉపయోగం ఉండే స్థలాల్లో నిర్మించాలని అన్నారు. జిల్లాలో 3403 పంట గుంతలను మంజూరు చేయడం జరిగిందని వాటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వెంటనే గ్రౌండింగ్ చేయాలని, పూర్తిచేయాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి నూరు పనిదినాలు, కనీసవేతనం వచ్చే విధంగా పనులు మంజూరు చేయాలని తెలిపారు. సాగునీటి పారుదల వసతులలో పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల నుండి పిల్లలందరికి జనన ధృవపత్రాలు, ఆధార్ నమోదు చేయాలని తెలిపారు. పుట్టిన తేదీ నమోదు చేసిన వారికి జనన ధృవపత్రాలు అందజేయాలని, పుట్టిన తేదీ నమోదు చేయని వారి చేత నమోదు చేయించుకుని చర్యలు తీసుకోవాలని తెలిపారు. జననధృవపత్రం గల ప్రతి బాలబాలికకు ఆధార్ నమోదు చేయించాలని తెలిపారు. ఈ సమావేశంలో కె.ఆర్.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టరు ఆర్. శచీదేవి, డుమా ప్రాజెక్టు అధికారి బి.పూర్ణిమాదేవి, ఇతర జిల్లా అధికారులు, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ఈవో రాంబాబు




అనకాపల్లి, మార్చి 28, ప్రభాత వార్త :
శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంపలి రాంబాబు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా, రాష్ట్ర పండుగగా ప్రకటించబడిన అమ్మవారి కొత్త అమావాస్య జాతర ఈ రోజు నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా ఆలయానికి ఆహ్వానిస్తూ ఎస్పీ కి ఆలయ పరిపాలన, భక్తుల ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలపై వివరణ ఇచ్చారు. అలాగే, జాతర సందర్భంగా భక్తుల సౌకర్యం కోసం తీసుకుంటున్న ప్రత్యేక ఏర్పాట్లు, దేవస్థానం నిర్వహిస్తున్న విశేష కార్యక్రమాలు, భద్రతా ఏర్పాట్లను మెరుగుపరిచే సూచనలు పైన సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా పోలీసులు, భక్తుల రద్దీకి అనుగుణంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడతారని ఈ సందర్భంగా ఎస్పీ హామీ ఇచ్చారు.

## సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా
## కె.లోకనాథం, ఆర్.శంకర్రావు

అనకాపల్లి, మార్చి 28, ప్రభాత వార్త :





సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గా కె. లోకనాథం, ఆర్. శంకరరావు లు నియమితులయ్యారు. శుక్రవారం సిఐటియు అనకాపల్లి జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఆర్ శంకర్రావు అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై మే 20 దేశ వ్యాప్తి సమ్మెను జయప్రదం చేయాలని. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ ని ఏప్రిల్ లో అమలకి తీసుకు రానున్నదని దీనిపై కార్మిక వర్గం ఆందోళనకు సిద్ధం కావాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదను కట్టబెడుతూ ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తుందని, కార్మికులు ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేసి బడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందని. ఈ పది సంవత్సరాల కాలంలో దేశ ప్రజలు బ్యాంకుల్లో దాచుకున్న సొమ్ము 16 లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ కంపెనీలకు మాఫీ చేసిందని, 140 కోట్ల జనాభాలో 100 కోట్ల మంది కొనుగోలు శక్తి లేకుండా ఉన్నారని. ఈ పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై పోరాడాలని , రాష్ట్ర ప్రభుత్వం పి ఫోర్ తీసుకొచ్చి 2047 నాటికి స్వర్ణాంధ్ర తీసుకొస్తాం అంటున్నారని. గతంలోనే 2020 నాటికి స్వర్ణాంధ్ర అని చెప్పి, నేడు ఆర్థిక పరిస్థితులు దిగజారాయని ఈ నేపథ్యంలో ప్రజలపై భారాలు వేస్తున్నారని. కంపెనీలు వస్తున్నాయని చెబుతూనే ఉన్న కంపెనీలు మోత వేస్తున్నారని, స్కీమ్ వర్కర్లకు కార్మికులకు ఎటువంటి భరోసా లేకుండా పోయిందని అన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వివి .శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, ఆర్.రాము, జి.దేవుడు నాయుడు, పరమేశ్వరరావు కార్యదర్శి జి. .వరలక్ష్మి ఏ.రాజు, బి .చంద్రశేఖర్ వి సత్యవతి, త్రినాధ రావు ఆధ్వర్యంలో జరిగింది.

## నేడు నిర్వాసితుల సమావేశం

అనకాపల్లి, మార్చి 28, ప్రభాత వార్త :
అనకాపల్లి నుండి అచ్యుతాపురం రోడ్డు విస్తరణ భూనిర్వాసితుల సమావేశం శనివారం ఉదయం 9:00 గంటలకు మునగపాక గ్రామ కో ఆపరేట్ కార్యాలయం వద్ద జరుగుతుందని రైతు నాయకులు ఆడారి అచ్చయ్యనాయుడు తెలిపారు. నిర్వాసితుల సమావేశం, తదుపరి కార్యాచరణ ప్రణాళిక చర్చించుట జరుగుతుందని తెలిపారు. సోమవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్బంగా ఆయన వద్దకు వెళ్లి మన సమస్యలు పరిష్కరించాలని కోరడం, చర్చించుట జరుగుతుందని తెలిపారు. నిర్వాసితులంతా విధిగా సమావేశానికి హాజరై మీ సలహాలు సూచనలు తెలియజేయవలసినదిగా కోరారు.

## అస్వస్థతకు గురైన తెదేపా మండల అధ్యక్షుడు

**మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావును ఆసుపత్రిలో పరామర్శించిన పార్టీ నాయకులు.**

చింతపల్లి మార్చి 28 ప్రభాతవార్త.



స్థానిక తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం ఆ పార్టీ పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి చింతపల్లి వచ్చిన సందర్భంలో అప్పటికే అస్వస్థతతో బాధపడుతూ నీరసంగా ఉన్న ఆయన స్థానిక ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం ఆయనకు టైఫాయిడ్ తో పాటు మలేరియా ఉన్నట్లు గుర్తించిన వైద్యులు ఆయనకు ఇంజక్షన్లతోపాటు సెలైన్ బాటిల్ పెట్టి చికిత్స అందించడంతో కొంత ఉపశమనం పొందారు. మండల అధ్యక్షుడు అస్వస్థతకు గురయ్యారన్న విషయాన్ని తెలుసుకున్న పార్టీ నాయకులు కొంతమంది ఆసుపత్రికి చేరుకుని ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగుల సత్యనారాయణ, గోసరెడ్డి సోమేశ్, షేక్ ఖాసిం వల్లి, చిందాడ అప్పారావు (చిన్న), రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ క్వారీలు చేసే విధ్వంసాలకు కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన జనసేన పార్టీ ఇన్చార్జ్ పివిఎస్ఎన్ రాజు.

రోలుగుంట ప్రభాత వార్త మార్చి 28
రోలుగుంట మండలంలోని మైనింగ్ క్వారీలు చేసే విధ్వంసాలకు క్వారీ యాజమాన్యాలపై జనసేన తీవ్ర ఆగ్రహం.తక్షణ చర్యలు తీసుకోవాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ కి చోడవరం జనసేన పార్టీ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు ఫిర్యాదు చేశారు. ఈ క్వారీ అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ భరోసా ఇచ్చారు. అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు,అనకాపల్లి జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ్ కృష్ణన్ ని కలిసి, చోడవరం నియోజకవర్గంలోని రోలుగుంట మండలంలోని 14 మైనింగ్ క్వారీలను నిన్న అనగా తేదీ 27.03.25 న చేసిన క్షేత్రస్థాయి సందర్శనలో గమనించిన కీలక సమస్యలను ప్రస్తావించారు. వివిధ గ్రామాలలో ఉన్న ఈ క్వారీలు పర్యావరణం, మౌలిక సదుపాయాలు మరియు ప్రజల భద్రతకు సంబంధించిన తీవ్రమైన సమస్యలను కలిగిస్తున్నాయని, వీటికి తక్షణ విచారణ మరియు చర్య అవసరం అని , సందర్శించిన క్వారీల వివరములను ఆమె దృష్టికి తెచ్చారు.రోలుగుంట గ్రామంలో ఆరు క్వారీలు,నిండుగొండ మరియు కె.నాయిడుపాలెం మధ్య ఒక క్వారీ,కొవ్వూరు గ్రామం సమీపంలో మూడు క్వారీలు,నందిపురం గ్రామంలో రెండు క్వారీలు,వడ్డిప గ్రామంలో ఒక క్వారీ,రాజన్నపేట గ్రామంలో ఒక క్వారీ. తన తనిఖీ సమయంలో పివిఎస్ఎన్ రాజు అనేక ఆందోళనకరమైన సమస్యలను గుర్తించారు, వాటిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి తక్షణ జోక్యం చేసుకోవాలని కోరారు. క్షేత్ర స్థాయి పర్యటనలో గమనించిన కీలక పరిశీలనలు మరియు ఆందోళన కలిగించు అంశాలు.పారదర్శకత మరియు సరిహద్దు గుర్తింపు లేకపోవడం.14 క్వారీలలో ఏ ఒక్కటి కూడా అనుమతి ఉత్తర్వు, లీజుదారు పేరు లేదా క్వారీ పరిధి వంటి ముఖ్యమైన సమాచారాన్ని ప్రదర్శించలేదు.స్థిర సరిహద్దులు లేకపోవడం వల్ల కార్యకలాపాల చట్టపరమైన పరిమితులను గుర్తించడం లేదా జవాబుదారీతనాన్ని అమలు చేయడం అసాధ్యం.భద్రతా ప్రమాణాల నిర్లక్ష్యం పనిచేసే కార్మికులకు లేదా సమీపంలోని ప్రజలకు ఎటువంటి భద్రతా చర్యలు లేవు,గనుల త్రవ్వకం కార్యకలాపాల ప్రమాదకర స్వభావం కారణంగా తీవ్రమైన ప్రమాదాలు ఏర్పడుతున్నాయి.తీవ్రమైన కాలుష్యం రోలుగుంట గ్రామంలో రాతి క్రషర్లు రాష్ట్ర రహదారికి ఆనుకుని ఉన్నాయి.ఇవి అధిక కాలుష్యాన్ని ఉత్పత్తి చేస్తున్నాయి.ఈ కాలుష్యం ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు మరియు నివాసితులను ప్రభావితం చేస్తుంది.ముఖ్యంగా రాత్రి సమయంలో ట్రక్కుల కదలికలు సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి. కాలుష్య నియంత్రణ మండలి ఈ సమస్యను తగ్గించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మౌలిక సదుపాయాలకు నష్టం.బండరాళ్లతో నిండిన ట్రక్కులు,తరచుగా 40 టన్నులకు మించి 15 టన్నులు మాత్రమే తట్టుకోగల విధంగా రూపొందించిన గ్రామ రహదారులపై ప్రయాణిస్తున్నాయి.ఈ అధిక బరువు కారణంగా చిన్న కల్వర్టులు కూలిపోవడం మరియు ఇరుకైన గ్రామ రహదారులు ధ్వంసం అవుతున్నాయి.రోడ్లు మరియు భవనాలు (ఆర్ అండ్ బి) పంచాయతీ రాజ్ మరియు ప్రాంతీయ రవాణా కార్యాలయం (ఆర్టీఓ) వంటి విభాగాలు ఈ ఉల్లంఘనలను పరిష్కరించడంలో లేదా నియంత్రించడంలో విఫలమయ్యాయి. ఆరోపించిన అవకతవకలు.వే బిల్లుల





జారీ సెస్ మరియు రాయల్టీల చెల్లింపులో గణనీయమైన అవకతవకలు ఉన్నాయి, ఇది క్వారీ ఆపరేటర్లు మరియు సంబంధిత విభాగాల మధ్య కుమ్మక్కును సూచిస్తుంది. పర్యావరణ విధ్వంసం రాజన్నపేట గ్రామంలో ఒక లీజుదారుడు వ్యవసాయ చెరువు యొక్క పరీవాహక ప్రాంతం మధ్యలో పొడవైన వెడల్పాటి రహదారిని నిర్మిస్తున్నారు.ఇది రైతుల సాగు నీటి సరఫరాకు తీవ్ర ముప్పు కలిగిస్తుంది. సమీపంలోని వ్యవసాయ భూములు కూడా మైనింగ్ కార్యకలాపాల వల్ల దెబ్బతింటున్నాయి.నీటిపారుదల మరియు రెవెన్యూ వంటి విభాగాల నుండి ఈ రహదారి నిర్మాణానికి అనుమతి లేదు.ఇది తీవ్రమైన పర్యవేక్షణ లోపం.చట్టవిరుద్ధమైన మైనింగ్ కార్యకలాపాలు.స్థానిక వర్గాల సమాచారం ప్రకారం ఏడు కంటే ఎక్కువ క్వారీలు తమ లీజులను పునరుద్ధరించకుండానే చట్టవిరుద్ధంగా పనిచేస్తున్నాయి.మైనింగ్ శాఖ ఈ ఉల్లంఘనలపై చర్యలు తీసుకోలేదు.సత్వర చర్యల కోసం డిమాండ్. భవిష్యత్ తరాల కోసం ప్రజల ప్రయోజనాలను మరియు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ సహజ వనరుల స్థిరమైన వినియోగం తమ ప్రధాన ఆందోళన అని శ్రీ పివిఎస్ఎన్ రాజు నొక్కి చెప్పారు.తన సందర్శనలో చూసిన విధ్వంసం యొక్క తీవ్ర స్థాయి ప్రభుత్వ తక్షణ జోక్యాన్ని కోరుతోంది అని, జిల్లా కలెక్టర్ ఈ క్రింది వాటిపై చర్యలు చేపట్టామని అభ్యర్థించారు.బహుళ–శాఖల కమిటీ ఏర్పాటు మైనింగ్,రెవెన్యూ,కాలుష్య నియంత్రణ,నీటిపారుదల, ఆర్ అండ్ బి,పంచాయతీ రాజ్,అటవీ,పర్యావరణం మరియు రవాణా శాఖల ప్రతినిధులతో ఒక కమిటీని ఏర్పాటు.విచారణ: ప్రతి క్వారీ మరియు రాతి క్రషర్‌ను ధృవీకరించడానికి, అవకతవకలను గుర్తించడానికి మరియు ఉల్లంఘనలను నమోదు చేయడానికి కమిటీకి సూచించండి.లీజుదారులపై చర్యలు,నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలిన లీజుదారులపై తగిన చట్టపరమైన మరియు పరిపాలనా చర్యలు తీసుకోండి.ప్రభుత్వ ప్రాధాన్యతలతో సమన్వయం పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు గౌరవనీయ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ప్రాధాన్యతలను పరిగణిస్తూ ఈ సమస్యలను పరిష్కరించడం అత్యవసరమని శ్రీ పివిఎస్ఎన్ రాజు పేర్కొన్నారు.ఈ తీవ్ర సమస్యలపై సత్వర చర్యలు కూటమి ప్రభుత్వం యొక్క ప్రతిష్టను నిలబెడుతుంది అని మరియు విస్తృత ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ ఈ సమస్యపై వెంటనే మైనింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని, అన్ని క్వారీ లపై సమగ్ర విచారణ చేపడతామని చేపడతామని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లేని క్వారీ లపై కఠిన చర్యలు తీసుకొంటామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బలిజ మహారాజు,మైచర్ల నాయుడు,గూనూరు మూలు నాయిడు,జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం రామ అప్పారావు, చోడవరం పట్టాన అధ్యక్షులు కర్రి రమేష్, సీనియర్ నాయకులు చప్పగడ్డ శ్రీను, బోండా మణికంఠ పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలను రక్షించడంలో అధికారులు విఫలం

## కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ధ్వజం




నెల్లిమర్ల, మార్చి 28, ప్రభాతవార్త

నగర పంచాయతీ పరిధిలోని సర్వే నం.60 లోని ప్రభుత్వ భూమిని అక్రమార్కులు ఆక్ర మించుకుంటున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్నారని పలువురు కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములను కాపాడేది ఎవరని వారు ప్రశ్నించారు. నెల్లి మర్ల నగర పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం చైర్‌పర్సన్ బంగారు సరోజిని అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారాజు గౌరవ అతిథిగా హాజర య్యారు. పలు అంశాలపై అభివృద్ధి సమీక్ష జరిగినప్పుడు సభ్యులు అధికారులను నిలదీశారు. టౌన్ ప్లానింగ్‌పై సమీక్ష జరిగినపుడు సభ్యులు మైపాడ ప్రసాదరావు, లెంక అప్పలనాయుడు తదితరులు మాట్లాడుతూ సర్వే నం. 60లోని చంద్రబాబునగర్ కాలనీలో అర్ధరాత్రి, అపరాత్రి అనకుండా పలువురు కబ్జాల పర్వం కొనసాగిస్తున్నారని, అధికారులు ఏం చేస్తున్నారని అన్నారు. అన్ని సక్రమంగా ఉన్నా సవాలక్ష ప్రశ్నలు వేసి అడ్డంకులు సృష్టిసు_న్న టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను ఆపలేకపోతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లిమర్ల మెయిన్ రోడ్డు పక్కన పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరిగినా అధికారులు చూస్తు ఊరికుండిపోయారని సభ్యులు అధికారులను నిలదీశారు. ఇందుకు టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ ఫిలిప్ మాట్లాడుతూ చంద్రబాబునగర్ కాలనీలోని ఖాళీ స్థలాలన్నీ రెవెన్యూ పరిధిలోనివేనని, తమకు ఇంకా స్థలాలను అప్పగించలేదని తెలిపారు. చంద్రబాబునగర్ కాలనీ లేఅవుట్‌లో 152 ఇళ్లు మాత్రమే ఉండగా, ఆ కాలనీలో ఇప్పుడు 200 పైగా ఇళ్లు ఉన్నాయని మిగిలిన ఇళ్లు ఎలా వచ్చాయని, అధికారులు ఏం చేస్తున్నారని సభ్యులు ప్రశ్నించారు. అలాగే అక్రమించిన నిర్మించుకున్న వారికి సైతం ఇంటి పన్నులు ఉన్నాయని, ఈ చట్టం ప్రకారం వారికి పన్నులు అధికారికంగా వేశారని అధికారులను ప్రశ్నించారు. నకిలీ పట్టాలతో ఇళ్లు నిర్మాణం చేసన వారిని అధికారులు గుర్తించాలని సభ్యులు డిమాండ్ చేశారు..నగర పంచాయతీ కార్యాలయం పక్కనే ఉన్న బయిరెడ్డి సూర్యనారాయణ కళ్యాణ మండపాన్ని విస్తరింపేసి మరింత సౌకర్యవంతంగా తయారు చేయాలని వచ్చిన తీర్మానం పై తీవ్రస్థాయిలో రగడ జరిగింది. కళ్యాణ మండపం విస్తరణ ప్రజలకు ప్రయోజన కరమని 6వ వార్డు కౌన్సిలర్ భర్త లెంక అప్పలనాయుడు పేర్కొనగా, అందుకు విరుద్ధంగా జనసేన నాయకులు రవ్వా నాని, అప్పికొండ రవికుమార్ వాదన చేశారు. కళ్యాణ మండపం పక్క స్థలాన్ని గతంలో ఓంశాంతి సంస్థకు అప్పగించారని, అదే స్థలాన్ని ఇప్పుడు కళ్యాణ మండపంలో ఎలా కలుపుతారని అభ్యంతరం చెప్పడంతో తీవ్ర స్థాయిలో గందర గోళం, ఘర్షణ జరిగాయి. అయితే కేవలం కౌన్సిలర్లు మాత్రమే హాజరు కావాల్సిన ఈ సమావేశానికి ఇతరులను కూడా అనుమతించడం వల్లనే ఈ గందర గోళ పరిస్థితి తలెత్తిందని పలువురు విమర్శిస్తున్నారు. ఈ సమావేశానికి అతిథిగా హాజరైన ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారాజు కలుగుజేసుకుని ఇరు వర్గాలను వారించారు. కౌన్సిలర్లు కాని వ్యక్తులు ఎంత చించుకున్నా వారి సంతకాలు చెల్లబోవని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ప్రజా ప్రయోజనకర అంశాలపై సామరస్యంతో చర్చించుకుని నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు. నెల్లిమర్ల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, కమీషననర్ కె.అప్పలరాజు, కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# సెంచూరియన్‌లో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

నెల్లిమర్ల, మార్చి 28, ప్రభాతవార్త



సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఫ్రెషర్స్‌డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను వైస్ చాన్సలర్ ప్రశాంత్‌కుమార్ మొహంతి జ్యోతిని వెలిగించి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికతోముందుకు సాగినపుడే భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో స్థిరపడగలరని అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార డాక్టర్ ఆర్ఎస్ వర్మ మాట్టాడుతూ విద్యార్థులు తోటి విద్యారుదలతో హద్దులు మీరకుండా మెలగాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు డాక్టర్ ఆర్ఎస్ వర్మ చేతుల తదితరుల చేతుల మీదుగా పతకాలను అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు డీన్‌లు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు

# బంగార్రాజును ఘనంగా సత్కరించిన కౌన్సిల్ సభ్యులు

నెల్లిమర్ల, మార్చి 28, ప్రభాతవార్త



ఇఫ్కో జాతీయ డైరెక్టర్‌గా ఎన్నికయిన ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజుకు నెల్లి మర్ల నగర పంచాయితీ కార్యాలయంలో చైర్ పర్సన్ బంగారు సరోజిని, కౌన్సిలర్లు శుక్ర వారం ఘనంగా సత్కరించారు. ఇఫ్కో డైరెక్టర్‌గా పదవి చేపట్టిన తర్వాత తొలిసారిగా నగర పంచాయితీ కారా ్యలయానికి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని చైర్‌పర్సన్ బంగారు సరోజి ని, కౌన్సిలర్లు బంగార్రాజు దుశ్శాలువ కప్పి మర్యాద పూర్వకంగా సత్కరించారు. అలాగే కమీషనర్ కె.అప్పలరాజుతో పాటు కార్యాలయ మేనేజర్ వెంకటరమణ, ఉద్యోగులు కూడా బంగార్రాజును సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, టిడిపి నాయకుడు లెంక అప్పలనాయుడు, అవనాపు సత్యనారాయణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన విరేష్ చంద్రదేవ్

కురుపాం, మార్చి 28, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, ఐటీ మరియు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌ని ఉండవల్లిలో తన నివాసం నందు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ చంద్ర దేవ్ శుక్రవారం కలిశారు. తెలుగు నూతన సంవత్సరంనకు ప్రభుత్వం నామినేటెడ్ పదవులు కొన్నింటిని నియమాలు చెపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంలో ఆయన కలయిక ప్రాధాన్యత చోటు చేసుకుంది. కురుపాంలో శనివారం జరిగే టీడీపీ నిర్వహిస్తున్న పార్టీ సమావేశంలో విరేష్ చంద్ర దేవ్ పాల్గొంటారు.

# కరెంట్ సర్దుబాటు చార్జీలపేరుతో ప్రజలపై భారం : సీపీఎం




సాలూరు, మార్చి 28, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం సర్దుబాటు విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలపై వేస్తున్న భారాలు రూ.17 వేల కోట్ల వెంటనే రద్దు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. శుక్రవారం రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలో మెయిన్ రోడ్‌లో సిపిఎం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన చేపట్టారు. కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ వై నాయుడు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలపై విద్యుత్ బారాలు వేయమని చెప్పి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని తుంగలో తొక్కిందన్నారు. అలాగే నేడు కార్పొరేట్ కంపెనీల కోసం విద్యుత్ భారాలు నాడు వైసిపి నేడు కూటమి ప్రభుత్వం వేయడానికి సిద్ధపడిందన్నారు. అంతేకాకుండా ఇవి రద్దు చేయకపోతే ప్రజలను కలుపుకొని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సిపిఎం నాయకులు శంకర్, ఈశ్వరరావు రాముడు, రామారావు, గంగమ్మ, మంగమ్మ, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# బొబ్బిలి ఏఎంసి చైర్మన్‌గా నర్సుపల్లి



తెర్లాం, మార్చి 28, ప్రభాతవార్త

బొబ్బిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తెర్లాం మండల తెలుగు దేశం అధ్యక్షులు నర్సుపల్లి వెంకటనాయుడుని పార్టీ అధిష్టానం నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు, వ్యవసాయ పొలాలకు లింక్ రోడ్డులు వేసేందుకు చర్యలు తీసుకుంటాన్నారు. మండల టీడీపీ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# ప్రతి విద్యార్థి వివరాలు పక్కాగా ఉండాలి




పార్వతీపురం, మార్చి 28, ప్రభాతవార్త

విద్యా సంస్థలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి సంబంధించిన వివరాలు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ విద్యా అన్నారు. విద్యా శాఖపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు విధిగా పాఠశాలల్లో ఉండాలన్నారు. పిల్లలు బడి బయట ఉంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు, వారి కుటుంబ పరిస్థితులు, ఆరోగ్య పరిస్థితులు తదితర అంశాలపై వివరాలు ఉండాలని అన్నారు. పాఠశాల విద్యార్థుల్లో మృతులు ఉంటే వాటి వివరాలు, విశ్లేషణతో సహా ఉండాలని ఆయన చెప్పారు. పాఠశాలలలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు వివరాల నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఉపాధ్యాయ - తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలని, అర్థవంతమైన చర్చలు జరగాలని అన్నారు. పిఎం శ్రీ పాఠశాలల పనితీరు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సి ఆర్ పిల పనితీరు మెరుగుపడాలని అన్నారు. పనితీరు బాగులేని వారిని తొలగించుటకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రతీ విద్యార్థి భాషా నైపుణ్యాలు, గణితంలో నాలుగు అంశాలలో స్పష్టమైన పరిజ్ఞానం కలిగి ఉండాలని అందుకు ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఆయన చెప్పారు. పాఠశాలల్లో వివిధ క్లబ్‌లు ఏర్పాటు చేసి తద్వారా వివిధ నైతిక విలువలు, విద్యా ప్రమాణాలు, తదితర అంశాలను గూర్చి వివరించాలని ఆయన పేర్కొన్నారు. మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుండి మరింత పటిష్టంగా అమలు చేస్తామని ఆయన తెలిపారు. ప్రతీ విద్యార్థికి భవిత కార్డు జారీ చేయాలని, పౌష్టిక ఆహారాన్ని అందించుటకు మన బడి మన తోట పెద్ద ఎత్తున చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డా. ఎన్ టి నాయుడు, సహాయ సంచాలకులు ఎం రమా జ్యోతి, పరీక్షల సహాయ కమిషనర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుదారులకు లోన్లు మంజూరు : పరిపాలన అధికారి

రామభద్రపురం. మార్చి 28, ప్రభాతవార్త



ఎంపీడీఓ కార్యాలయంలో బీసీ కులములకు చెందిన దరఖాస్తు దారులకు బీసీ కార్పొరేషన్ ద్వారా లోన్లకు రామభద్రపురం మండల పరిధిలో గల బ్యాంక్ మేనేజర్లు, ఎంపిడిఓ కార్యాలయ పరిపాలన అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి బ్యాంకర్ల తరపున రామభద్రపురం ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ హరేంద్ర, యూనియన్ బ్యాంక్ మేనేజర్ రామభద్రపురం స్వరాజ్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ బూసేవలస వాసు, ఏపిజివి రామభద్రపురం ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్, ఏపిజివి ఆరికితోట ఫీల్డ్ ఆఫీసర్ సత్యనారాయణ 455 దరఖాస్తులుగాను 449 మంది హాజరయ్యారు. బీసీ కార్పొరేషన్‌కి 71 యూనిట్లు, ఈబీసీ, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ ఒక్కొక్క యూనిట్ అలాట్మెంట్ చేశారు. బిసి-బి కుమ్మరికి 3 యూనిట్లు, బిసి-ఏ మేదరకి 3 యూనిట్లు మన మండలానికి అయ్యాయని తెలిపారు.

# ఆల్కహాల్ అవేర్నెస్ కమిటీలో చోటు కల్పించాలి...




శృంగవరపుకోట, మార్చి 28, ప్రభాతవార్త

మద్యం నియంత్రణ,మద్యపానం సేవించడం వలన కలిగే అనర్థాలు(ఆల్కహాల్ అవేర్నెస్)కోసం ప్రజలకు వివరించేందుకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీలో మండల, గ్రామీణ స్థాయిలో వారికి కూడా అవకాశం కల్పించాలని ఓటరు అక్షరాస్యత వేదిక వ్యవస్థాపకులు దొడ్డి సూర్యారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కమిటీలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు,అధికారులకు చోటు కల్పించారని అదేవిధంగా యువజన,మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలకు కూడా కమిటీలో చోటు కల్పించాలని అప్పుడే కార్యక్రమానికి తగిన ఫలితం దక్కుతుందని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో అన్ని ఏరియా ఆస్పత్రుల్లో అలాగే పిహెచ్‌సీలో కూడా డిఎడిక్షన్ మందులు అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ తహశీల్దార్ వి.సన్యాసప్పడు, సాంబమూర్తి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై గ్రామ సభ

కొత్తవలస, మార్చి 28, ప్రభాతవార్త



మండలం దెందేరు గ్రామంలో ఎపిఎం ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు సంతపాలెం గ్రామ పెద్ద లాలం అర్జునరావు మాట్లాడుతూ పూర్వం పెద్దలు సాగు చేసిన వ్యవసాయ విధానం ఇప్పుడు రైతులు సాగు చేసే విధానం గురించి తెలిపారు. పూర్వం పశువుల ఎరువులు పంట పొలాలకు వేసి వ్యవసాయం సాగు చేసేవారని ప్రస్తుత పరిస్థితిలో రసాయన ఎరువులు పురుగు మందులు వాడకం వలన రైతు పండించే పంట విషపూరితమైనదని ఆ పంటలు తినడం వలన ఎన్నో ఆరోగ్యం సమస్యలతో బాధపడుతున్నామని తెలిపారు. గ్రామ నాయకులు విరోతి శివాజీ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతిలో నవధాన్యాల సాగు పండించడం వలనరైతుకు ఖర్చు తగ్గి ఆరోగ్యమైన పంట పండించవచ్చని తెలిపారు. ఎపిఎం (ఎఫ్.పి.ఓ) ఎ.వెంకటరమణ మాట్లాడుతూ పంట పండించే రైతులందరు రైతు మహిళా సంఘాల్లో సభ్యులు చేరాలని, పెరట్లో కిచెన్ గార్డెన్స్ వేసుకోవాలని, ఈ సంవత్సరం రైతులందరు నవధాన్యలు సాగు చేయాలని పిలుపు నిచ్చారు. ప్రకృతి వ్యవసాయం గురించి ర్యాలీలు కార్యక్రమం చేయడం జరిగింది. తర్వాత గ్రామలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండిస్తున్న ముగ్గురు రైతులకు సన్మానించారు. వ్యవసాయ శాఖ అసిస్టెంట్ హేమ, విఓ అధ్యక్షులు ఎన్.వరలక్ష్మి, విఓఏ వి.సంతోష్ కుమారి, యూనిట్ ఇంచార్జ్ శ్రావ్య, ఐసిఆర్పిలు వరలక్ష్మి, శ్రీలక్ష్మి, లక్ష్మి, కోమలత రైతులు మహిళా సంఘ సభ్యులు, గ్రామ సంఘ సభ్యులు, హాజరయ్యారు.

# ఉపాధి బిల్లులు తప్పు పడ్డాయని ఉపాధి పనులు పరిశీలన

బొబ్బిలి. మార్చి 28, ప్రభాతవార్త

మండలంలో ప్రతి గ్రామాలను ఉపాధి పనులు పరిశీలన చేస్తున్న బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శి. తాడి ఈశ్వరరావు. ఆర్.రఘు గ్రామాలలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బిల్లులు సదుపాయాలు మంచినీటి వసతి ఎలా ఉందని నేడు ఆరాధి గ్రామంలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు లాగే పని చేస్తున్న రూ.20 నుంచి 60ల మధ్యలో బిల్లులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కదరా అధ్యక్షుడు ఉపాధి హామీ ఏపీవోని. ఎంపీ ఎంపీడీవోని అడగగా దీనిపై మేము ప్రత్యేక చర్యలు చేపడుతామని వారికి తెలియజేశారు కేంద్ర ప్రభుత్వం నిధులతో ఉపాధి కల్పించాలని ఉద్దేశం ఉంటే ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం ప్రజలకు సౌకర్యవంతంగా చేయడంలో అధికారులు శ్రద్ధ చూపించడం లేదని ఈశ్వరరావు తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ కూడా నివేదిస్తామని వారు అన్నారు.



# కొత్తవలస మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా చొక్కాకుల మల్లునాయుడు

లక్కవరపుకోట, మార్చి 28, ప్రభాతవార్త

మండలములోని గనివాడ గ్రామానికి చెందిన చొక్కాకుల మల్లునాయుడి ని రాష్ట్ర ప్రభుత్వము శుక్రవారం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల జాబితాలో కొత్తవలస మార్కెట్ కమిటీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్‌గా ప్రకటించడంపై గనివాడ గ్రామస్థులు మండల టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మల్లు నాయుడు టీడీపీ పార్టీ మండల అధ్యక్షుడిగా దశాబ్ద కాలంగా పనిచేసారు. ప్రస్తుతం ఆయన ఎల్.కోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. టీడీపీ పార్టీకి ఎమ్మెల్యే కోళ్ల కుటుంబానికి ఎంతో విధేయతగా ఉంటూ పార్టీ ఓడినా గెలిచినా కోళ్ల లలిత కుమారి కుటుంబాన్ని వీడలేదు. అందరితో స్నేహ పూర్వకంగా ఉంటూ మంచి వ్యక్తిగా పేరు సంపాదించారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలను గుర్తించి నేడు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పదవి ఇవ్వడం మంచి నిర్ణయంగా పార్టీ శ్రేణులు అభిప్రాయ పడుతున్నాయి. ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ప్రయత్నం మేరకు మల్లు నాయుడికి ఈ పదవి వచ్చిందని వారిని నమ్మిన నాయకులకు మేలు చేసేందుకు ఎమ్మెల్యే ప్రయత్నిస్తారని పార్టీ నాయకులు అభిప్రాయ పడుతున్నారు.

# తేట్టంగి పంచాయితీ ఉప సర్పంచ్‌గా జమ్ము గురమ్మ



గుర్ల, మార్చి 28, ప్రభాతవార్త

మండలంలో తేట్టింగి గ్రామ ఉప సర్పంచిగా జమ్ము గురమ్మ వైసీపీ పార్టీ నుండి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం వైసీపీ పార్టీ నుండి వైస్ సర్పంచిగా ఒక్కరే నామినేషన్ వేశారు. ఈ నేపథ్యంలో ఆమెను ఏకగ్రీవంగా ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. జమ్ము గురమ్మ ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి (ఈఓపిఆర్‌డి) అన్నపూర్ణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు ఉప సర్పంచ్‌గా నియామక పత్రాన్ని అందజేశారు. తమను ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్న గ్రామ పెద్దలకు పార్టీ కార్యకర్తలకు నేతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా గ్రామ అభివృద్ధికి తలవంత కృషి చేస్తానని తెలిపారు. గ్రామ సర్పంచ్ జము, పార్వతి మాజీ మండల పార్టీ అధ్యక్షులు జమ్ము సోమనాయుడు తదితరులంతా అభినందనలు తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# మజ్జి ప్రణీత్‌కి ఘన నివాళి



విజయనగరం, మార్చి 28, ప్రభాతవార్త ప్రతినిధి

విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు ద్వితీయ పుత్రుడు మజ్జి ప్రణీత్ మరణం తర్వాత 10వ రోజున చిన్న శ్రీను, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, కురుపాం మాజీ శాసనసభ్యులు నిమకు జయరాజు, వివిధ మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు పంచాయతీ ప్రెసిడెంట్లు, ఎంపీటీసీలు, మాజీ చైర్మన్లు, మాజీ డైరెక్టర్లు, ఇలా ప్రముఖులు పరామర్శించి చైర్మన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ప్రణీత్‌కి నివాళులర్పించారు.

# అమ్మవారి ఆలయ సమీపంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

## ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు

చీపురుపల్లి, మార్చి 28, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ సమీపంలో శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయమునకు సంబంధించిన నీటి కాలువ గెడ్డ వాగును కొంతమంది ఆక్రమణదారులు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడు తున్నారని ఆక్రమణదారులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు అధికారులకు ఫిర్యాదు చేశారు. చీపురుపల్లిలో గల శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ సమీపములో గల గెడ్డ వాగు ద్వారా రెండు మూడు చెరువుల నుంచి నీరు ప్రవహిస్తుందని ఆయన అన్నారు. గెడ వాగు ఆక్రమణ ద్వారా నీటి ప్రవాహం నిలిచిపోయి రైతులకు ఇబ్బందులు కలుగుతుందని ఆయన ఫిర్యాదుల పేర్కొన్నారు. ఆక్రమణంలో తొలగించి ఆక్రమణ దారులపై తగుచర్య తీసుకుని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించి జల ఆధారమైనటువంటి వాగులను కాపాడాలని గవిడి అధికారులను కోరారు. ఈ మేరకు చీపురుపల్లి ఎస్సై దామోదర్‌రావునకు గవిడి నాగరాజు ఫిర్యాదును అందజేశారు.

# ఆక్రమణల తొలగింపు..



గజపతినగరం, మార్చి 28, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రహరీ గోడని ఆనుకుని ఉన్న ఆక్రమణలను రెవెన్యూ, పంచాయతీ అధికారులు తొలగించారు. ఈ ప్రహరీ గోడని అను కుని ఇల్లు నిర్మించిన సత్యవతి, అలాగే మరో ముగ్గురు ఆక్రమణ దారులకు 15 రోజులు క్రితం విఆర్ఓ హరిబాబు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులకు ఎటువంటి సమాధానం ఇవ్వకపోవడంతో శుక్రవారం జెసిబి సహకారంతో ఆక్రమణలను కూల్చివేశారు. ఈ తొలగింపు ప్రక్రియను గజపతినగరం పంచాయతీ ఈవో జనార్దన్‌రావు, వీఆర్వో హరిబాబు పర్యవేక్షించారు.

# ఉపాది హామీ పథక సామాజిక తనిఖీ ప్రజా వేదిక నేడు

గరివిడి, మార్చి,28 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కి సంభందించి 18 వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహిస్తునట్లు ఎంపిడివో సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 ఏప్రిల్ 1 నుండి, 2024 మార్చి 31 వరకు ఉపాది పథకంలో జరిగిన పనులకి చెల్లింపులు పైన, అలాగే ఉపాధి పథకం నిధులతో వివిధ శాఖల ద్వారా నిర్వహించిన పనులు చెల్లింపులకి సంభందించి మండలంలోగల 30 పంచాయతీల్లో సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించామని ఎంపిడిఓ పేర్కొన్నారు. గ్రామ సభల్లో వచ్చిన సామాజిక తనిఖీ ఫలితాలు పై నేడు జరిగే ప్రజా వేదికలో చర్చించనున్నామని ఆయన తెలిపారు.

# కురుపాం ఏఎంసి చైర్మన్‌గా కద్రక కళావతి

కురుపాం,మార్చి,28 ప్రభాతవార్త



కురుపాం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కద్రక కళావతిని కూటమి ప్రభుత్వము నియమించింది .శుక్రవారం రాష్ట్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌లను ప్రభుత్వం నియమించింది. అందులో కురుపాం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కె.కళావతిని నియమించింది. ఇంత కాలం దొబ్బుచులాడుతున్న కురుపాం మార్కెట్ కమిటీ నియమకాన్ని దీంతో తెరపడింది. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి సహకారంతో నిధులు అధికంగా తీసుకొచ్చి అభివృద్ధి పదంలో నడుపుతానని ఆమె అన్నారు కళావతి నీ కూటమి నాయకులు అభినందనలు తెలియజేశారు

పబ్లిక్ నోటీసు

**ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్**

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి. నెం ABC - CS/006/2015
HO : ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.
BO: ABCCS: # 8-25-9, Sainagar, Thotapalem, Vizianagaram-535002, Ph: 08922-228822.

ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిష్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్జ్ మెంట్ ద్వారా మా బ్యాంకు కు తెలియ పరచవలసినదిగా కోరుతున్నాము.

| Sl.No | Applicant Name & Present Address | Description of the Mortgaged Property |
| --- | --- | --- |
| 1 | Sri Raghavapudi Venkata Nageswara sarma ,G.L. No. 83688 S/o. (late) Sri R V Maheswara Rao Cell:9182569826/9912080570/9398619593 | The property which is an extent of undivided and unspecified site of 23 Sq.yards out of 489 Sq.Yards of RCC Roofed building under the name and style of "LAKSHMI KAMESWARI RESIDENCY", Second Floor,D.no:11-86, Flat No:SF-5 (With plinith area of 700 sft including common area), in R.S NO:105/1 , Asst No: 2090. Situated at Pedathadivada (V&GP), Denkada Mandal, Vizianagaram District-535006. Value: Rs. 23.40 Lakhs. |
| 2 | Sri Jayanthi Surya Prakash Rao, Gl.No :93652(A) S/o. (Late) J Narayana Murthy Cell:9676969024/6300660248 | The property which is an extent of 225 Sq.yards of site along with RCC roofed residential building therein, in R.S.No: 126/14, PlotNo.59,DoorNo.8-18-896/1,wardno.33,AsstNo:1093027998, Situated at Sanjeeva Nagar,Vantitadi Agraharam, Vizianagaram (M), Vizianagaram District-530027. Value: Rs.34.69 Lakhs. |
| VIZIANAGARAM Date: 28.03.2025 | | Branch Manager M V N MURTY Cell: 9281029462/8555833588 |

# పక్షుల్ని ప్రేమిద్దాం కాపాడుదాం



కంచిలి, మార్చి 28, ప్రభాతవార్త

ఇటీవల తీవ్ర ఉష్ణోగ్రత కలిగి ఎండలకు కొన్ని పక్షులు చనిపోవుచున్నందున బూరగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పక్షుల్ని ప్రేమిద్దాం కాపాడుదాం అంటూ ముందుకు వచ్చారు. బూరగాం ఉన్నత పాఠశాల ఆవరణలో గత రెండు రోజులుగా భారీ ఎండలకు కాకులు చనిపోవడం గమనించి వాటికి నీరు అవసరమని నీరు అందించే ప్రయత్నం చేశారు. ఖాళీ పాత్రలలో నీరు నిల్వ ఉండే విధంగా గోడలపై ఖాళీ స్థలాల్లో చెట్లపై సన్‌సైడ్‌లపై అమర్చారు. రెండ తీవ్రతకు కాకులు విలవిల కొట్టుకుంటున్న కాకికి నీరు త్రాగించి ప్రాణం కాపాడారు. ఈ సందర్భంగా కాకి నీరు కథను విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. కాకి ఆత్మకథను చార్ట్‌లో రాసి తోటి విద్యార్థులకు పక్షుల కష్టాలను వివరించే విధంగా ప్రదర్శించారు. విద్యార్థులు ఈ విధంగా పక్షులను ప్రేమించి కాపాడే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ను, ఉపాధ్యాయులు అభినందించారు.

# పెద్దతామరాపల్లిలో ఆవుదూడల ప్రదర్శన

నందిగాం, మార్చి 28, ప్రభాతవార్త



నందిగాం మండలంలోని పెద్దతామరాపల్లిలో ఆవుదూడల ప్రదర్శన నిర్వహించారు. గురు వారం పెద్దతామరాపల్లిలో టెక్కలి నియోజక వర్గ ఓ సంక్షేమ సంఘం వారు నిర్వహిం చారు. పోటీల్లో 30 దూడలు పాల్గొనగా ప్రథమ బహుమతి గేదెల కృష్ణారావు (పోతు లూరు) తమిరె లక్ష్మీనారాయణ (బెజ్జిపల్లి), బొడ్డ భారతి (వేములవాడ) మొదటి మూడు బహుమతులు గెలుచుకోగా మొదటి బహుమతి రూ.30వేలు చిన్నమనాయుడు, రెండో బహుమతి రూ.20వేలు పోలాకి వాసు, మూడో బహుమతి రూ.15వేలు వంకల దివాకర్ అందిచారు. ఈ సందర్భంగా రైతులతో పాటు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన పశుసంవర్ధకశాఖ ఏడీ రవికృష్ణ, పశువైద్యాధికారి జి.మన్మధరావును సన్మానించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, బలరాం, రాజశేఖర్, తూలుగు మహేష్, దేవేంద్రరావు పాల్గొన్నారు.

# రాయితీ పథకాలను లబ్ధిదారులు వినియోగించుకోండి..



సీతంపేట, మార్చి 28, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోన్న రాయితీ పథకాలను గిరిజన లబ్ధిదారులు వినియోగించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం సీతంపేట ఐటీడీఏలో గిరిజన రైతులకు వివిధ రకాల యంత్ర పరికరాలను పంపిణీ చేశారు. ఐటీడీఏ ద్వారా ఇచ్చిన యంత్ర పరికరాలను లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకోవాలని గ్రామానికి ఇచ్చిన యంత్ర పరికరాలను గ్రామస్తులందరూ వినియోగించు కోవాలని సూచించారు. వీటి ద్వారా గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఐటీడీఏ ద్వారా ఇచ్చిన యంత్ర పరికరాలు బయట వ్యక్తులకు అమ్మరాదని సూచించారు. వీటిపై ఐటీడీఏ నుంచి పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, ఏపీఓ చిన్నబాబు, డిడి అన్నదొర, వెలుగు ఏపీడీ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# దోనుబాయి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి

సీతంపేట, మార్చి 28, ప్రభాతవార్త

దోనుబాయి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి సవర చలపతి(14) శుక్రవా రం ఉదయం 9గంటల సమయంలో తోటి విద్యార్థులతో ఆడుకుంటూ తన రూములో ఉన్న మంచం ఎక్కుతుండగా జారి కింద పడడంతో తలకు బలమైన గాయం తగలడంతో విద్యార్థికి సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం నిమిత్తం తరలించారు. అప్పటికే విద్యార్థి పరిస్థితి విష మంగా ఉండడంతో మృతి చెందినట్లు వైద్యులు డా.భానుప్రతాప్ ధృవీకరించారు. గిరిజన విద్యార్థి మృతి సంఘ టన తెలుసుకున్న ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి దోనుబాయి గిరిజన ఆశ్రమ పాఠశాలకు వెళ్లి విద్యార్థి మృతిపై ఆరా తీశారు. విద్యార్థుల పట్ల దృష్టి సారించని డిప్యూటీ వార్డెన్ బిడ్డిక సుబ్బా రావుకు చార్జ్‌మెమో ఇచ్చినట్లు పీఓ తెలిపారు. దీనికి సంబంధించి పూర్తి నివేదిక అందజే యాలని డీడీ అన్న దొరకు ఆదేశించారు. పాలకొండ డీఎస్పీ రాంబాబు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో దర్యాప్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థి మృతికి సంబంధించి కేసు నమోదు చేయడం జరిగిందని పోస్టుమార్టం నిమిత్తం పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు దోనుబాయి ఎస్సై తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో కక్షసాధింపులు తప్ప అభివృద్ధి శూన్యం

## వైఎస్సార్ సీపీ నాయకులు ధ్వజం

కోటబొమ్మాళి, మార్చి 28, ప్రభాతవార్త



సూపర్‌సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయక పోగా పాలనపై ప్రశ్నించే వారిపై కక్షసాధింపు చర్యలు తప్ప రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెపు రామారావులు అన్నారు. శుక్రవారం కోటబొమ్మాళి వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెక్కలి నియోజకవర్గంలో మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను అడ్డం పెట్టుకుని ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా అడ్డుపడుతూ ముఖ్యంగా ఒక సామాజిక వర్గంపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారన్నారు. మంత్రులు, అధికార పార్టీ నాయకులు ఎన్ని కక్ష సాధింపు చర్యలు చేపట్టినా ప్రజలు, వైకాపా కార్యకర్తలు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైపే ఉన్నారన్నది నిన్నటి ఎన్నికల విజయాలు చూస్తే అర్ధమవు తుందన్నారు. సూపర్‌సిక్స్ పథకాలు అందిస్తామని ప్రజలను మభ్యపెట్టి ఘోరంగా మోసం చేశారని వారు పేర్కొన్నారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు సొంత నియోజకవర్గంలో ఖరీఫ్‌లో రైతులు పండించిన వరి పంటను కొనుగోలు చేయక ఇంకా పొలాల్లోనే ఉన్నాయని రైతులు ఉసూరుమంటున్నారని వారు పేర్కొన్నారు. మంత్రి తన కార్యాలయంలో సమావేశాలు పెట్టడం మాని గ్రామాల్లో పర్యటిస్తే రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు అర్థమవుతాయని వారు తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ వెంకటరావు, దుక్క రామకృష్ణ, కళ్ల సంజీవరావు, బగాది దివాకర్, మెండ జగన్నాధం, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణనీయమైన విస్తరణ ది అమెజాన్

ఎచ్చెర్ల, మార్చి 28, ప్రభాతవార్త

అమెజాన్ ఇండియా అమెజాన్ ఫ్రెష్, గణనీయమైన విస్తరణను ప్రకటించింది. దీని పూర్తి బాస్కెట్ కిరాణా సరుకుల సేవలు ఇప్పుడు దేశవ్యాప్తంగా 170 నగరాలు/పట్టణాలలో విస్తరించాయి. ఈ విస్తరణ హెచ్ 2'24 వెర్సెస్ హెచ్ 2'23లో అమెజాన్ ఫ్రెష్, ప్రభావితవరిచే 50శాతం ఇయర్ ఓవర్ ఇయర్ వృద్ధి సమయంలోనే కలిగింది. అమెజాన్ డాట్ ఇన్‌పై అత్యంత వృద్ధి చెందే శ్రేణులలో ఒకటిగా తన స్థానాన్ని బలపర్చింది.

# హోం షాపింగ్ స్ప్రీ

ఎచ్చెర్ల, మార్చి 28, ప్రభాతవార్త

గృహ, వంటగది, ఇంకా ఎయిర్ కూలర్లు, రెఫ్రిజిరేటర్లు, వాక్యూమ్ క్లీనర్లు, వాటర్ బాటిళ్లు కర్టెన్లు వంటి మరెన్నో బెస్ట్ సెల్లర్ ఉత్పత్తుల విస్తృతశ్రేణిపై ఆకర్షణీయమైన డీల్స్‌ను కస్టమర్లకు అందించేందుకు హోం షాపింగ్ స్ప్రీ వేసవి సంచికతో అమెజాన్ డాట్ ఇన్ మళ్లీ వచ్చేసింది. ల్యూమినస్, నార్వాల్ బజాజ్ ది బెటర్ హోమ్ ఇంకా మరెన్నో అగ్రశ్రేణి, అత్యుత్తమంగా విష్ లిస్ట్ చేయబడిన ఉత్పత్తులపై 2025 ఏప్రిల్ 1 నుంచి 5వ తేదీ వరకు కస్టమర్లు ఉత్తేజకరమైన డీల్స్‌ను పొందవచ్చు.

# తూర్పుకాపులను ఓబీసీ జాబితాలో చేర్చండి

వీరఘట్టం, మార్చి 27, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉత్తరాంధ్ర మినహా మిగిలిన 20 జిల్లాల్లో నివసిస్తున్న తూర్పుకాపు కులానికి ఓబిసి జాబితాలో చేర్చాలనే డిమాండ్‌పై గురువారం న్యూఢిల్లీ పార్లమెంట్ భవన్‌లో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు నేతృత్వంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్ర కుమార్, జాతీయ ఎస్సీ బీసీ చైర్మన్ హన్సరాజ్ గంగారాం, బిజెపి జాతీయ ఓబిసి చైర్మన్ లక్ష్మణ్, మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు కులాలకు ఓబిసి రిజర్వేషన్ కల్పించే బాధ్యత తీసుకుంటామని అన్నారు. తూర్పుకాపు, కళింగ కోమటి, అరవల, శిష్టకరణ, సొండి సామాజిక వర్గాలను ఓబిసి జాబితా లో చేర్చాలనే అంశాన్ని పార్లమెంట్ ఆమోదం తెలపాలని కోరినట్లు ఎస్సీబీసీ కమిషన్ చైర్మన్ అన్నారు. అనంతరం తూర్పుకాపు సామాజిక వర్గానికి ఓబిసి రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ కేంద్రమంత్రి వీరేంద్రకుమార్‌కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ఆలిండియా తూర్పు కాపు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, ఏపీ టిబిసిఎస్ఓ.బి.సి సాధన కమిటీ చైర్మన్ పల్లా వెంకటరావు, రాష్ట్ర తూర్పుకాపు సంఘం ఓబిసి చైర్మన్ సరిపిడకల రామారావు తదితరులు ఉన్నారు.

# విద్యార్థి కుటుంబానికి అండగా ఉంటాం

## -కుటుంబానికి పది వేలు అందజేసిన ఎమ్మెల్యే జయకృష్ణ



వీరఘట్టం, మార్చి 28, ప్రభాతవార్త

దోనుబాయి ఆశ్రమ పాఠశాలలో మృతి చెందిన గిరిజన విద్యార్థి చలపతి కుటుం బానికి అండగా ఉంటామని ఈ విషయంలో దిగులు చెందవద్దని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కుటుంబ సభ్యులను ఓదార్చారు. శుక్రవారం విద్యార్థి కుటుంబ సభ్యులు పరామర్శించారు. అనుకోని సంఘటనలో ఆకస్మికంగా మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రకుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇస్తూ ప్రస్తుత ఖర్చులు కోసం మరణించిన అబ్బాయి తల్లి 10వేలు రూపాయలు అందజేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ గొర్లె నాగభూషణ్‌తో మాట్లాడి మృతదేహాన్ని తొందరగా కుటుంబ సభ్యులకు అప్పగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ప్రతినిధి బొమ్మాళి సుధాకరరావు, కూటమి యువ నాయకులు జాడ శ్రీధర్, ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి నవీన్, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జాని, భామిని, సీతంపేట కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ అధికారులపై కేసు ఉపసంహరణ



ఆముదాలవలస, మార్చి 28, ప్రభాతవార్త

నియోజకవర్గంలో పొందూరు మండలం కొల్లిపేట గ్రామం నుంచి ఆముదాలవలస మండలం నెల్లిమెట్ట గ్రామం వరకు రెల్లిగడ్డ అభివృద్ధి పనులు, నీటిపారుదల శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించారని 2023 సంవత్సరంలో అప్పటి వైకాపా ప్రభుత్వం ఐదుగురు ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తర్వాత లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే రెల్లిగడ్డ అభివృద్ధి పనులు చేపట్టాలని ఉద్దేశ్యం తో గత ప్రభుత్వంలో అన్యాయంగా ఇరిగేషన్ అధికారులపై నమోదు చేసిన కేసులను పునఃపరిశీలిం చాలని నియోజకవర్గం ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. దీనిపై స్పందించిన రాష్ట్ర ఇంజనీర్ నుంచి అడ్మినిస్ట్రేషన్ వాటర్ రిసోర్స్ డిపార్ట్‌మెంట్ వెంటనే వారిపై పెట్టిన క్రిమినల్ కేసులు ఉపసంహరించుకున్నట్లు ప్రకటించడం జరిగిందని ఎమ్మెల్యే కూన రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# జీవనోపాదుల ప్రణాళికలపై శిక్షణ

ఆముదాలవలస, మార్చి 28, ప్రభాతవార్త



మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో (వెలుగు) 2025-26 సంవత్సరంనకు స్వయం సహాయక సంఘాలకు జీవనోపాదుల ప్రణాళికలు తయారీపై శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్ర మం గ్రామ సంఘ అసిస్టెంట్లకు, ఆరు సంఘా లకు ఒకరు చొప్పున ఎంపిక చేయబడిన ఎన్యుమరేటర్లకు శిక్షణ అందించారు. ప్రతి ఎన్యుమరేటర్‌కు సంఘాలు కేటాయించబడతాయని, ఆ సంఘాలలో ఉన్న సభ్యుల కుటుంబ వివరాలు, వారికి ఇప్పుడు వస్తున్న ఆదాయ వివరాలు, రాబోయే సంవత్సరంలో వారికి కావల్సిన అప్పులు, వారు చేపట్టబోయే జీవనోపాదులు ప్రతి అంశాన్ని ఆన్‌లైన్‌లో మొబైల్ యాప్ ద్వారా ఆ సభ్యురాలు కుటుంబ జీవనో పాదుల ప్రణాళికలు నమోదు చేయాలని ఏపీఎం గురుగుబెల్లి నారాయణరావు తెలిపారు. ఇప్పటి వరకు సంఘాలలో ఉన్న తప్పులను సరి చేసి సభ్యురాలు వివరాలు భవిష్యత్తు కార్యక్రమాలపై ఎన్యుమరేట ర్లు సంఘ సభ్యులకు పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా గ్రామ సంఘ సమావేశాలు నిర్వహించి అందులో ఈ వివరాలన్నీ తెలియజేయాలని ప్రతి ఆర్థిక అవసరాన్ని గుర్తించాలని, నిధులు దుర్వినియోగం జరగకుండా చూడాలని, మొబైల్ యాప్‌లో ఎలా అప్‌లోడ్ చేయాలో మెలకువలను తెలియజేశారు. ఇక నుంచి అన్ని సంఘాలలో సంఘ సభ్యుల హాజరు తప్పని సరిగా ఉండాలని, సంఘ సమావేశం జరిగే రెగ్యులర్ స్థలాన్ని జియో ఫెన్సింగ్ చేయబడుతుందన్నారు. ప్రతి సభ్యురాలు ఫేషియల్ రిజిస్ట్రేషన్ కూడా చేయడం జరుగుతుందని, ఇక నుంచి సంఘాలలో జరిగే అన్ని లావాదేవీ లు సమావేశంలోనే జరగాలని తెలిపారు. పారదర్శకంగా, సమాచారం తప్పులు లేకుండా జరిగే ఆర్థిక లావాదేవీలలో దాపరికం లేకుండా నిధులు దుర్వినియోగం జరగకుండా పొదుపు అప్పుల ను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణలో ఎన్యుమరేటర్లు, విఓఏలు, సీసీలు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధి అందజేత



కంచిలి, మార్చి 28 ప్రభాతవార్త

మండలం పెద్దశ్రీరాంపురం గ్రామానికి చెందిన దిక్కల కేశవరావు గత కొద్ది రోజులుగా అనారో గ్యంతో బాధ పడుతున్నాడు. కేశవరావు ఆసు పత్రి ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి రూ.1,00,457ల చెక్కును ఎమ్మెల్యే అశోక్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. మాదిన రామారావు, మాదిన ప్రదీప్‌లు పాల్గొన్నారు.

# జీవనోపాధి యాప్‌పై వీఓఏలకు శిక్షణ

సంతబొమ్మాళి, మార్చి 28 ప్రభాతవార్త



స్వయంశక్తి సంఘాల మహిళలకు జీవనోపాధి ప్రణాళిక తయారీ కోసం శిక్షణ ఇస్తున్నట్లు ఏపీఎం సూర్యనారాయణ తెలిపారు. సంత బొమ్మాళి మండలంలో గల 1883 స్వయం సహాయక సంఘ సభ్యులు యొక్క 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక జీవనోపాదుల ప్రణాళిక తయారు నిమిత్తం మండలంలో గల స్వయం సహాయక సంఘాల నుంచి 304 మంది సభ్యులను ఎన్యుమరేటర్లుగా గుర్తించి వారికి నాలుగు బ్యాచ్‌లలో శిక్షణ ఇవ్వడం జరుగు తుందని ఏపీఎం చెప్పారు. ఈ శిక్షణలో సంఘంనకు సమావేశాల నిమిత్తం జియో ఫెన్సింగ్ మరియు సభ్యుల ఫేస్ క్యాప్చరింగ్ అంశాలు, జీవనోపాదుల ప్రణాళిక తయారు చేయడంలో అవలంబించవల్సిన పద్ధతులపైన శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రతి సభ్యురాలు ఒక ఎంటర్ ప్రెన్యూవర్ చేయాలని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సభ్యులు వారి యొక్క జీవనోపాదుల ప్రణాళికలు వారే తయారు చేసుకునేటట్లు వారికి అవసరమైన శిక్షణలో ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం వివిధ రకాల సంస్థల నుంచి అందించుటకు ప్రజల జీవన ప్రమాణ స్థాయి మెరుగుపర్చుటకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఏపీఎం తెలియజేశారు. ఈ శిక్షణలో ఏపీఎంతో పాటు జిల్లా సమైక్య అధ్యక్షురాలు పి.భానుమతి, మండల సమైక్య కోశాధికారి సంధ్యారాణి, సీసీలు వరదరాజు, నీలావతి, పార్వతి, చిట్టెమ్మ, సరోజిని పాల్గొన్నారు.

# విద్యార్థినులకు శక్తియాప్‌పై అవగాహన కల్పించాలి : నరసన్నపేట సీఐ జె.శ్రీనివాసరావు



నరసన్నపేట, మార్చి 28, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణకు అమల్లోకి తీసుకు వచ్చిన శక్తి యాప్ పట్ల ప్రచారం చేపట్టాలని నరసన్నపేట సీఐ జె.శ్రీనివాసరావు, ఎస్సై సిహెచ్ దుర్గాప్రసాద్ తెలిపారు. శుక్రవారం నరసన్నపేట సర్కిల్ కార్యాలయంలో మహిళా పోలీసులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థినితో పాటు మహిళలకు శక్తి యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సోమశేఖర్‌రెడ్డి



ఇచ్ఛాపురం, మార్చి 28 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది మంచాల సోమశేఖర్‌రెడ్డి ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికల్లో కార్యదర్శిగా జీరు కామేష్, కోశాధికారిగా ఆర్.దేవరాజురెడ్డిలు నియమితులయ్యారు.

# డ్వాక్రా సంఘాలు ఆర్థికంగా ఎదగాలి

బూర్జ, మార్చి 28 ప్రభాతవార్త



డ్వాక్రా స్వయంశక్తి సంఘాల కుటుం బాలు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఏపీఎం బాబూరావు అన్నారు. శుక్రవారం బూర్జ మండల వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలకు జీవనోపాధుల ప్రణాళికల తయారీపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్, మొబైల్ యాప్ ద్వారా కుటుంబ జీవనోపాదుల ప్రణాళికలు చేయాల్సిన విధానాన్ని ఏపీఎం బాబూరావు వివరించారు. భవిష్యత్తు కార్యక్రమాలపై సంఘ సభ్యులకు పూర్తిగా అవగాహన కల్పించాలని అన్నారు. ఆర్థిక లావాదేవీలు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. డ్వాక్రా సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. పొదుపు సంఘాలలో సభ్యుల యొక్క పొదుపు, అప్పుల నిల్వ పూర్తిగా తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సీసీలు, వెలుగు సిబ్బంది హాజరయ్యారు.

శ్రీకాకుళం వార్త



# ఆర్టీసీ సిబ్బందికి సన్మానం



ఇచ్ఛాపురం, మార్చి 28, ప్రభాతవార్త

కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్టీసీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఇటీవల పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ప్రభుత్వం పరీక్ష రాసే విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించింది. పలాస డిపో మేనేజర్ శ్రీనివాస్‌నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. డ్రైవర్ పోలారావు, కండక్టర్ కైలాస్, శ్రీనివాస్‌లను హెచ్ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ మహంతి, రేణుకాగౌడో, ఉప్పాడ పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లుపడ కాలనీలో మరమ్మతు పనులు

ఇచ్ఛాపురం, మార్చి 28 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 23వ వార్డు బెల్లుపడ కాలనీలో గువ్వాడ దిలీప్ సొంతఖర్చులతో మరమ్మతు పనులు చేపట్టారు. కాలువలపై కవర్‌స్లాబ్‌లు, కాలువల మరమ్మతులకు ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా ఫలితం లేకపోవడంతో కౌన్సిలర్ అన్నయ్య దిలీప్ తన సొంత నిధులతో పనులు చేపట్టారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

జలుమూరు/నరసన్నపేట, మార్చి 28 ప్రభాతవార్త

మండలంలోని నడగాం, చెన్నాపురం గ్రామాలకు చెందిన అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో చెన్నాపురంలో స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అందజేశారు. నడగాం గ్రామానికి చెందిన గోవిందమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం 1,33,405 రూపాయల చెక్కును, అదే విధంగా చెన్నాపురం గ్రామానికి చెందిన మేరుగు శోభారాణికి అనారోగ్యానికి గురైన కారణంగా సీఎం సహాయ నిధి నుంచి 1,04,244 రూపాయల చెక్కును ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అందజేశారు. ముఖ్య మంత్రి సహాయనిధి ఒక వరం వంటిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, సీనియర్ టీడీపీ నాయకులు అడపా చంద్రశేఖరరావు, గొట్ట ధర్మారావు, వంజల రామరాజు, వెలుగు శ్రీరాములు తదితరులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. వీరితోపాటు గోవిందమ్మ భర్త అప్పన్న కూడా పాల్గొన్నారు.

# దేశంలోనే ఎక్కువ సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ



జలుమూరు, మార్చి 28 ప్రభాతవార్త

జలుమూరులోని ఒక ప్రైవేట్ కళ్యాణ మండపంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదుకు సంబంధించి సభ్యత్వం కార్డులను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి చేతుల మీదుగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దేశంలో ఏ పార్టీకి లేని విధంగా కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, దేశంలో ఏ పార్టీకి లేనంత కార్యకర్తలు బలం ఒక్క తెలుగుదేశం పార్టీకి ఉందని, ఇటువంటి పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, కార్యకర్తల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్రనాయుడు, కింజరాపు సత్యనారాయణ, దుంగ స్వామిబాబు, పంచిరెడ్డి రామచంద్రరావు, మునికోటి రాంబాబు, సతీష్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రుణాలకు 467 మంది దరఖాస్తు



జలుమూరు, మార్చి 28, ప్రభాతవార్త

జలుమూరు ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం జరిగిన బీసీ రుణాలు ఇంటర్వ్యూలకు 467 మంది ధరఖాస్తు చేసుకున్నారని ఎంపీడీఓ కె.అప్పల నాయుడు తెలిపారు. చివరకు 388 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారని, ప్రభుత్వ లక్ష్యం 91 మందికేనని వెల్లడించారు. ఇంటర్వ్యూలో పలు బ్యాంక్‌ల అధికారులు, ఈఓపీఆర్‌డి ఉమామహేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్పర్ పోస్టులు భర్తీకి దరఖాస్తులాహ్వానం

సీతంపేట, మార్చి 28 ప్రభాతవార్త

సీతంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో నిర్వహిస్తున్న రాజుగాడి గూడ, వేంపలగూడ అంగన్వాడీ కేంద్రాలలో రెండు హెల్పర్ పోస్టుల భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ పి.రంగలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత అయి వివాహమై స్థానికంగా ఉన్న గిరిజన మహిళలు తమ ధరఖాస్తులను ఏప్రిల్ 4వ తేదీ లోపు సీడీపీఓ కార్యాలయానికి అందజేయాలన్నారు. తదుపరి వివరాలు సీడీపీఓ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

# అందుబాటులోకి వాటర్ ట్యాంక్

సీతంపేట, మార్చి 28 ప్రభాతవార్త

ధోనుబాయి రోడ్డు సమీపంలో ఉన్న ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకు మరమ్మతు పనులు పూర్తి కావడంతో ఈ నెల 29 శనివారం నుంచి నిరంతరాయంగా నీటి సరఫరా అందజేయడం జరుగు తుందని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏవైనా లోపాలుంటే తమ దృష్టికి తీసుకు రావాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# ఏఎంసీ చైర్మన్‌గా సంధ్యారాణి



సీతంపేట, మార్చి 28 ప్రభాతవార్త

పాలకొండ ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బిడ్డిక సంధ్యా రాణిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అతి చిన్న వయస్సులోనే సంధ్యారాణికి ఈ పదవి దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జనసేన పార్టీ గెలుపునకు ఆమె ఎంతగానో కృషి చేశారని దాని దృష్టిలో పెట్టుకుని పాలకొండ నియోజకవర్గం ఎమ్మె ల్యే నిమ్మక జయకృష్ణ ఆశీస్సులతో ఎఎంసి చైర్మన్ పదవి దక్కడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

# బూర్జ మండల సర్వసభ్య సమావేశం

బూర్జ, మార్చి 28 ప్రభాతవార్త



మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కె.దీప అధ్యక్షతన శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రారంభైంది. ప్రజలచే ఎన్నుకోబడ్డ ఎంపీటీసీ సభ్యులపైన తమకు మండల పరిషత్‌లో జరుగుతున్న పనుల విషయంలో నామమాత్రానికైనా సమాచారం ఇవ్వడం లేదని ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు అందరూ కలిసి ఎంపీడీఓకు నిలదీశారు. మండల పరిషత్‌కు వచ్చిన నిధులు విషయంలోనూ, చేస్తున్న అభివృద్ధి పనుల తీర్మానాల్లోనూ చేసి ఎలా పనులు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశానికి తెలుగుదేశం కూటమి నాయకులు హాజరు కాలేదు. మామిడివలస ఎంపీటీసీ రాంబాబు తోటవాడ గ్రామంలో కొంత మంది పెన్షన్లు తొలగించారని ఎంపీడీఓకు తెలియజేశారు. నీలాదేపురం ఎంపీటీసీ నర్సింగరావు కూడా ఉపాధి హామీ పథకంలో అనేక అవకతవకలు జరిగాయని ఎంపీడీఓను నిలదీశారు. మండలంలో 11 మంది ఎంపీటీసీలు ఉంటే ఐదుగురు సభ్యులు మాత్రమే హాజరయ్యారు. బూర్జ మండలంలో 2025-26 సంవత్సరంకు సంబంధించి బడ్జెట్‌ను సభ్యులు తీర్మానం చేసి ఆమోదించారు. ప్రారంభ నిల్వ రూ.70,43,043, ఆదాయం రూ.40,84,02,500లు మొత్తం రూ.50,55,35,440లు. వ్యయం రూ.40,83,34,500 లు, ముగింపు నిల్వ రూ.7,14,046 కేటాయించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ రామారావు, వైస్ ఎంపీపీలు పి.సూర్యారావు, కృష్ణమూర్తినాయుడు, వైసీపీ మండల అధ్యక్షుడు గోవిందరావు, ఎంపీడీఓ తిరుపతిరావు, ఏఓ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# టోనింగ్‌తో తాజాదనం !



ఈ వేసవిలో టోనర్‌తో మేకప్‌ను ఎక్కువసేపు ఉంచుకోవచ్చు. చర్మ సంరక్షణ, పీహెచ్ స్థాయిలను సమన్వయం చేయగలిగే టోనర్ను తయారు చేద్దామా

**జిడ్డు చర్మానికి..** మరిగించిన కప్పు నీటిలో గుప్పెడు రేకలు వేసి చల్లార్చాలి. మేకప్ వేసే ముందు దీన్ని స్ప్రే చేస్తే చర్మం మృదువుగా, తాజాగా ఉంటుంది. కాసిని వేపాకులు నీటిలో వేసి మరగనిచ్చి చల్లార్చాలి. ఔషధగుణాలు మెండుగా ఉంటే ఈ టోనర్ ముఖంపై మొటిమలు, మచ్చలను నివారించి, జిడ్డును తొలగిస్తుంది. కప్పు నీటిలో రెండు గ్రీన్ టీ ప్యాక్స్ మరిగించి చల్లార్చాలి. క్లెన్సింగ్ తర్వాత దీన్లో ముంచిన దూదిని ముఖానికి అద్దితే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి తేమనిచ్చి, బిగుతుగా ఉంచి వృద్ధాప్య ఛాయలను నియంత్రిస్తాయి.

**పొడి చర్మానికి...** కప్పునీళ్లలో అరకప్పు కొబ్బరిపాలు పోసి బాగా కలిపిన మిశ్రమంలో దూది ముంచి ముఖానికి రాయాలి. పొడిబారిన చర్మం తేమగా మారుతుంది. ఇందులోని విటమిన్ సి, యాంటీ ఫంగల్ లక్షణాలు చర్మ సమస్యలను దూరం చేస్తాయి. బియ్యాన్ని నానబెట్టిన నీటిని ముఖంపై స్ప్రే చేస్తే మేకప్ ఎక్కువసేపు తాజాగా కనిపిస్తుంది. కప్పు నీటిలో తులసి ఆకులు మరిగించి వడకట్టి ముఖమంతా రాయాలి. ఔషధగుణాలున్న ఈ టోనర్ చర్మంపై మచ్చలు తగ్గి, ఆరోగ్యంగా మెరిసేలా చేస్తుంది. □

# వృత్తి నైపుణ్యాలుంటే.. విజయం

అమ్మాయిలు వ్యాపారంలో అడుగు పెట్టాలంటే సవాలక్ష అడ్డంకులు. కానీ వినూత్న ఆలోచన, కష్టపడే నైజం, వృత్తినైపుణ్యాలుంటే విజయం వెతుక్కుంటూ వస్తుందనడానికి ఈ మహిళలు నిదర్శనం. వీళ్ల స్థాపించిన సంస్థలు యూనికార్న్ (బిలియన్ డాలర్ల విలువ) స్థాయిని అందుకుంటోంది... మరెందరికో స్ఫూర్తినిస్తున్నాయి.

**చిన్న ఆసుపత్రిగా మొదలై...**



నువ్వు గైనకాలజీ చదువమ్మా. అమ్మాయిలకు సంబంధించిన విభాగం కాబట్టి, నీకే సమస్యలు ఉండవు... నాన్న ఇచ్చిన సలహాతో అదే ఎంచుకున్నారు గరిమా సాహ్నీ కుటుం బంలో తొలి డాక్టర్. దీంతో ఇంట్లోవాళ్ల సలహానే అనుసరించారు. ఈమెది గురు గ్రామ్. చదువయ్యాక ప్రముఖ ఆసుపత్రుల్లో సీనియర్ రెసిడెంట్గా పనిచేశారు. తరవాత బయటికొచ్చి 'ప్రెస్టిన్ కేర్' పేరుతో ఆసుపత్రి ప్రారంభించారు. దీన్ని మరింత అభివృద్ధి చేయాలనుకుని భర్త వైభవ్, స్నేహితుడు హర్సింబర్‌బిర్ సింగ్‌తో చేతులు కలిపారు. అప్పుడే వైద్యసేవలకు టెక్నాలజీని జోడిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన వచ్చిందామెకు. ముగ్గురికీ ఆలోచన నచ్చాక 'ప్రిస్టిన్ కేర్'కి కొత్తరూపు తీసుకొచ్చారు. టెక్నాలజీతో నాన్ ఎమర్జెన్సీ సర్జరీలను చేయడం మొదలుపెట్టారు. తక్కువ నొప్పి, త్వరితంగా కోలుకోవడం, సర్జరీ తాలూకు మచ్చలూ పెద్దగా కనపడకుండా చూడటం వంటి అంశాలతో వచ్చారు. ట్రీట్‌మెంట్ సులువుగా, రోగులకూ ఇబ్బంది లేకుండా ఉండటంతోపాటు. సర్జరీ తరవాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించీ శ్రద్ధ వహిస్తారు. దీంతో చాలామంది ప్రిస్టిన్ కేర్ సేవలపై ఆసక్తి చూపారు. పెట్టుబడులూ వచ్చాయి. దేశవ్యాప్తంగా ఆసుపత్రులతో ఒప్పందాలు చేసుకున్న ప్రిస్టిన్ కేర్ ప్రారంభించిన మూడేళ్లలోనే 2021లో యూనికార్న్ హోదాని దక్కించుకుంది. "కొత్తగా ఇంకా ఏం చేయగలం అని ఆలోచిస్తే చాలు. అద్భుతాలు సృష్టించొచ్చు అంటారు గరిమ.

**నెయ్యా... ఆలోచనలు నయా! ....** తన స్నేహితుల్లో కొందరు ప్రెగ్నెన్సీ మందూ డెలివరీ తర్వాత మెరుగైన సేవలూ సూచనలూ అందక ఇబ్బందిపడటాన్ని గమనించారు నైయ్య సగ్గీ. ఆ సమస్యలు పరిష్కారము చూపాలనుకున్నారు. అప్పటికి మెకిన్సీ ముంబయి కార్యాలయంలో పనిచేస్తున్నారామె. 2010లో హార్వర్డ్‌లో చదివేందుకు వెళ్లి.. తిరిగిఒచ్చాక 2014లో 'బేబిచక్ర'ను ప్రారంభించారు. ఇది అమ్మల సోషల్ నెట్‌వర్క్. దీన్లో తల్లులు తమ అనుభవాలను పంచుకోవచ్చు. వైద్యుల సలహాలు తీసుకోవచ్చు, తనకు కావాల్సిన వస్తువులు కొవొచ్చు తల్లి అయిన మహిళకు సమయం తక్కువగా ఉంటుంది. ఆ సమయంలో ఆమెకు కావాల్సింది. నమ్మకం. ఈ అంశంపైన ఇంకుపైన దృష్టి పెట్టారు నైయ్యా. ఒక దశలో ఇది 2.5కోట్ల తల్లులకూ, 10వేల డాక్టర్లకూ చేరువైంది. 'పెట్టుబడులకు వెళ్తే సహ వ్యవస్థాపకుల్లో అబ్బాయిలు లేరా. అని అడిగేవారు. ఆ మాటలు చాలా ఇబ్బందిగా ఉండే. ఉండేది కానీ అవి నన్ను మరింత దృఢపరిచాయి' అంటారు నైయ్యా తర్వాత కాలంలో బేబీచక్ర హార్వర్డ్ బిజినెస్ స్కూల్ పాఠమైంది. 2021లో బేబి చక్ర మరికొన్ని సంస్థలతో కలిసి గుడ్ గ్లామ్ గ్రూప్‌గా ఏర్పడింది. అదే సంవత్సరం యూనికార్న్ స్థాయిని అందు కుందా సంస్థ. ఈ గ్రూవులో 65 శాతం మహిళా ఉద్యోగులే. మీడియా కంటెంట్‌ను రూపొందించడంతోపాటు, విదేశాలకూ సౌందర్య ఉత్పత్తుల్ని ఎగుమతి చేస్తోంది సంస్థ ఇటీవల సొంతంగా 'ఎడిషన్ సంస్థను ప్రారంభించారు నైయ్యా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌లో భారత సత్తాను ప్రపంచానికి తెలియజేసేలా ఈ కుపెనీని తీర్చుదిద్దుతున్నారీ సీరియల్ ఆంత్రప్రెన్యూర్ నైయ్యా ఇద్దరు పిల్లలకు తల్లి మాతృ త్వం కెరియర్‌కు అడ్డకి కాదు, నిజానికి ప్రయాణాన్ని వేగవంతం చేసే అవకాశం అంటా రీమె. ఏంజిల్ ఇన్వెస్టర్‌గానూ మారారు.



**నచ్చిన తిండి దొరకలేదని...**



అమెరికా నుంచి అప్పుడే చెన్నైకి మకాం మార్చారు రాజోషి ఘోష్ స్థానిక వంటకాలు ఆన్‌లైన్‌లో వెతికితే సరైనవి దొరికలేదు. . అసలే ఫుడీ, తనకు నచ్చిన ఆహారం వెతికే క్రమంలో ఒక ఆలోచన తట్టింది. అదే... ఇంటి భోజనం అందించే వాటితో ఓ సంస్థను స్థాపించడం. ఆ సమయంలో తనలాగే ఆహారంపై ఆసక్తి ఉన్న తన్మయ్ పరిచయమయ్యాడు. ఇద్దరూ కలిసి యాప్‌ని రూపొందించారు. ఈ ఎదురైన సమస్యలను సులువుగా పరిష్కరించారు రాజోషి ఈమె స్వస్థలం బెంగళూరు. నేషనల్ యూని వర్సిటీ ఆఫ్ సింగ నుంచి కంప్యుటేషనల్ జీనోమిక్స్‌లో డిగ్రీ, స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్స్ ప్రోగ్రామ్ చేశారు. అవెలింక్, టెక్ సెలూన్, ఫైండ్ ఎ కడాయి, 34 క్రాస్ వంటి స్టార్టప్‌లనూ ఉన్నాయి. తన యాప్కోసం రాజోషి పనిచేసిన తీరును చూసిన ఓ స్నేహితుడు సాయమడిగాడు. అది విజయవంతం కావడంతో ఇతర దెవలపర్లు సాయంతో. కొన పనిచేశాక దీన్నే వ్యాపారంగా మలచాలన్న ఆలోచన వచ్చింది రాజోషికి అలా 2017లో 'హసుర' ప్రారంభమైంది. కన్సల్టేషన్, అప్లికేషన్ తయారీ వంటివన్నీ చేసిస్తుందీ సంస్థ. యాప్ డెవలప్‌మెంట్‌ని సులభతరం చేయడం అన్న వీళ్ల కాన్సెప్ట్ చాలా సంస్థలను ఆకర్షించింది. దీంతో వాళ్ల సేవలకు డిమాండ్ పెరిగింది. టెక్ రంగంలో అమ్మాయి. సందేహాలు సాధారణమే దీంతో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు రాజోషి. వాటన్నింటికీ ఓపికగా సమాధానాలు చెప్పుకొంటూ వచ్చారు. సంస్థల నమ్మకం సంపాదించారు. అలా చాలా సాదాసీదాగా ప్రారంభమైన హసుని ఇన్నోవేషన్ విభాగంలోనే అత్యుత్తమ ఆలోచనగా తీర్చిదిద్దారు. ఎన్నో అవార్డులు అందుకోవడమే కాదు, 2022లో 'యూనికార్న్' హోదాకీ చేర్చారు. □

# వేసవిలో అందం సౌకర్యం

ఫ్యాషన్ ఫ్యాషన్





వేసవి కాలంలో వేడికి వదులైన దుస్తులు ఇచ్చే హాయే వేరు. ఎంత సంప్రదాయాలకు విలువిచ్చే అమ్మాయైనా ఈ సమయంలో షార్ట్ హ్యాండ్స్, స్లీవ్‌లెస్‌ని మెచ్చక మానడం అంటే అతిశయోక్తి కాదు. ఈ హాయి అవసరాన్ని సూచించింది కాబట్టే, ఫ్యాషనిస్టులు ఈ లేయర్డ్ కుర్తీలు, డ్రెస్‌లను తీసుకొచ్చారు. నెట్, జార్జెట్, ఆర్గాంజా... ఇలా పలుచగా ఉంటే వస్త్రాలతో దుస్తులను కుట్టించుకోవాలంటే ఏం చేస్తాం? శాటిన్, కాటన్ రకాలను లైనింగ్ వేసుకుంటాం అవునా? ఇక్కడ అలాగే ఉంటుంది. దారాలు లేదా సన్నని పట్టీతో ఇన్నర్ స్లిప్‌ని ఇస్తారు. పైన ట్యూనిక్ తరహాలో టాప్ ఉంటుంది. ఇంట్లో హాయిగా గడిపేందుకు వీలుగా ఉండటంతోపాటు... ఆఫీసు, వేడుకకు సిద్ధమయ్యేటప్పుడు అనువుగా ఉండటం వీటి ప్రత్యేకత. ఆర్గాంజ, చందేరి, కాటన్... ఇలా అనేక వస్త్రశ్రేణుల్లో ఇవి దొరుకుతున్నాయి. స్ట్రెయిట్‌కట్, అనార్కలీ, ఫ్లోర్ లెంత్... అంటూ భిన్న డిజైన్లలో కూడా వస్తున్నాయి. పర్లేదు అనిపించిందా... స్లిప్ మీద గడిపేయొచ్చు. బయటికి అడుగు పెడుతున్నప్పుడు టాప్ని వేసుకుంటే సరి. నిమిషాల్లో లుక్కే మారిపోతుంది. ఆఫీసు, వేసవి సాయంత్రాల వేడుకలు, పిక్నిక్‌లు చాలా చక్కగా నప్పేస్తాయి. సౌకర్యానికి ప్రతిరూపంలా అనిపించట్లేదూ ఈ దుస్తులను చూస్తోంటే? అందానికి అందం అదనం. మరి మీరూ ప్రయత్నించారా... ఈ ఓవర్లీ డ్రెస్... లేయర్డ్ డ్రెస్‌లను? !









# క్యాబేజ్ మంచి పోషకాహారం

క్యాలీఫ్లవర్ లానే క్యాబేజ్ మంచి పోషకాహారం. ఇందులో విటమిన్లు, ఫొలేట్, మాంగనీస్, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, పీచు, గ్లూకోజ్, ఫ్రక్టోజ్, ఐరన్, భాస్వరం, సోడియం, జింక్, కాపర్, మాంగనీస్, ఇలా అనేక పోషకాలు ఉన్నాయి. క్యాబేజ్ రోగనిరోధకశక్తిని పెంచుతుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు నొప్పి, వాపుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇది మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. రక్త పోటును నియంతించి, కలెస్ట్రాల్ స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. రక్తం గడ్డకట్టకుండా, ఇతరత్రా గుండె జబ్బులు రాకుండా కాపాడుతుంది. ఊబకాయం రానివ్వదు. రేడియేషన్ థెరపీ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచుతుంది. క్యాన్సర్‌ను సైతం నిరోధిస్తుంది. క్యాబేజ్ రుచికరమే అయినపనపటికీ.. ఒక్కో సీజన్‌లో కాస్త వెగటు వాసన వస్తుంది. అలాంటప్పుడు కూర దించే ముందు అరకప్పు పాలు పోస్తే ఆ వాసన పోవడమే కాకుండా అదనపు రుచి వస్తుంది. కొందరు కూరల్లో గ్రేవీ కోసం ఉల్లికి బదులుగా క్యాబేజ్ వాడుతున్నారు. దీన్ని కూరగానే కాదు.. సలాడ్, సూప్ రూపాల్లోనూ తినొచ్చు. దీంతో చేసే పకోడీ సూపర్‌గా ఉంటుంది. క్యాబేజ్‌లో బ్రసెల్స్, కింగ్ క్యాబేజ్, ఆకుపచ్చ, ఎరుపు, ఊదా రంగుల క్యాబేజ్ ఇలా చాలానే రకాలున్నాయి. బలాన్నీ ఆరోగ్యాన్ని ఇచ్చే క్యాబేజ్‌ని తరచూ తిందామా మరి! □

# కండరాల క్షయ

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

మస్కులార్ ట్యూబర్క్యులోసిస్ (ఎంటి) మన శరీరంలో 600 కంటే ఎక్కువ కండరాలున్నాయి. ఒక కండరం వేలకొద్దీ సాగే ఫైబర్‌లతో కలిసి గట్టిగా ఉండి పెరిమిసియం అనే సన్నని పారదర్శక పొరతో చుట్టబడి ఉంటుంది. ప్రతి కండరానికి కండర తంతువులు నిర్మాణాత్మక ప్రమాణాలని చెప్పవచ్చు. ఇవి శరీరానికి మద్దతు, రక్షణ, వేడి, రక్త ప్రసరణ అందిస్తాయి. ఇది లాటిన్ పదం మస్కులస్ నుండి వచ్చింది. దీని అర్థం మౌస్. మన శరీరంలో కండరాలు 3 రకాలుగా ఉంటాయి.

**అస్థి కండరాలు :** వీటినే మస్క్యులో స్కెలిటల్ సిస్టమ్, లోకోమోటర్ సిస్టమ్ కండరాలు, స్ట్రైటెండ్ కండరాలు, స్వచ్ఛంద కండరాలు, చారల కండరాలు, సంకల్ప కండరాలు అని అంటారు. ఇవి ఎముకలకి కలుపబడి / అతకబడి ఉండడం వల్ల దీన్ని అస్థికండరాలంటారు. ఇవి శరీర బరువులో 40-50% దాకా ఉంటాయి.

**మృదువైన కండరాలు :** వీటినే అసంకల్పిత కండరాలు, విసరల్ కండరాలు, నున్నని కండరాలంటారు. ఇవి మన చేతన అవగాహన లేకుండానే వీటి కదలిక ఉంటుంది. వీటితో మూత్రాశయం, జీర్ణాశయం, గర్భాశయం, ధమనులు, సిరలు, రక్త నాళాలు ముఖ్యమైనవి.

**గుండె కండరాలు :** వీటినే కార్డియాక్ కండరాలు అంటారు సంకోచ వ్యాకోచాలికి అనుగుణంగా, అసంకల్పితంగా ఇవి పనిచేస్తాయి. ఈ కండరాల్లో ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ కండరాలకి క్షయవ్యాధి సోకితే దాన్ని కండరాల క్షయ లేదా మస్కులార్ క్షయ అంటారు. ఇది అరుదుగా అంటే 1-3% కేసుల్లో కీళ్ల, వెన్నెముక, ఎముకలు,లింఫ్‌నోడ్ ఇన్ఫెక్షన్ నుండి వ్యాపిస్తుంది. ఇది పురుషులకన్నా స్త్రీలలో ఎక్కువగా (2:17) కన్పిస్తుంది. ఇది 34-58 సంవత్సరాల మధ్య వయస్కుల్లో ఎక్కువగా కన్పిస్తుంది. ఇది ఆసియా, ఆఫ్రికవంటి దేశాల్లో 73.68% మందిలో కన్పిస్తుంది. ఇది ఎక్స్‌ట్రా పల్మోనరీ టి.బి. వల్ల వస్తుంది. కండరాలలో లాక్టిక్ ఆసిడ్ ఎక్కువగా ఉండడం, అధిక రక్త సరఫరా, రెటిక్యులూ ఎండోథిలియల్ మరియు లింఫాటిక్ కణజాలం తక్కువగా ఉండడం వల్ల కండరాల క్షయ వచ్చే ఆస్కారముంది. ఇది 1-5% మందిలో ఎక్కువగా ఛాతీ కండరాల్లో కన్పిస్తుంది. అంతేగాకుండా తోడలు, చేతులు, ఛాతీ,నుదురు, పిక్క కండరాలు, పిరుదులు ఎఫెక్ట్ అవుతాయి. ఇది ఒక చోట లేదా అనేక చోట్ల కన్పిస్తుంది. ఇది శరీరంలో ఒక ప్రక్కన లేదా రెండు ప్రక్కలా కన్పించవచ్చు. క్షయ కండరాల వ్యవస్థని ప్రభావితం చేసినప్పుడు కొత్త ఎముక ఏర్పడకుండా (ఫ్లోరోసిస్) చేయడమే కాకుండా ఇన్ఫెక్షన్ కండర తంతువులకి వ్యాపించడం వల్ల పారాస్పైనల్, కండరాల్లో గడ్డలు ఏర్పడతాయి. ఇవి చూడ దానికి ఒక్కోసారి మస్కులాల్ ట్యూమర్‌లాగా కన్పిస్తాయి. దీన్నే మస్కులాల్ టి.బి. ఎమ్‌టిమజిల్ టి.బి. మస్కులోసెనకలిటల్ టి.వి. స్కెలిటల్‌మజిల్ టి.బి. ట్యూబర్క్యులర్ మయోసైటిస్, ట్యూబర్క్యులార్ పాలీ మయోసైటిస్, ట్యూబర్క్యులార్ పయో మయోసైటిస్,



అస్థిపంజర కండర క్షయ అని వివిధ పేర్లతో వ్యవహరిస్తారు. యుఎస్‌లో వీరిశాతం 10 దాకా ఉంటుంది. దాదాపు 40,000 కేసుల్ని యుక్తవయస్సు వారిలో ఎక్కువగా గుర్తించడం జరిగింది. భారత్‌లో 194 కేసుల్ని గుర్తించడమైనది వీటిలో 54% వెన్నెముక, 26% కీళ్ళు, 13% పిక్కలు, 8 తుంటి, 9% మణికట్టు, 4% మృదు కండరాలలో గుర్తించడమైనది.

**కారణాలు :** ఎండమిక్ ఏరియాలో వలసలు పోయే వారిలో విదేశీ ప్రయాణాలు చేసేవారిలో, రోగనిరోధకశకినత తకునకవగా ఉన్న హెచ్‌ఐవి కొవిడ:-19, కేన్సర్, డయాబెటిస్, కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో ఎక్కువగా కన్పిస్తుంది. పోషకాహార లోపం ఉననవారిలో ఇమ్యూనిటీని దెబ్బతీసే స్టీరాయిడ్స్, ఆంటి బయాటిక్ మందుల వల్ల,ఆటో ఇమ్యూన్ డిసీజెస్, రుమటాలజికల్ వ్యాధులతో బాధపడేవారిలో, ఉపరి తిత్తుల వ్యాధులున్నవారిలో కండరాలక్షయ ఎకునకవగా వచ్చే ఆస్కార ముంది. □

# జ్ఞానప్రదాత

జ్ఞానప్రదాత దత్తాత్రేయుని రూపం అపురూపమైంది. అది సచ్చిదానంద రూపం. జడలు కట్టడం, పులిచర్మాన్ని ధరించటం వైరాగ్యం, తపస్సు, ధ్యానాలకు గుర్తు, భూమాతకు, ధర్మానికి ప్రతీక అయిన గోవు ఆయనను వెన్నంటే ఉంటుంది. అటే దత్తాత్రేయుడు ధర్మరక్షకుడని, గోరక్షకుడని తేటతెల్లమవుతుంది. వారి వెంట ఉండే నాలుగుశునాకాలు చతర్వేదాలకు నిదర్శనం.అలాగే స్వామి భస్మధారణ నిరాడంబరత్వానికి, అక్షమాల జప ప్రాధాన్యానికి చిహ్నాలు. అందుకే ఆ దివ్యమూర్తిని మన మహర్షులు, భక్తులు. సకల ధర్మాలూ అడు గంటి పోయి, ఏం చేయాలో తెలియని అయోమయ స్థితి ఆవరించిన కలియుగంలో దత్తాత్రేయుని ఆశ్ర యించి శరణు వేడటమే కర్తవ్యమని గ్రహిస్తారు. పురాణ కథను అనుసరించి ఒకసారి చతుర్ముఖ బ్రహ్మ వేదాలను మర్చిపోతే దత్తాత్రేయుడే ఆయనకు వేదదానం చేశాడు. మరొకప్పుడు జంభాసురుడనే రాక్షసుడి బాధ నుంచి దేవతలను ఆ స్వామే రక్షించాడు. కార్త వీర్యార్జునుడు దత్తుడి కోసం తపస్సు చేసి వెయ్యి చేతులు, నిత్యయౌవనం వరాలుగా పొందాడు. అదే విధంగా ప్రహ్లాదుడికి ముని రూపంలో ప్రత్యక్షమై ఆత్మజ్ఞానాన్ని బోధించాడు. ఇలా అనంత కరుణాసముద్రడై భక్తులకు జ్ఞానం, ఆనందం ప్రసాదించిందే దత్తాత్రేయ అవతారం. అందుకే అన్నమయ్య కూడా తిరుమల కొండపై ఏడుకొండల స్వామిలో దత్తాత్రేయుని దర్శంచుకుని కీర్తనలతో స్తుతించాడు. దత్తాత్రేయుని రెండో అవతారం శ్రీనరసింహ సరస్వతి. అంబ అనే భక్తురాలికి కుమారుడిగా ఆవిర్భవించిన రూపమిది. ఆ మహానుభావుడి మూడో అవతారం మాణిక్‌ప్రభు. దత్తుడి మరో రెండు అవతారాలు అక్కల్‌కోట మహారాజు, శిరిడీ సాయిబాబా. ఈ రెండు అవతారాల నుంచే దత్తావతారులు అవధూత మార్గాన్ని అనుసరించటం ఆరంభమైంది. అవధూత అంటే శరీరం మీద ఆచ్ఛాదనతో సహా లౌకిక బంధాలన్నీ వదిలిన సన్యాసి. అందుకే వీరి తల్లి దండ్రుల వివరాలు, పుట్టిన తేదీ, ప్రదేశం తదితర వివరాలు అలభ్యం. ఇది దత్తాత్రేయ స్వామి అవతార లీల. □

ఆధ్యాత్మికం

# మధ్య రాత్రి ఆకలా ?



మధ్య రాత్రిలో ఎక్కువగా ఆకలేస్తుంటుంది. లేచి ఏదో ఒకటి తినాల్సిందే. కొన్నిసార్లయితే భోజనం చేసిన గంటకే మళ్లీ తినాలనిపిస్తుంది. కొందరికి చాక్లెట్లూ, స్వీట్లూ తినందే నిద్రపట్టదు. దీనంతటికీ జీవనశైలిలో మార్పులే కారణం అంటున్నారు నిపుణులు.

+. ఆకలికి కారణమైన హార్మోన్లలో లెప్టిన్ ఒకటి నిద్రలేమితో బాధపడుతున్న వారిలో ఇది ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. దాంతో పెరుగుతుంది. మెలటోనిన్, కార్టిసాల్ స్థాయిలు పెరగడం లేదా కొన్ని అకలిని ప్రభావితం చేస్తాయి. దీనివల్లే కాన్నో హైడ్రిల్స్ తినాలనే కోరికా పెరుగుతుందట. అందుకే కొందరికి స్వీట్ తింటే కానీ నిద్రపట్టదు.

+ చాలామంది ఉదయం అల్పాహారం తినరు: మధ్యాహ్న భోజనమూ అరకొరే సరైన సమయాన్నీ పాటించను. జంక్ లేదా పోషకాలు తక్కువ ఉండే ఆహారాన్ని తింటారు. అలాంటి వారికి రాత్రుళ్ల ఎక్కువగా ఆకలి అనిపిస్తుంది.

+ నిద్రపోయేముందుస్క్రోలింగ్ చేయడం కూడా రాత్రివేళ ఎక్కువగా తినడానికి కారణమవుతుంచు కాబట్టి ఈ అలవాట్లని సరిచేసుకుంటే ఆకలిని నియంత్రించుకోగలం. □

# నిమ్మగడ్డితో అజీర్తి దూరం !



టీ, కాఫీల స్థానంలో ఏదైనా మేలు చేస్తే పానీయం తాగాలనుకుంటున్నారా? అయితే నిమ్మగడ్డిని మించిన ప్రత్యామ్నాయం లేదు. ఎందుకంటే దీనితో చేసిన టీ.. వేసవిలో చక్కని ఉపశమనం ఇవ్వడంతోపాటు అనేక ప్రయోజనాలను అందిస్తుంది..నిమ్మగడ్డిని నీళ్లలో వేసి మరిగించి ఆ టీ తీసుకుంటే. అజీర్ణం, కడుపు నొప్పి, గ్యాస్ట్రిక్, అల్సర్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణాశయంలోని సున్నితమైన పొరల్ని రక్షిస్తుంది. . వేసవిలో చెమట రూపంలో శరీరం కోల్పోయిన పోషకాలను ఈ టీ తిరిగి అందించి వికారం వంటి సమస్యలు రాకుండా చూస్తుంది. అధిక బరువుతో బాధపడేవారు నిమ్మరసంతో కలిపి తీసుకుంటే ప్రయోజనం ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయులను పెరగకుండా చూస్తుంది.. నిమ్మగడ్డిని మరిగించి ఆ నీటిని తల స్నానానికి వాడితే చుండ్రు అదుపులో ఉంటుంది.. అయితే గర్భధారణ సమయంలో, పాలిచ్చే తల్లులు ఈ నిమ్మగడ్డిని తీసుకోకపోవడమే మంచిది. □

# 'లవ్ యువర్ ఫాదర్' ప్రిరిలీజ్ ఈవెంట్

దివంగత లెజెండరీ సింగర్ ఎస్పి బాలసుబ్రహ్మణ్యం తనయుడు సింగర్ ఎస్పి చరణ్ చాలా ఏళ్ళ తర్వాత లైఫ్ (లవ్ యువర్ ఫాదర్) అనే సినిమాతో మళ్ళీ రీ ఎంట్రీ ఇస్తున్నారు. మనీషా ఆర్ట్స్, అన్నపరెడ్డి స్టూడియోస్ బ్యానర్స్ పై కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ, రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో ఈ లైఫ్ (లవ్ యువర్ ఫాదర్) సినిమా రాబోతుంది. శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా ఎస్పి చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా.. వంటి నటీ నటులు ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమాకు సీనియర్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్‌కి ముఖ్య అతిధిగా




ఎంఎల్ఎ మల్లా రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా హీరో శ్రీ హర్ష మాట్లాడుతూ, ముందుగా ముఖ్య అతిధి మల్లా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మల్లా రెడ్డి ఈ సినిమాలో నటించి ఉంటే బాగుండని కోరారు. ఆయన ఈ సినిమాలో నటించి ఉంటే, పాన్ వరల్డ్ సినిమా అయ్యేదని, ఆయన నటించకపోవడం వల్ల పాన్ ఇండియా సినిమా అయ్యిందని అన్నారు. అలాగే శ్రీ హర్ష ఈ సందర్భంగా తన తల్లిదండ్రులను గుర్తు చేసుకున్నారు. ఈ సినిమాని నిర్మించిన తన తండ్రి రామస్వామి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సినిమాని ఇంత అద్భుతంగా తీసిన డైరెక్టర్ పవన్ కేతరాజుకి ఎంతో రుణపడి ఉంటాననని అన్నారు. మణి శర్మ లాంటి మ్యూజిక్ డైరెక్టర్ తన సినిమాకి సంగీతం ఇవ్వడం తన అదృష్టమని అన్నారు. ఇక ఎంఎల్ఎ మల్లా రెడ్డి మాట్లాడుతూ, ముందుగా ప్రేక్షకులకు నమస్కారాలు తెలిపారు. ఈ సినిమాని పాన్ ఇండియా భాషల్లో తీశారని తెలిసి ఆశ్చర్యపోయా అన్నారు. హీరో శ్రీ హర్ష తమిళ హీరో విజయ్ కంటే స్మార్ట్‌గా ఉన్నారని అన్నారు. హీరోయిన్ కషిక కపూర్ మంచి కసి కసిగా బాగుందని సరదాగా అన్నారు. శ్రీ హర్ష తమ కాలేజీ స్టూడెంట్ అని, వాళ్ళ తండ్రి తమ కాలేజీ ప్రిన్సిపాల్ అని, వీళ్ళు సినిమా చెయ్యడం తనకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. అలాగే ఈ సినిమాలో పని చేసిన నటినటులకి అభినందనలు తెలిపారు. డైరెక్టర్ ప్రవీణ్ కేతరాజుని ఇంత అద్భుతమైన సినిమా తీసినందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఈవెంట్ కోసం తాను అసెంబ్లీ పనులు మానుకొని మరీ వచ్చానన్నారు. ఈ సినిమా కచ్చితంగా చాలా పెద్ద హిట్ అవ్వాలని, ప్రేక్షకులు ఈ సినిమాని ఆదరించి పాన్ ఇండియా హిట్ చెయ్యాలని ఎంఎల్ఎ మల్లా రెడ్డి కోరారు. ఇక డైరెక్టర్ పవన్ మాట్లాడుతూ, తమని దీవించడానికి వచ్చిన ముఖ్య అతిధి మల్లా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశం ఇచ్చినందుకు నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చరణ్ ఈ సినిమా చేయబట్టే చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. బాల సుబ్రహ్మణ్యం, చరణ్‌ని మనకు గిఫ్ట్‌గా ఇచ్చారని ఆయన్ని పొగడ్తలతో ముంచెత్తారు. బాల సుబ్రహ్మణ్యం ఎక్కడున్నా కూడా చరణ్‌ని, మమ్మల్ని దీవిస్తూ ఉంటారని అన్నారు. బాలులేని లోటు చరణ్‌తో తీరిపోయిందని అన్నారు. చరణ్‌ఇచ్చిన కోపరేషన్ వల్లే ఈ సినిమా ఇంత బాగా వచ్చింది అన్నారు. అలాగే నటుడు ప్రవీణ్‌కి కూడా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రఘుబాబు, ఇతర నటినటులకి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకాఈసినిమాకి పని చేసిన సీనియర్ టెక్నీషియన్స్ శ్యామ్, మణి శర్మకి కృతజ్ఞతలు తెలిపారు.

# అభిమన్యు సింగ్ ప్రతీ నటనలోనూ కొత్త కోణం

నటుడు అభిమన్యు సింగ్ ఎల్2: ఎంపురాన్‌తో మలయాళ సినిమాలో అరంగేట్రం చేశారు. ఆయన మొదటి సినిమానే ఇంత విస్తృత స్థాయి, బిగ్ స్కేల్ ఉన్న చిత్రం కావడంతో ఆయన్ను అదృష్టం వరిం చిందనే చెప్పాలి. గబ్బర్ సింగ్ చిత్రంతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకొని పలు సూపర్ హిట్ చిత్రాల్లో నటించారు. ఇప్పుడు సూపర్‌స్టార్ మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్, కరోలిన్ కోజియోల్ వంటి హాలీవుడ్ నటులతో కలిసి ఎంపురాన్ చిత్రంలో మెయిన్ విలన్‌గా నటించారు. ఈ సినిమాలో అభిమన్యు సింగ్ నటన చాలా బాగుందని, ఎంతో ప్రత్యేకంగా ఉందని ప్రేక్షకులు మాట్లాడం విశేషం. ఈ సందర్భంగా నటుడు అభిమన్యు.. ఎంపురాన్ సినిమాలోని తన పాత్రను ప్రజలు ఆదరిస్తున్నందుకు చాలా కృతజ్ఞుడిని తెలిపారు. దేశవ్యాప్తంగా మంచి ప్రశంసలు అందుతున్నాయి. ఒక నటుడికి ఇంతకంటే ఎక్కువ ఏమీ కావాలి అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అభిమన్యు సింగ్ ప్రస్తుతం ఒజి చిత్రంలో నటిస్తున్నారు. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తుండగా అభిమన్యు విలన్‌గా నటిస్తున్నాడు. తెలుగు సినిమాల్లో ఉండే రెగ్యూలర్ విలన్ లా కాకుండా వీటిలో తన పాత్ర సరికొత్తగా ఉంటుందని చెప్పాడు. ఈ పాత్రకు భిన్నమైన షేడ్స్ ఉన్నాయి. పాత్ర ప్రారంభం ఎంత భిన్నంగా మొదలౌతుందో అంతే భిన్నంగా ముగుస్తుందని పేర్కొన్నారు. ఈ పాత్రను తెరమీద చేస్తున్న ప్రేక్షకులు కొన్నిసార్లు ద్వేషిస్తారు, కొన్నిసార్లు ఇష్టపడతారు అన్నారు. అలాగే డైరెక్టర్ సుజిత్ ఒక మంచి విజన్ ఉన్న దర్శకుడు అని పేర్కొన్నారు. ఓజీ సినిమా చాలా బాగా రూపొందుతుందని పవన్ కల్యాణ్‌తో రెండోసారి కలిసి పనిచేసే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఓజీతో పాటు ఆమిర్ ఖాన్ నిర్మాణంలో రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వంలో లాహోర్ 1947 అనే చిత్రంలో నటిస్తున్నట్లు చెప్పారు. ఇది భారీ బడ్జెట్ బాలీవుడ్ చిత్రం. ఈ మూవీలో కూడా చాలా భిన్నమైన పాత్రను పోషిస్తున్నట్లు తెలిపారు. ఈ సినిమా ప్రేక్షకులకు కను విందుగా ఉంటుందని ఖచ్చితంగా చెప్పగలను అని అభిమన్యు అంటున్నారు. దేవర చిత్రంలో కూడా విలన్‌గా మంచి పేరు వచ్చింది. నేను నా రాక్షసి చిత్రంతో తెలుగులో అరంగేట్రం చేసిన ఈ నటుడు, తెరపై అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టాడు. తెలుగు సినిమాలో అన్ని మంచి పాత్రలే చేశారు. ఈ సందర్భంగా ప్రతీ సినిమా తనకు కొత్త సినిమే అని, నిజానికి తన ప్రయాణం ఇప్పుడే మొదలైందని, ఇంకా చాలా దూరం వెళ్లాలని భావిస్తున్నట్లు చెప్పారు. ప్రతీ పాత్ర తనకు ఛాలెంజ్ అని, ఏ పాత్ర చేసినా నటుడిగా తనను తాను నిరూపించు కోవడానికి ప్రయత్నిస్తానని చెప్పారు. నటన అనేది కేవలం రెండు సంవత్సరాల్లో పరిపూర్ణంగా సాధించే విషయం కాదు. నటన ఒక కళ, కొన్నిసార్లు జీవితకాలం సరిపోదు సంపూర్ణంగా చేయడానికి అని తెలిపారు. ఇప్పుడు సినిమా చాలా మారిందని ప్రపంచ సినిమాలను ప్రేక్షకులు చూస్తున్నారని, అందుకే ప్రతీ సారి ఒకేలా చేస్తే కుదరదు అని అభిమన్యు సింగ్ అంటున్నారు. పాత్రకు తగ్గట్లు ఒదిగిపోవడం నేర్చుకున్న నటులే ఎక్కువకాలం ఈ పరిశ్రమలో రాణిస్తారు అని చెప్పారు. ప్రస్తుతం విలన్ పాత్రలో పాటు కొన్ని కీలకమైన పాత్రలు చేస్తున్నట్లు.. ఏ దానికి అదే ప్రత్యేకంగా ఉండేలా చూసుకుంటానని అభిమన్యు సింగ్ చెప్పారు. విలన్‌గా ఎన్ని సార్లు తెరమీద కనిపించినా ప్రేక్షకులకు బోర్ కొట్టకపోవడానికి కారణం ఆయన తీసుకునే జాగ్రత్తలే అని అభిమన్యు సింగ్ వెల్లడించారు.



# జపాన్‌లో తెలుగు మాట్లాడిన అభిమాని..

ప్రస్తుతం మన తెలుగు సినిమా ఖ్యాతి, తెలుగు హీరోల స్థాయి ప్రపంచ దేశాలకు విస్తరించిన సంగతి తెలిసిందే. ఇక మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ తన దేవర సినిమాను జపాన్‌లో భారీ ఎత్తున ప్రమోట్ చేశారు. ఆర్ఆర్ఆర్ తరువాత అక్కడ మ్యాన్ ఆఫ్ మాసెస్‌కు విపరీతమైన క్రేజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. అందుకే అక్కడి అభిమానుల్ని అలరించేందుకు దేవరను జపాన్‌లో రిలీజ్ చేశారు. ఈ క్రమంలో అక్కడి మీడియా, అభిమానులతో ఎన్టీఆర్ ముచ్చటించారు. ఈ క్రమంలో ఓ అభిమాని ఎన్టీఆర్ వద్దకు వచ్చి తెలుగులో మాట్లాడారు. జపాన్‌లో ఇలా తెలుగు మాట్లాడటం ఏంటి? అని ఎన్టీఆర్ ఆశ్చర్యపోయారు. దీంతో ఆ ఎమోషనల్ వీడియోనిపంచుకున్నారు. ఆర్ఆర్ఆర్ చూసిన తర్వాత ఒక జపనీస్ అభిమాని తెలుగు నేర్చుకోవడం ప్రారంభించారట. ఆ అభిమాని గురించి చెబుతూ ఎన్టీఆర్ ఓ పోస్ట్ వేశారు. సిని మా అనేది భాషా సరిహద్దుల్ని చెరిపేస్తుందని, అందరినీ ఏకం చేస్తుందని చెప్పడానికి ఇదొక ఉదాహరణ అన్నారు.




'నేను జపాన్‌కి వచ్చిన ప్పుడల్లా అందమైన జ్ఞాపకాలే గుర్తొస్తాయి. అయితే ఈ సారి మాత్రం కాస్త భిన్నమైన అనుభూతి కలిగింది. ఒక జపనీస్ అభిమాని ఆర్ఆర్ఆర్ చూసిన తర్వాత తాను తెలుగు నేర్చుకున్నానని చెప్పడం విని నిజంగా నన్ను కదిలించింది. సంస్కృతుల మధ్య వారధిగా ఉండటానికి సినిమా అనేది ఓ శక్తిలా ఉంటుందని చాటి చెప్పారు. సినిమా, భాషల ప్రేమికుడిగా ఒక అభిమానిని భాష నేర్చుకోవడానికి ఆ సినిమా ప్రోత్సహించింది అని చెప్పడం నేను ఎప్పటికీ మర్చిపోలేను. ఇలాంటి వాటి కోసమే మన ఇండియన్ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామ'ని ఎన్టీఆర్ అన్నారు.

# 'మ్యాడ్ స్క్వేర్' సక్సెస్ మీట్

తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూసిన మ్యాడ్ స్క్వేర్ సినిమా థియేటర్లలో అడుగుపెట్టింది. బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా రూపొందిన మ్యాడ్ స్క్వేర్‌లో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ మ్యాడ్ స్క్వేర్ చిత్రం, నేడు(మార్చి 28) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తున్న ఈ చిత్రానికి మొదటి షో నుంచే విశేష స్పందన లభిస్తోంది. మొదటి భాగానికి రెట్టింపు వినోదం మ్యాడ్ స్క్వేర్‌లో ఉందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. దీంతో షో షోకి వసూళ్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ప్రెస్‌మీట్ నిర్వహించిన చిత్ర బృందం, తమ ఆనందాన్ని పంచుకుంది. చిత్ర సమర్పకులు సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "మా మ్యాడ్ స్క్వేర్ సినిమా తెలుగు రాష్ట్రాలలో ఉదయం 8 గంటల షోతో మొదలై, సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. అన్ని షోలు హౌస్ ఫుల్ అవుతున్నాయి. భారీ ఓపెనింగ్స్ వస్తున్నాయి. కొన్ని ఏరియాల్లో మ్యాడ్ క్లోజింగ్ కలెక్షన్స్, మొదటిరోజే మ్యాడ్ స్క్వేర్‌కి వచ్చే అవకాశముంది. మేము ముందు నుంచి చెబుతున్నట్టు, ప్రేక్షకులను నవ్వించడమే లక్ష్యంగా ఈ సినిమాని రూపొందించాము. ఆ విషయంలో విజయం సాధించాము. ఈ వేసవిలో ప్రేక్షకులు మా సినిమా చూసి బాగా నవ్వుకోవాలని కోరుకుంటున్నాము. కుటుంబ ప్రేక్షకులకు కూడా ఈ సినిమా బాగా నచ్చుతుంది" అన్నారు. నిర్మాత హారిక సూర్యదేవర మాట్లాడుతూ, "మా సినిమాని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ముందుగా కృతజ్ఞతలు. మాకష్టానికి తగ్గ ఫలితం దక్కడం చాలా సంతోషంగా ఉంది. కాలేజ్ స్టూడెంట్స్ మాత్రమే కాకుండా, ఫ్యామిలీ ఆడియన్స్ కూడా సినిమాకి వస్తున్నారు. సినిమా చూస్తూ అందరూ నవ్వుతూనే ఉన్నారు. అన్ని థియేటర్లలోనూ ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది అన్నారు. దర్శకుడు కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ, "సీక్వెల్ కదా మొదటిభాగంతో పోలుస్తారనే టెన్షన్‌తోనే థియేటర్‌కి వెళ్ళాము. ప్రేక్షకులంతా ఎంజాయ్‌చేస్తుంటే, దీనికోసమే కదామనం సినిమా తీసింది అనే ఫీలింగ్ వచ్చింది. సంగీత దర్శకులు భీమ్స్‌కి, థమన్‌కి టాక్స్. ఎడిటర్ నవీన్ నూలి క్రిస్పీరన్ టైంతో సినిమాకి బ్యాక్ బోన్‌గా నిలిచారు. మేము సర్‌ప్రైజ్‌లా దాచిన సునీల్ పాత్రకి మంచి స్పందన.




# 'కర్మణ్యే వాధికారస్తే' టీజర్ లాంచ్

వర్తమాన నేర ప్రపంచంలో జరుగుతున్న ఘటనల ఆధారంగా వైవిధ్యభరితమైన కథాంశంతో తెరకెక్కిన చిత్రం "కర్మణ్యేవాధికారస్తే". ఈ నేర ప్రపంచంలో జరిగే ఉదంతాలను కర్తవ్యమే దైవంగాభావించే ఒక పోలీసు అధికారుల బృందం ఏవిధంగా ఎదుర్కొంది అనేది ఈ చిత్రం యొక్క కథాంశం. అమర్ దీప్ చల్లపల్లి దర్శకత్వం వహించారు. తొలి ప్రయత్నంలోనే తన దర్శకత్వ శైలితో ఆకట్టుకున్నారు. ఉషస్విని ఫిలిమ్స్ పతాకంపై డి ఎస్ ఎస్ దుర్గా ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. భాస్కర్ సామల సినిమాటోగ్రఫీ అందించారు. గ్యానీ సంగీతం సమకూర్చారు. కథ సంభాషణలు శివకుమార్ పెళ్లూరు అందించారు. శత్రు, బ్రహ్మాజీ, మాస్టర్ మహేంద్రన్ ప్రధాన పాత్రల్లో నటించగా, పృథ్వీ, శివాజీ రాజా, శ్రీ సుధా, బెనర్జీ, అజయ్ రత్నం తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఐరా దయానంద్ రెడ్డి ఈ చిత్రంతో పరిచయమవుతున్నారు. విశాఖపట్నం, హైదరాబాద్‌లలో చిత్రీకరణ జరుపుకున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రసాద్ ఫిలిం ల్యాబ్, సారధి స్టూడియోస్‌లో నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సన్నద్ధమవుతోంది. తాజాగా ఈ విభిన్నమైన యాక్షన్ ఎంటర్టైనర్ నుంచి టీజర్ విడుదలై ఆద్యంతం ఉత్కంఠభరితంగా నిలిచి చిత్రంపై మరింత ఆసక్తిని రేకెత్తించింది. నటినటులు: బ్రహ్మాజీ, శత్రు, మాస్టర్ మహేంద్ర, బెనర్జీ, పృథ్వీ, శివాజీ రాజా, అజయ్ రత్నం, శ్రీ సుధా, కృష్ణ భట్ (నూతన పరిచయం). ఇరా దయానంద్(నూతన పరిచయం), అయేషా(నూతన పరిచయం), రెహానా ఖాన్ (నూతన పరిచయం), జయ రావు, బాహుబలి మధు, తదితరులు.



# 'ఆదిత్య 369' రీరిలీజ్ ఫంక్షన్!

1991లో విడుదలై సంచలన విజయాన్ని సాధించిన ఈ సినిమా రీరిలీజ్ సందర్భంగా మార్చి 30, ఉగాది రోజున నందమూరి బాలకృష్ణతో సహా చిత్రంలోని నటీనటులు, సాంకేతిక నిపుణులతో హైదరాబాద్‌లో రీరిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశారు శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్. ఈ సందర్భంగా శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ రెండు విభిన్న పాత్రల్లో అలరించి, మా సంస్థకి భారీ విజయాన్ని, చిరస్మరణీయ గుర్తింపుని అందించిన "ఆదిత్య 369" చిత్రాన్ని ఏప్రిల్ 4న రీరిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఆ సంతోషాన్ని పంచుకోవడానికి మా నటీనటులు, సాంకేతిక నిపుణులు, మీడియా సమక్షంలో ఈ ఉగాదికి రీరిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశాము. దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు ఈ సినిమాను తెలుగు చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా తీర్చిదిద్దారు. చక్కని థియేటర్లు కూడా లభించడంతో వైభవంగా రీ రిలీజ్ చేస్తున్నాం" అన్నారు.






# 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' ఫస్ట్ లుక్

మత్తువదలరా, సూపర్ హిట్ సిరీస్ వికటకవిలో తన అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న హీరో నరేష్ అగస్త్య తన నెక్స్ట్ ప్రాజెక్ట్ సైన్ చేశారు విపిన్ దర్శకత్వంలో సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై ఉమా దేవి కోట నిర్మించిన ఈ మూవీ కంటెంట్‌రిచ్ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా. కూల్, బ్రీజీ ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఈ సినిమా టైటిల్‌ను రివిల్ చేశారు. ఈ సినిమాకు మేఘాలు చెప్పిన ప్రేమ కథ అనే ప్లజెంట్ టైటిల్ పెట్టారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో నరేష్ అగస్త్య చీర్ ఫుల్ అవతార్‌లో ఆకట్టుకున్నారు. రబియా ఖటూన్ ఛార్మింగ్‌గా కనిపించింది. వారి మధ్య పొగమంచు కొండ ప్రాంతం, ప్రశాంతమైన నేపథ్యం మధ్య ఉంచబడిన గిటార్ మూవీ మ్యూజిక్ బ్యాక్ డ్రాప్ ని సూచిస్తుంది. ఇది లవ్, డ్రీమ్స్, బ్యూటీఫుల్ కథని తెలియేస్తోంది. సుమన్, ఆమని ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో రాధిక శరత్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ మూవీకి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. మోహన కృష్ణ సినిమాటోగ్రఫీ, జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి, వెటరన్ తోట తరణి ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్. మేఘాలు చెప్పిన ప్రేమ కథ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌తో చాలా క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. సినిమా షూటింగ్ పూర్తయింది. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలో సినిమా విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేస్తారు. తారాగణం: నరేష్ అగస్త్య, రబియా ఖాతూన్, రాధిక శరత్ కుమార్, తనికెళ్ల భరణి, వెంకటేష్ కాకుమాను, విద్యుల్లేఖ, సుమన్, ఆమని, తులసి, చైల్డ్ ఆర్టిస్ట్ మాస్టర్ కార్తికేయ, మోహన్ రామన్, సాంకేతిక సిబ్బంది: రచన,దర్శకత్వర్: విపిన్, నిర్మాత: ఉమాదేవి కోట, బ్యానర్: సునేత్ర ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, సినిమాటోగ్రాఫర్:మోహనకృష్ణ, సంగీతం:జస్టిన్ ప్రభాకరన్, ఆర్ట్: తోట తరణి, ఎడిటర్:మార్తాండ్ కె వెంకటేష్. పీఆర్వో: వంశీశేఖర్.



# జోరు పెంచిన రితికా నాయక్

సినీరంగంలో స్టార్ డమ్ రావాలంటే ప్రతిభతోపాటు కాసింత అదృష్టం కూడా ఉండాలి. అందం, అభినయంతో వెండితెరపై సందడి చేసిన పలువురు హీరోయిన్ కాలం కలిసిరాక తక్కువ సమయంలోనే ఫెడవుట్ అయిపోతుంటారు. కానీ కొందరికి మాత్రం చాలా కాలం తర్వాత సరైన బ్రేక్ వస్తుంది. ఇప్పుడు ఈ హీరోయిన్ సైతం అలాంటి జాబితాలోకి వస్తుంది. రితిక నాయక్.. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో జోరు మీద దూసుకుపోతున్న హీరోయిన్. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. కానీ ఈ సినిమా తర్వాత అమ్మడుకు అంతగా ఆఫర్స్ రాలేదు. నాని నటించిన హాయ్ నాన్న మూవీలో చిన్న పాత్రనే కానీ ఈ సినిమా తర్వాత అమ్మడుకు అంతగా ఆఫర్స్ రాలేదు. అలాగే మెగా హీరో వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ కాంబోలో రాబోతున్న కొరియన్ డ్యాక్ డ్రాప్ హారర్ కామెడీ మూవీలోనూ ఈ అమ్మడు ఛాన్స్ దక్కించుకున్నట్లు సమాచారం. అలాగే గోపిచంద్ 33వ సినిమాలోనూ ఈ బ్యూటీ కనిపించనుందని టాక్. డైరెక్టర్ సంకల్ప్ రెడ్డి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారట.ఏడో శతాబ్దంలో జరిగిన ఓ యథార్థ సంఘటన ఆధారంగా ఈ సినిమాను రూపొందిస్తున్నారని సమాచారం. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో జోరు మీద దూసుకుపోతుంది హీరోయిన్ రితికా నాయక్. ఇప్పుడిప్పుడే తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ బిజీగా ఉంది. ఈ అమ్మడుకు మరిన్ని ఆఫర్స్ రావడం ఖాయమని తెలుస్తోంది.



29-3pg10.qxdo/p:29-3pg10.qxd 1/1/02 9:26 AM Page 1



# ఐపిఎల్‌లో బ్యాటింగ్ దూకుడు



## 4 బంతుల్లో బౌండరీలు
## ఒక్కో ఓవర్లలో 20 కంటే మించి రన్స్
## గత సీజన్ కంటే మించిన రికార్డులు

**న్యూఢిల్లీ:** గత ఐపిఎల్‌లో కనిపించిన అద్భుత రికార్డులు, ఉత్కంఠ మ్యాచ్‌లు ఈ కొత్త సీజన్ లోనూ దానికి మించిన నమోదవుతున్నాయి. ప్రస్తుత సీజన్‌లోని మొదటి 5-6 మ్యాచ్‌లలో ఇది నిజమని నిరూపితమైంది. ఈ 2025 ఐపిఎల్‌లో, గత సీజన్ కంటే తక్కువ బంతుల్లో సిక్సర్లు, ఫోర్ల మెత మోగుతోంది. దీంతో పాటు, పవర్‌ప్లేలో రన్ రేట్ కూడా టోర్నమెంట్ చరిత్రలో అత్యధికంగా మారింది. కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్‌తో ఐపీఎల్ ప్రారంభమైంది. బెంగళూరు జట్టు 175 పరుగుల లక్ష్యాన్ని కేవలం 98 బంతుల్లోనే ఛేదించింది. ఈ మ్యాచ్‌లో 15 సిక్సర్లు, 39 ఫోర్లు వచ్చాయి. ఈ సీజన్‌లో రెండో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 286 పరుగులుచేసింది. ఇదిటోర్నమెంట్ చరిత్రలో రెండవ అత్యధిక స్కోరు. ఇషాన్ కిషన్ కేవలం 45 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ కూడా 240కి పైగా పరుగులు చేసింది. ప్రతి 4 బంతులకు ఓ బౌండరీ, ప్రతి 10 బంతులకు సిక్స్ టోర్నీ రికార్డుల మోత మోగుతుండటంతో, గత ఏడాది కంటే బ్యాట్స్‌మెన్‌కు మరింత మెరుగ్గా ఉందని వెల్లడవుతోంది. ఐపీఎల్ 2024, 2025 మొదటి 5 మ్యాచ్‌లను పోల్చి చూస్తే, ఈ సంవత్సరం దాదాపు ప్రతి నాల్గవ బంతి బౌండరీని తాకుతోంది. గత సీజన్‌లో ప్రతి 5.3 బంతులకు ఒక బౌండరీ కొట్టగా, ఈ ఏడాది అది ప్రతి 3.9 బంతులకు ఒక బౌండరీగా మారిందని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అలాగే ఈసారి ప్రతి 9.7 బంతులకు ఒక సిక్సర్ కొడుతున్నారు. అయితే 2024లో ప్రతి 13.7 బంతులకు ఒక సిక్సర్ బాదేస్తున్నారు. గత సీజన్‌లో 5వ మ్యాచ్ వరకు 87 సిక్సర్లు కొట్టగా, ప్రస్తుత ఐపిఎల్‌లో అదే సమయానికి ఈ సంఖ్య 119 సిక్సర్లకు చేరుకుంది. మరోపక్క 2024లో 136 ఫోర్లు కొట్టగా, ఈసారి 146 ఫోర్లుకొట్టబడ్డాయి. అలాగే పవర్‌ప్లేలో అద్భుతమైన బ్యాటింగే కాకుండా, రన్ రేట్ కూడా చాలా పెరిగింది. ముఖ్యంగా మొదటి 6 ఓవర్లలో అంటే పవర్ ప్లేలో రన్ రేట్‌లో విపరీతమైన పెరుగుదల కనిపించింది. గత సీజన్ మొదటి 5 మ్యాచ్‌ల్లో పవర్ ప్లే సగటు రన్ రేట్ 8.76గా ఉంది. కానీ ఈసారి అది నేరుగా 11.35కి పెరిగింది. దీంతో ఈసారి బ్యాట్స్‌మెన్స్ మరింత దూకుడుగా వ్యవహారిస్తుండటంతో, బౌలర్లకు మార్గం చాలా కష్టంగా మారుతోందనేది అర్థమవుతోంది. ఇక మిడిల్ ఓవర్లలో కూడా రన్ రేట్ 7 నుంచి 16కి పెరిగింది. గత సీజన్‌లో ఇది 8.25గా ఉండేది. కానీ, ఇప్పుడు అది ఓవర్‌కు 9.64 పరుగులుగా మారింది.

కాగా ఇప్పుడు చాలా తక్కువ బంతుల్లోనే సిక్సర్లు, ఫోర్లు బాదుతుంటే, రన్ రేట్ పెరగడం సహజం. ఇది ఒక ఓవర్ నుంచి వచ్చే పరుగుల సంఖ్యను కూడా ప్రభావితం చేస్తోంది. ఈ 18వ సీజన్‌లో, కేవలం 5 మ్యాచ్‌ల్లోనే ఇలా 20 సార్లు జరిగింది. బ్యాట్స్‌మెన్ ఒకే ఓవర్‌లో 20 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ సంఖ్య గత సీజన్‌లో 5 మ్యాచ్‌ల్లో 8 ఓవర్లకు మాత్రమే ఉంది. ఈ క్రమంలో బౌలర్లు ఎలాంటి ప్లాన్స్‌తో సిద్ధమవుతారో చూడాలి.



రితికా



ముస్కాన్



మాన్సీ

## రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో..
## దుమ్ము రేపిన మహిళా రెజ్లర్లు
### రితికాకు రజతం, ముస్కాన్, మాన్సీకి కాంస్యాలు

**న్యూఢిల్లీ:** ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్ మహిళా రెజ్లర్లు దుమ్మురేపారు. జోర్డాన్‌లోని అమ్మాన్‌లో జరిగిన మహిళల 76 కిలోల విభాగంలో యువ రెజ్లర్ రీతికా హుడా రజతం దక్కించుకోగా, 59 కిలోల కేటగిరీలో ముస్కాన్, 68 కిలోల విభాగంలో మాన్సి కాంస్యాలు నెగ్గి భారత్‌కు ఒకే రోజు మూడు పతకాలు అందించారు. 22 ఏండ్ల రీతికా సెమీస్‌లో 10-0తో జపాన్ రెజ్లర్ నొడొక యమమొటొను మట్టి కరిపించి పసిడి పోరుకు అర్హత సాధించింది. హోరాహోరిగా జరిగిన ఫైనల్ పోరులో రీతికా 6-7తో కిర్గిస్థాన్ రెజ్లర్ ఐపెరి మెడెట్ చేతిలో ఓటమిపాలై రజతంతో సరిపెట్టుకుంది. ఇక మరో భారత్ రెజ్లర్ ముస్కాన్ విషయానికి వస్తే ఆరంభ బౌట్‌లో ఫిలిప్పీన్స్‌కు చెందిన అరియన్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. క్వార్టర్స్ ఫైనల్స్‌లో ఆమె జపాన్ రెజ్లర్ సకురా ఒనిషి చేతిలో ఓడినా రెపిచేజ్ ద్వారా కాంస్య పోరుకు దూసుకెళ్లింది. కీలక నిర్ణయాత్మక పోరులో ముస్కాన్ 4-0తో మంగోలియాకు చెందిన అల్జిజిన్‌ను ఓడించి కాంస్యం సాధించింది. ఇంకో భారత్ రెజ్లర్ మాన్సి కాంస్య పోరులో 12-2తో కజకిస్థాన్‌కు చెందిన ఇరినా కజ్యులినాపై టెక్నికల్ సుపిరియారిటీతో గెలిచి పతకం సొంతం చేసుకుంది.

## పోరాడి ఓడిన యూకీ జోడీ



**న్యూఢిల్లీ:** రెండు వారాల క్రితం ఇండియన్ వెల్స్ మాస్టర్స్ సిరీస్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్ చేరిన భారత అగ్రశ్రేణి ఆటగాడు యూకీ బాంబ్రీ ఆఅడ్డంకిని అధిగమించలేక పోయాడు. ఫ్లోరిడాలో జరిగిన పురుషుల డబుల్స్ విభాగం క్వార్టర్ ఫైనల్లో యూకీ బాంబ్రీ (భారత్)-పోర్చుగల్‌కు చెందిన నూనో బోర్జెస్ ద్వయం 6-7 (1/7), 6-3, 8-10తో సూపర్ ట్రైబ్రేక్‌లో ఆరో సీడ్, బ్రిటన్‌కు చెందిన లాయిడ్ గ్లాస్‌పూల్-జూలియన్ క్యాష్ జోడీ చేతిలో పోరాడి ఓడిపోయింది. 90 నిమిషాల పాటు జరిగిన ఈమ్యాచ్‌లో యూకీ-బోర్జెస్ నాలుగు ఏస్‌లుసంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. తమ సర్వీస్‌ను ఒక్కసారి కూడా కోల్పోకుండా రెండో సెట్లో ప్రత్యర్థి జంట సర్వీస్‌ను ఒక్కసారి బ్రేక్ చేశారు. మరోవైపు గ్లాస్పూల్-జూలియన్ క్యాష్ తొమ్మిది ఏస్‌లు సంధించడంతో పాటు, నిర్ణాయక సూపర్ ట్రైబ్రేక్‌లో కీలక దశలో పాయింట్లు నెగ్గి సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నారు. ఇక క్వార్టర్ ఫైనల్లో ఓడిన యూకీ-బోర్జెస్ జోడీకి 65,000 డాలర్ల (రూ.55లక్షల73 వేలు) ప్రైజ్ మనీతో పాటు 180 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.



## ఓపెన్ టెన్నిస్ టోర్నీలో..
## అలెగ్జాండ్రా సంచలనం
### వరల్డ్ 2వ ర్యాంకర్ స్వియాటెక్‌పై విజయం

**న్యూఢిల్లీ:** అనామకురాలిగా బరిలోకి దిగి, రౌండ్ రౌండ్‌కూ సంచలనాలు సాధిస్తున్న ఫిలిప్పీన్స్ టీనేజర్ అలెగ్జాండ్రా ఇయాలా, మయామి ఓపెన్ ఉమెన్స్ టెన్నిస్-1000 ప్రీమియర్ టోర్నీలో సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. ఫ్లోరిడాలో జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 140వ ర్యాంకర్ ఇయాలా 6-2,7-5తో ప్రపంచ రెండో ర్యాంకర్, ఐదు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన పోలాండ్ స్టార్ ప్లేయర్ ఇగా స్వియాటెక్‌ను బోల్తా కొట్టించి సంచలనం సృష్టించింది. 1 గంట 37 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇయాలా ప్రత్యర్థి సర్వీస్‌ను ఎనిమిది సార్లు బ్రేక్ చేసి, తన సర్వీస్‌ను ఐదుసార్లు కోల్పోయింది. 19 ఏళ్ల ఇయాలా గత ఏడేళ్లుగా స్పెయిన్‌లోని రాఫెల్ నాదల్ అకాడమీలో శిక్షణ తీసుకుంటోంది. ఈ టోర్నీలో వైల్డ్ కార్డుతో అడుగుపెట్టిన ఇయాలా రెండో రౌండ్‌లో 2017 ఫ్రెంచ్ ఓపెన్ చాంపియన్ జెలెనా ఒస్టాపెంకో (లాత్వియా)పై 7-6 (7/2), 7-5తో గెలుపొందగా, మూడో రౌండ్‌లో 6-4, 6-2తో ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంపియన్, ఐదో సీడ్ మాడిసన్ కీస్ (అమెరికా)ను కంగుతినిపించింది. ప్రిక్వార్టర్ ఫైనల్లో ఇయాలాకు పదో సీడ్ పౌలా బడోసా (స్పెయిన్) నుంచి వాకోవర్ లభించింది.

ఈ సందర్భంగా ఇయాలా మాట్లాడూ నమ్మశక్యంగా లేదు. నా సంతోషాన్ని మాటల్లో వర్ణించలేను. నా జీవితంలోనే ఇది గొప్పవిజయం అని వ్యాఖ్యానించింది. కాగా సెమీఫైనల్లో ఐదో సీడ్, అమెరికాకు చెందిన జెస్సికా పెగూలాతో ఆడనున్న ఇయాలా ఇందులో కూడా విజయం సాధిస్తే మయామి ఓపెన్లో వైల్డ్ కార్డుతో బరిలోకి దిగి ఫైనల్ చేరుకున్న తొలి క్రీడాకారిణిగా గుర్తింపు పొందుతుంది.



## ఆసియా కప్ మహిళల ఫుట్‌బాల్..
## గ్రూప్ బిలో భారత్ టీమ్

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ మహిళల ఫుట్‌బాల్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్ డ్రా విడుదలైంది. భారత జట్టుకు గ్రూప్ బి లో చోటు లభించింది. మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో డ్రా కార్యక్రమం జరిగింది. ఆసియా కప్ క్వాలిఫయింగ్ టోర్నీలో గ్రూప్ బి మ్యాచ్‌లకు జూన్ 23 నుంచి జూలై 5 వరకు థాయ్‌లాండ్ ఆతిథ్యమిస్తుంది. భారత్ తో పాటు, థాయ్‌లాండ్, మంగోలియా, తిమోర్లెస్తె, ఇరాక్ జట్లు గ్రూప్ బి లో ఉన్నాయి. గ్రూప్ విజేతవచ్చే ఏడాది ఆస్ట్రేలియాలో జరిగే ఆసియా కప్ ప్రధాన టోర్నమెంట్‌కు అర్హత సాధిస్తుంది. మొత్తం 34 జట్లను ఎనిమిది గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ ఎ, గ్రూప్ బి లలో ఐదు జట్ల చొప్పున ఉన్నాయి. మిగతా ఆరు గ్రూపుల్లో నాలుగు జట్ల చొప్పున ఉన్నాయి. మొత్తం ఎనిమిది గ్రూప్‌ల విజేత జట్లు ఆసియా కప్ మహిళల ఫుట్‌బాల్ ప్రధాన టోర్నమెంట్‌కు అర్హత సాధిస్తాయి. ఆతిథ్య ఆస్ట్రేలియాతో పాటు, 2022 ఆసియా కప్‌లో తొలి మూడుస్థానాల్లో నిలిచిన చైనా, కొరియా, జపాన్ జట్లు ఇప్పటికే ఆసియా కప్-2026 టోర్నమెంట్‌కు నేరుగా అర్హత పొందాయి.

# వాట్సప్ మేసేజ్‌లతో రూ.90 కోట్లు రికవరీ

**న్యూఢిల్లీ, మార్చి 28:** పన్ను ఎగవేతదారులు, ఆర్థిక నేరగాళ్లపై ఉక్కు పాదం మోపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అందులో భాగంగా ఎన్‌క్రిప్టెడ్ సందేశాలు, ఇ-మెయిల్స్‌ను యాక్సెస్ చేసే వెసులుబాటును పన్ను అధికారులకు కల్పించే ఆదాయపు పన్ను బిల్లు 2025ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్థించారు. అక్రమ సిండికేట్ నుంచి రూ.90 కోట్లకుపైగా క్రిప్టోకరెన్సీకి సంబంధించిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి వాట్సాప్ సందేశాలను డీక్రిప్ట్ చేయడం ఎంతో తోడ్పడిందని గుర్తుచేశారు. కొత్త ఆదాయ పన్ను బిల్లులోని నిబంధనలపై పార్లమెంట్‌లో ఆమె మాట్లాడారు. ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ ఛానళ్ల దుర్వినియోగం పెరుగుతోందని, మనీలాండరింగ్, పన్ను ఎగవేత వంటి కార్యకలాపాల కోసం నేరగాళ్లు వాట్సాప్ వంటి ప్లాట్‌ఫామ్‌లను ఎక్కువగా ఆశ్రయిస్తున్నారని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. 1961 ఆదాయపు పన్ను చట్టంలో ఫిజికల్ బుక్స్ ఆఫ్ అకౌంట్, లెడ్జర్లు, మాన్యువల్ రికార్డుల గురించే ప్రస్తావించారు. డిజిటల్ రికార్డులను ప్రస్తావించలేదు. ఫిజికల్ లెడ్జర్లను చూపించినప్పటికీ డిజిటల్ రికార్డులు ఎందుకు అవసరమని కొందరు ప్రశ్నించవచ్చు. అయితే ఇది ఎంతో అవసరం. ఈ రెండింటి మధ్య లోటును పూడ్చడమే కొత్త బిల్లు లక్ష్యం అని ఆమె పార్లమెంట్‌లో అన్నారు. ఎన్‌క్రిప్టెడ్ మెసేజ్‌లు, మొబైల్ ఫోన్లలోని వివరాలు స్కాన్ చేయడం ద్వారా ఆదాయపు పన్ను అధికారులు ఇప్పటికే రూ.250 కోట్లు లెక్కల్లోకి రాని నిధులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.రూ.200 కోట్ల బోనస్ బిల్లులకు పాల్పడిన సిండికేట్లు, తప్పుడు పత్రాలతో భూముల అమ్మకంలో మూలధన లాభాలను తారుమారు చేసిన ఉదంతాలున్నాయి. ఇవి వాట్సాప్ ద్వారా బట్టబయలయ్యాయి. లెక్కల్లోకి రాని లావాదేవీలను ట్రాక్ చేయడానికి గూగుల్‌మ్యాప్స్ హిస్టరీలను కూడా ఉపయోగించాం. బినామీ ఆస్తులను గుర్తించడానికి ఇన్‌స్టాగ్రామ్‌లోని ప్రొఫైల్స్ సహాయపడ్డాయి అని ఆమె అన్నారు. అయితే ఎన్‌క్రిప్టెడ్ సందేశాలు ఎలాయాక్సిస్ అయ్యాయో మాత్రం ఆమె వివరించలేదు. ప్రపంచవ్యాప్తంగా మూడు బిలియన్ల మంది యూజర్లు ఉన్నారని చెప్పుకునే మెటా యాజమాన్యంలోని వాట్సాప్ కేంద్ర ప్రతిపాదిత చట్టంపై స్పందించలేదు. మెటా ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ సందేశాలను షేర్ చేసుకునేందుకు వీలు కల్పిస్తుంది. అంటే మీరు కమ్యూనికేట్ చేస్తున్న వ్యక్తికి, మీకు మధ్య వ్యక్తిగత సందేశాలను షేర్ చేస్తుంది. దీన్ని సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఎవరూ చదవలేరు. వినలేరు. షేర్ చేయలేరని కంపెనీ గతంలోతెలిపింది. కానీ ఈడేటాను ప్రభుత్వం ఎలా ఉపయోగించిందో తెలియాల్సి ఉంది.



## బ్రిటన్‌కు లక్ష్మీ మిట్టల్ గుడ్‌బై!

**లండన్, మార్చి 28:** ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్ మూడు దశబ్దాలుగా అక్కడే నివసిస్తోన్న ఆయన కొత్త ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బ్రిటన్‌ను వీడాలని అనుకుంటున్నట్లు సమాచారం. ఆయనతో పాటు పలువురు సంపన్నులు కూడా అదే యోచనలోఉన్నారు. నాన్‌డోమ్ పన్ను విధానాన్ని రద్దు చేయాలని బ్రిటన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పన్ను విధానం కింద యూకే నివాసితులు విదేశాల్లో సంపాదించిన ఆదాయంపై బ్రిటన్ ప్రభుత్వానికి ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. 226సంవత్సరాల నుంచి ఈ పన్ను వెసులుబాటు ఉంది. అయితే ఇప్పుడు ఈవిధానాన్ని తొలగించాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. ఇది అక్కడ నివాసం ఉంటున్న సంపన్నులను ఆలోచనలో పడేసింది. వారు యూకేను వీడి పన్ను మినహాయింపులకు స్వర్గధామంగా ఉండే ఇతర దేశాలపై దృష్టిసారించేలా చేసింది. ఈ జాబితాలో ఉన్న స్టీల్‌దిగ్గజం లక్ష్మీ మిట్టల్ ఈ ఏడాదిలోపు తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని మీడియా కథనం పేర్కొంది. సండే టైమ్స్ రిచ్ లిస్ట్ గత ఏడాది విడుదల చేసిన జాబితా ప్రకారం మిట్టల్ సంపద 14.9 బిలియన్ పౌండ్లుగా ఉంది. ఆ జాబితాలో ఆయన ఏడో స్థానంలో నిలిచారు. ఐరోపా,అమెరికాలో ఆయనకు ఎన్నో విలువైన ఆస్తులు ఉన్నాయి. లండన్‌లోని ప్రఖ్యాత కెన్సింగ్టన్ ప్యాలెస్ గార్డెన్స్ ప్రాంతంలో ఆయనకు ఒక విలాస భవంతి ఉంది. ప్రస్తుతం ఆయన దుబాయ్‌లో పెట్టుబడులు పెడుతున్నారని ఆ కథనం వెల్ల డించింది. ప్రస్తుతం యూకేలో పన్నుమినహాయింపులు రద్దు చేయ డంతో ఇప్పుడు లక్ష్మీ మిట్టల్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, స్విట్జర్లాండ్, ఇటలీలో ఏదోఒకదానికి మకాం మార్చాలనుకుంటు న్నారని తెలుస్తోంది. స్టీల్ ఉత్పత్తిలో ఆర్సెలార్ మిట్టల్ ప్రపంచంలోనే రెండోస్థానంలో ఉంది. 24బిలియన్ యూరోలవిలువైన ఆ సంస్థలో మిట్టల్ కుటుంబా నికి 40శాతం వాటాఉంది. 2021లోలక్ష్మీ మిట్టల్ సీఈఓగా దిగిపోవడంతో ఆయన కుమారుడు ఆదిత్య మిట్టల్ ఆ బాధ్యతలు స్వీకరించారు. అయితే సంపన్నులు దేశాన్ని వీడటం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే, బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ అక్షతా మూర్తికి ఈపన్నుల సెగతగిలిన సంగతి తెలిసిందే. ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు నారాయణమూర్తి కుమార్తె అయిన అక్షతామూర్తి, బ్రిటన్‌కు వెలుపల సంపాదించిన సొమ్ముపై పన్నులు చెల్లించట్లేదని సునాక్‌పై ఆయన ప్రత్యర్థులు ఆరోప ణలు చేసిన సంగతి తెలిసిందే.



## సోమవారం ప్రత్యేక క్లియరింగ్ సెషన్

**న్యూఢిల్లీ, మార్చి 28:** ఏప్రిల్ ఒకటి నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానున్న వేళ బ్యాంకులకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక ఆదేశాలు జారీచేసింది. మార్చి 31న ఆర్థిక సంవత్సరం ముగింపు నేపథ్యంలో ఆ రోజు నిర్వ హించే ప్రత్యేక క్లియరింగ్ కార్యకలాపాల్లో అన్ని బ్యాంకులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించింది. ఆర్థిక సంవత్సరం ముగితంపు రోజే ప్రభుత్వ ఆదాయం, చెల్లింపులు పూర్తవ్వాల్సి ఉంటుంది. అందుకే ఆ లావాదేవీలు నిర్వహించే బ్యాంకులు విధులు నిర్వర్తించేలా ఆర్‌బిఐ నిర్ణయం తీసుకుంది. ఒక్క బ్యాంకులే కాదు, ఈ నెల 29, 30, 31వ తేదీల్లో దేశవ్యాప్తంగా ఆదాయపు పన్ను విభాగం, సిజిఎస్‌టి కార్యాలయం పనిచేయనున్నాయి. సోమవారం రంజాన్ ఉన్నప్పటికీ, ఈ నెల 31తో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆయా కార్యాలయాలు పనిచేస్తాయి. పెండింగ్‌లో ఉన్న పన్ను సంబంధిత లావాదేవీలను చెల్లింపుదార్లు పూర్తి చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంకింగ్ వర్గాలు తెలిపాయి.



# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు
### ఈ ఏడాది 5% లాభాలు పంచిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, మార్చి 28:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి ట్రేడింగ్ రోజును దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగించాయి. సెన్సెక్స్ 191 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ 72 పాయింట్లు కోల్పోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై ప్రకటన చేయనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ముఖ్యంగా ఐటి, ఆటో మొబైల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై ప్రభావం చూపించింది. సెన్సెక్స్ ఉదయం 77,690.69 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 77,185.62-77,766.70 పాయింట్ల వద్ద ట్రేడయింది. చివరికి సెన్సెక్స్ 191.51 పాయింట్లు నష్టపోయి 77,414.92 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 72.60 పాయింట్లు నష్టపోయి 23,519.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.48గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మారుతి సుజుకీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా మోటార్స్, నెస్లే ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3077 డాలర్ల వద్ద కొనసాగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివర్లో సూచీలు నష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, ఇన్వెస్టర్లకు మాత్రం 5శాతానికిపైగా రెండు సూచీలు ప్రతిఫలాన్ని ఇచ్చాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 7.48శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్ 5.4శాతం చొప్పున లాభాలను నమోదు చేశాయి. శని, ఆదివారాలతో పాటు రంజాన్ సందర్భంగా సోమవారం మార్చి 31 మార్కెట్లకు సెలవు.




## 3% తగ్గిన హోమ్ లోన్స్

**ముంబై, మార్చి 28:** గృహ రునాలు డిసెంబరు త్రైమాసికంలో సంఖ్యాపరంగా చూస్తే 9శాతం తగ్గాయి. విలువపరంగా చూస్తే 3శాతం క్షీణించినట్లు క్రెడిట్ బ్యూరో సంస్థ ట్రాన్స్ యూనియన్ సిబిల్ వెల్లడించింది. ఎక్కువ రిస్క్‌తో కూడిన వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డుల్లోనూ రుణాల సంఖ్య తగ్గినట్లు తన తాజా నివేదికలో పేర్కొంది. అన్ సెక్యూర్డ్ రుణాల విషయంలో దూకుడు తగ్గించి, నిదానంగావెళ్లాలంటూ ఆర్‌బిఐ బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలను కొన్ని త్రైమాసికాలుగా సూచించడాన్ని ఈ నివేదిక ప్రస్తావించింది. అదే సమయంలో సెక్యూర్డ్ రుణ విభాగం, ఆర్థిక వ్యవస్థలో ముఖ్య పాత్ర పోషిస్తూ, బ్యాంక్‌లకు కీలకంగా ఉన్న గృహరుణాల్లోనూ స్తబ్దత నెలకొనడాన్ని ఈ నివేదిక ప్రముఖంగా ప్రస్తావించింది. గృహ రుణాల్లో బాకీలు క్రితం యేడాది ఇదే త్రైమాసికానికి 15 శాతంగా ఉంటే, అవి 2024 డిసెంబర్ త్రైమాసికం చివరికి 13శాతానికి తగ్గినట్లు తెలిపింది. రుణవితరణపరంగా 2024 అక్టోబరు- డిసెంబరు కాలం రెండేళ్లలోనే అతి తక్కువ డిమాండ్‌ను చూసినట్లు పేర్కొంది. మెట్రోల్లో రుణ విచారణలు తగ్గాయి. చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో పెరిగాయి. మొదటిసారి రుణ గ్రహీతలు, ప్రధాన కస్టమర్లకు రుణ వితరణ 2023 డిసెంబరు త్రైమాసికంలో 21శాతం ఉంటే, 2024 డిసెంబరు చివరికి 17శాతానికి తగ్గింది. ఎన్‌టిసి రుణ గ్రహీతల్లో 41శాతం మంది జెనరేషన్ జెడ్ వారు కావడం విశేషం. క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు, కన్స్యూమర్ డ్యూరబుల్స్ రుణాలను వీరు ఎక్కు వగా తీసుకున్నారు.



## బిఎస్‌ఇ షేర్లు 17% జంప్

**ముంబై, మార్చి 28:** ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీ బిఎస్‌ఇ షేర్లు శుక్రవారం ట్రేడింగ్ సెషన్‌లో పరుగులు పెట్టాయి. ఎఫ్‌అండ్‌ఓ కాంట్రాక్ట్‌ల గడువు రోజును మార్చాలనే నిర్ణయాన్ని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఇ) వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడమే ఇందుకు కారణం. దీంతో బిఎస్‌ఇ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 17 శాతం పెరిగాయి. వారాంతపు, నెలవారీ, త్రైమాసిక కాంట్రాక్ట్‌ల గడువును గురువారం నుంచి సోమవారానికి మార్చాలని ఎన్‌ఎస్‌ఇ తొలుత నిర్ణయించింది. ఈ నేపథ్యంలో సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) కన్సల్టేషన్ పేపర్‌ను విడుదల చేసింది. గడువు తేదీని మార్చే ప్రణాళికను కొనసాగించవద్దని, ప్రస్తుతానికి యధాతథ స్థితిని కొనసాగించాలని సూచించింది. దీంతో తాజా ప్రణాళికను వాయిదా వేయాలని ఎన్‌ఎస్‌ఈ నిర్ణయించుకుంది. ఈ ప్రకటనతో బిఎస్‌ఇ షేర్లు లాభాల బాట పట్టాయి. ఈ షేర్లు 16.6 శాతం లాభంతో రూ.5,466 వద్ద ట్రేడవుతున్నాయి. ఎఫ్‌అండ్‌ఓ కాంట్రాక్ట్‌ల గడువు సోమవారానికి మార్చాలనే ప్రణాళికను ఎన్‌ఎస్‌ఈ ప్రకటించిన సమయంలో బిఎస్‌ఇలో లిక్విడిటీ తగ్గిపోతుందనే భయాందోళనలు నెలకొన్నాయి. ఈ కారణంగా ఆ రోజు ట్రేడింగ్ సెషన్‌లో షేర్లు 9 శాతం కుప్పకూలాయి. ప్రస్తుతం బిఎస్‌ఇ కాంటాక్ట్ గడువు మంగళవారం ఉండగా, ఎన్‌ఎస్‌ఇ ఎక్స్‌పైరీ గురువారంగా ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.